ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam


22-7-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 173 పేజీలు: 10+4 వెల: 6.50



అధ్యక్ష రేసునుంచి తప్పకున్న జోబైడెన్ 2లో

రిజర్వేషన్లు తగ్గించండి: హసీనా సర్కార్‌కు సుప్రీం ఆదేశం 5లో


# ప్రజలకు వాస్తవాలు చెబుదాం





## నేటి నుంచి అసెంబ్లీ

### ఐదు రోజులు సమావేశాలు

### మరో 3 నెలలకు ఓటాన్ అకౌంట్

**విజయవాడ, జులై21, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో సోమవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. కూటమి ప్రభుత్వంఆధ్వర్యంలో అయిదు రోజుల పాటు ఈ సమావేశాలు జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ నెలాఖరుతో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ గడువు పూర్తి కానున్నందున మరో మూడు నెలలకు ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. అక్టోబర్‌లో పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే సమావేశాల్లో ఉమ్మడి సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తారు. ఆ వెంటనే ఆయన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రవేశప్టే అవకాశం ఉంది.అంతకన్నా బిఎసి సమావేశం జరుగుతుంది.ఈ సమావేశంలో అసెంబ్లీ సెషన్స్ ఎన్ని రోజులు జరుగుతాయనే దానిపై అవగాహన వస్తుంది.23న ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు బిల్లును సభలో ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. వైఎస్సార్సీ ప్రభుత్వ విధ్వంస పాలనపై ఇప్పటికే నాలుగు శ్వేతపత్రాలను >>2

- రాష్ట్రంలో రౌడీయిజం, అరాచకాన్ని పూర్తిగా అణచివేస్తాం
- మూడు శ్వేతపత్రాలు విడుదల చేస్తున్నాం
- అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు చంద్రబాబు దిశానిర్దేశం



**విజయవాడ, జులై21, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రౌడీయిజం, అరాచకాన్ని పూర్తిగా అణచివేస్తామని ఎపి సిఎం నారా చంద్రబాబునాయుడు అన్నారు.ఎట్టిపరిస్థితుల్లో రాష్ట్రంలో అల్లకల్లోలం సృష్టించేందుకు ప్రయత్నించే శక్తులను వదిలిపెట్టేది లేదన్నారు.రౌడీలు, నేరస్తులను హెచ్చరిస్తున్నా ప్రభుత్వం మారింది. తీరుమార్చుకోకపోతే కష్టం అని నేరగాళ్లు తెలుసుకోవాలి. అసెంబ్లీ సమావేశాలు సోమవారం నుంచి జరుగుతున్న నేపథ్యంలో ఆయన నేడు అందుబాటులో ఉన్న మంత్రులు, ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలకు మార్గదర్శనం చేసారు. అసెంబ్లీ సమావేశాల్లో మూడు శ్వేతపత్రాలను విడుదల చేస్తున్నాం. ఆర్థిక, రెవెన్యూ,శాంతిభద్రతల అంశంపై వీటిని విడుదల చేస్తాం.మనం ఇప్పటికే విడుదల చేసిన వైట్ పేపర్లపై స్పష్టమైన అవగాహనకు ప్రజలకు కలిగించాల్సిన అవసరం ఉందన్నారు.మనం చర్చించే సందర్భంలో ప్రతి అంశం ప్రజలకు తెలియచేద్దామన్నారు. ఎక్కడా మనం నిజాలు దాయడం లేదు,గత ప్రభుత్వం చేసిన విద్రోహాన్ని ప్రజలకు తెలియచేప్పాలన్నారు.

ఎన్నికల్లో ప్రజలు పూర్తిగా తిరస్కరించిన తరువాత కూడా జగన్ ప్రవర్తనలో మార్పు లేదు.ఉనికి చాటుకోవడానికి జగన్ హింసా రాజకీయాలు అని మనపై తప్పుడు ప్రచారం చేస్తున్నాడు. ఫేక్ పాలిటిక్స్‌నే నమ్ముకున్నాడు.లా అండ్ ఆర్డర్ విషయంలో రాజీపడేది లేదు. పోలీసులు కూడా కఠినంగా ఉండాలి.జగన్ బెదిరింపులకు భయపడేది లేదు. కుట్రలను సాగనిచ్చేది లేదు.తప్పుడు ప్రచారంతో మళ్లీ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నాడు.వినుకొండ హత్య అత్యంత కిరాతకం. నిందితులను వదిలేది లేదు. వ్యక్తిగత కారణాలతో జరిగిన హత్యకు కూడా జగన్ రాజకీయ రంగు వేస్తున్నాడు. హతుడు, నిందితుడి మధ్య వ్యక్తిగత గొడవలు ఉన్నాయని స్వయంగా ఆ పార్టీ నేతలే అంగీకరించారు.పోలీసుల విచారణలో కూడా ఇదే విషయం స్పష్టం అయ్యింది. అయినా వైఎస్సార్సీ నీచ రాజకీయాలు చేస్తోంది.గత 5 ఏళ్ల వ్యవస్థలు అన్నీ ధ్వంసం అయ్యాయి.

అదుపులేని గంజాయి. మద్యం, డ్రగ్స్ వల్లే క్రైం రేటు పెరిగింది. దీన్ని త్వరలో పూర్తిగా కంట్రోల్ చేస్తాం.టిడిపి అంటేనే బెస్ట్ లా అండ్ ఆర్డర్ అని అంతా భావిస్తారు. ఈ బ్రాండ్ ను దెబ్బతీయడానికి ఎవరు ప్రయత్నించినా సహించేది లేదు. రాష్ట్రంలో ఏ రకమైన హింసను అనుమతించేది లేదు. లా అండ్ ఆర్డర్ విషయంలో చాలా కఠినంగా ఉంటాం.నేరస్తులు రాజకీయ ముసుగులో తప్పులు చేసి తప్పించుకోవాలని చూస్తే కుదరదు, ఇకపై నేరస్తులు ఆటలు ఏమాత్రం సాగనివ్వం.నాకు లా అండ్ ఆర్డర్ కంటే ఏదీ ముఖ్యంకాదు. పోలీసులు కూడా నేరం జరిగిన వెంటనే చర్యలకు దిగాలి. తప్పుచేస్తే శిక్షతప్పదు అనే భయం >>2



పోలవరం వద్ద వరద ఉధృతి



గోదావరి వరద నీట మునిగిన గండిపోచమ్మ గుడి

# తెగిన రోడ్లు, ఆగిన రవాణా

### భారీ వర్షాలతో స్తంభించిన ప్రజా జీవనం

### ధవళేశ్వరం, పోలవరం వద్ద ఉధృతంగా గోదావరి

### వరద ప్రమాదాల్లో ముగ్గురు మృతి

### ప్రకాశం బ్యారేజికి పెరుగుతున్న కృష్ణా వరద

**విజయవాడ, జులై21, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రాన్ని వర్షాలు వీడటం లేదు. భారీ వర్షాలకు రాష్ట్రమంతటా ప్రజా జీవనం స్తంభించింది. గోదావరి, కృష్ణా నదులు, వాటిఉపనదులు, వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో ఉభయ నదుల పరీవాహక ప్రాంతాల్లో వరదలు ముంచెత్తున్నాయి.పలు ప్రాంతాల్లో రహదారులు వాన ఉధృతికి తేగిపోవడంతోను, వరద నీరు రోడ్లపై పొంగిప్రవహించడంతో రవాణా దెబ్బ తింది. అల్లూరి జిల్లాలో చట్టివద్ద జాతీయ రహదారి-30పైకి శబరి వరద నీరు చేరింది.దీంతో ఎపి,తెలంగాణా,చత్తీస్‌ఘడ్ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.ఒడిశా, చత్తీస్‌గఢ్ వెళ్లే వాహనాలు నిలిచిపోయాయి. జాతీయరహదారి నెంబరు 326 చింతూరు వద్ద వరద నీటికి కొతకు గురికావడంతో ఒడిశా, ఆంధ్రనడుమ రాకపోకలు నిలిచాయి. కృష్ణానదికి వరద ఉధృతి క్రమంగా పెరుగుతుంది. విజయవాడలో ప్రకాశం బ్యారేజీ వరద ఉధృతి కొనసాగుతోంది. బ్యారేజీకి 11,459 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతొంది. బ్యారేజీ 14గేట్లు ద్వారా 10,150 కూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నారు. కాలువల ద్వారా మరో >>2

## ఎన్డీయే ప్రభుత్వంలోనే శాంతిభద్రతలు అదుపు

### ఆ శక్తి ఇతర ప్రభుత్వాలకు లేదు

### వరద పరిస్థితిపై సమీక్షించాం: హోంమంత్రి అనిత



**విజయవాడ,జులై 21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో శాంతిభద్రతలను పూర్తిగా అదుపులో ఉంచగలిగే శక్తి ఎన్డీఎ ప్రభుత్వానికి ఉందని హోం,ప్రకృతివిపత్తుల నిర్వహణశాఖల మంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. శ్రీకాకుళం, విజయనగరం,విశాఖ ప్రాంతాల్లో వరద పరిస్థితిపై వర్చువల్‌గా అధికారులతో సమీక్షించినట్లు తెలిపారు. ఆదివారం విజయవాడలో ఆమె మీడియాతో మాట్లాడుతూ గత అయిదేళ్లకాలంలో టిడిపి పార్టీ అధినేత నుంచి కార్యకర్తలవరకు ఎన్నో పోలీసు కేసులు ఎదుర్కొన్నారన్నారు. ఎక్కడ పడితే అక్కడ అరాచకాలు విచ్చలవిడిగా చేసారన్నారు. ప్రశ్నిస్తే దాడులు,అక్రమ కేసులు పెట్టారన్నారు. అధికారమదంతో బలహీనులకు శిరోముండనాలు, దళితులను చంపి ఇళ్ల దగ్గర హంతకులే స్వయంగా పడేయడం వంటి ఘటనలు చోటు చేసుకున్నాయన్నారు.

విపక్షనేత అనేది లేకుండా ఇప్పటి ప్రజల ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటిమీద జోగి రమేష్ దాడి చేశారన్నారు. అప్పటి ముఖ్యమంత్రి అతని మంత్రి పదవి కట్టబెట్టారన్నారు. జై జగన్ అని అనలేదని చంద్రయ్య అనే టిడిపి కార్యకర్తను పీక కోసి చంపేశారు. రోడ్ మీద పరదాలు కట్టడానికి చెట్లు నరకడానికి టిడిపి నేతలను వేధించడం కోసమే జగన్ పోలీసులను వాడుకున్నారు అని ఆరోపించింది. నెల రోజుల కాలంలో మేం ఎక్కడున్నా వైఎస్సార్సీ నేతలను హౌస్ అరెస్టులు చేశామా అని హోంమంత్రి ప్రశ్నించింది. ఇక అడుగడుగునా అడ్డుకున్న వైఎస్సార్సీది అట >>2

## టిడిపి హయాంలో పెరిగిన దాడులు

### గవర్నర్ నజీర్‌కు ఫిర్యాదు చేసిన మాజీ సిఎం జగన్

### ప్రభుత్వ విధానాలపై విమర్శలు



ఆదివారం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో భేటీ అయిన మాజీ సిఎం జగన్

**విజయవాడ.జులై 21,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో ఆదివారం సాయంత్రం దగ్గరదగ్గరగా 45 నిమిషాలు భేటీ అయ్యారు. సాయంత్రం రాజ్‌భవన్‌కు చేరుకున్న మాజీ సిఎం జగన్ గవర్నర్‌తో జరిపిన భేటీలో గత 45 రోజుల కూటమి పాలనలో జరుగుతున్న హత్యలు, దాడులుపై ఫిర్యాదు చేసారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు దారుణంగా ఉన్నాయని జగన్ గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌కు వివరించారు.ఎన్డీఎ కూటమి అధికారం చేపట్టిన రోజు నుంచే వైఎస్సార్సీ నేతలు,కార్యకర్తలుపై దాడులు జరుగుతున్నాయన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామ, వార్డు సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్‌లపై దాడులు చేస్తున్నారనీ, రాష్ట్రంలో వైఎస్సార్సీ ఎంపీ, ఎంఎల్ఎలుగా పోటీ చేసిన అభ్యర్థులకు భద్రత కరువైందన్నారు. 40-45 రోజులుగా రాష్ట్రంలో రెడ్ బుక్ ఆధారంగా పాలన సాగుతోంది అన్నారు.

కూటమి ప్రభుత్వం వచ్చాక ఎపిలో 31 హత్యలు, 300 హత్యాయత్నాలు, 35 ఆత్మహత్యలు జరిగాయనీ తెలిపారు. ఆఖరికి తమ ప్రభుత్వంలో పనిచేసిన అధికారులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు.27 ఐఎఎస్, 24 ఐపిఎస్‌లకు పోస్టింగులు ఇవ్వకుండా దూరం పెట్టారని జగన్ తన లేఖలో తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికల తర్వాత ఘటనలపై కేంద్ర సంస్థలతో దర్యాప్తు జరిపించాలని జగన్ కోరారు. రాష్ట్రంలో హింసని వివరించడానికి ప్రధాని మోడీ అపాయింట్మెంట్ ఇవ్వాలని జగన్ కోరారు. 560 వ్యక్తిగత ఆస్తులు, 490 ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసారన్నారు.2700మంది ప్రజలను బల >>2



ఆదివారం గురుపూజోత్సవంలో పాల్గొన్న సిఎం చంద్రబాబు

## సత్యం, ధర్మం, ధ్యానంతో జీవన గమ్యం

### గురుపూజోత్సవంలో సిఎం చంద్రబాబు

**అమరావతి, జులై 21, ప్రభాతవార్త ప్రతినిధి:** పవిత్ర గురుపౌర్ణమి వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం ఘనంగా జరిగాయి. రాజధాని ప్రాంతమైన అమరావతిలో జరిగిన వేడుకల్లో సిఎం చంద్రబాబునాయుడు పాల్గొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు. రాష్ట్ర ప్రజలకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. సత్యం, ధర్మం, ధ్యానం ద్వారా జీవన గమ్యం ఏర్పరచుకోవాలని తెలిపారు. వేద వ్యాసుడి ఉపదేశాన్ని అందరూ పాటించాలని, గురువుల పట్ల గౌరవంతో మెలగాలని సిఎం చంద్రబాబు సూచించారు.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం

### తెనాలి డాక్టర్ మృతి



హారిక (ఫైల్)

**విజయవాడ, జులై21, ప్రభాతవార్తప్రతినిధి:** అమెరికాలోని ఓక్లహోమా స్టేట్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో తెనాలికి చెందిన తెలుగు అమ్మాయి మృతి చెందారు. తెనాలికి ఐతా నగర్‌కు చెందిన డాక్టర్ జెట్టి హారిక ఉన్నత చదువుల(ఎంఎస్) కోసం అమెరికా గత ఏడాది ఆగస్టులో వెళ్లారు.అక్కడ ఓక్లహోమా స్టేట్‌లో ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది.ఆమెను ఆస్పత్రికి తీసుకుని వెళ్లినప్పటికి ఫలితం లేక పోయింది. అక్కడి డాక్టర్లు ఆమె సంఘటనా స్థలంలోనే మరణించారని నిర్ధారించారు.హారిక ఏడాదిన్నర కితం వెటర్నటీలో ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లింది. ఇంతలోనే మృతి చెందడంతో కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు.భౌతిక కాయాన్ని వీలైనంత త్వరగా స్వస్థలానికి తరలించేందుకు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రయత్నిస్తున్నారు.భౌతికాయాన్ని ఇండియాకు రప్పించాలని కోరుతూ హారిక బంధువులు అమెరికన్ రాయబార కార్యాలయం వద్ద విజ్ఞప్తి చేస్తున్నారు.



## కొత్త రైళ్లకు ఏపీ 'రూట్లు'!

### దారి మారిన కడప-బెంగలూరు మార్గం

### ప్రత్యామ్నాయంగా ముద్దనూరు-ముదిగుబ్బ-పుట్టపర్తి

### కొత్త నియామకాలు కూడా వెంటనే చేపట్టాలి

### డిమాండ్ స్థాయిలో బోగీలను కూడా పెంచాలి

### వెంకటాద్రి, ఎగ్మోర్ ఎక్స్‌ప్రెస్‌లను గుంతకల్లు మీదుగా నడపాలి

**గుంతకల్లు రైల్వే, జులై 21 ప్రభాతవార్త:** కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఈ నెల 23న పార్లమెంట్‌లో 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను పూర్తి స్థాయిలో బడ్జెట్‌ను ప్రవేశ పెట్టనున్నారు. తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న రైల్వే అభివృద్ధి పనులకై తగినన్ని నిధులు కేటాయిస్తారా, లేక ఎప్పటిలాగే అరకొర నిధులతో సరిపెడతారా అనేది మరి కొద్ది గంటల్లో తేలిపోనుంది. కడప-బెంగుళూరు నూతన రైలు మార్గానికి సంబంధించి నిధుల భారం కారణంగా దారిమళ్లింది. తొలుత ప్రాజెక్టు మంజూరు చేసిన మార్గం మీదుగా కాకుండా ప్రత్యామ్నాయంగా ప్రస్తుతం చెన్నై ముంబై రైలు మార్గంలోని ముద్దనూరు-నుంచి ముదిగుబ్బ-పుట్టపర్తిల మీదుగా ప్రస్తుతం ఉన్న బెంగుళూరు-గుంతకల్లు రైలు మార్గానికి అనుసంధానం చేసే విధంగా ప్రాజెక్టు సవరించనున్నట్లు రైల్వే వర్గాల సమాచారం. దీంతో ప్రాజెక్టు నిడివితోపాటు, నిర్మాణ వ్యయం కూడా భారీగా తగ్గనుంది. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్, నైరుతి రైల్వే బెంగుళూరు డివిజన్‌ల పరిధిలో వచ్చే కడప-బెంగుళూరు రైలు మార్గం నిర్మాణానికిమాత్రం బ్రేకులుపడ్డాయి. రైల్వే శాఖ కడప-పెండ్లిమర్రి- >>2


అఖిలపక్ష భేటీలో రాష్ట్ర సమస్యలను ప్రస్తావించాం - ఎంపి లావు 2లో



కోల్‌కతాలో టిఎంసి నిర్వహించిన అమరవీరుల ర్యాలీలో బెంగాల్ సిఎం మమత, ఎస్పీ అధినేత అఖిలేష్

# తెగిన రోడ్లు, ఆగిన రవాణా

>> 1,309 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఏలూరు జిల్లాలో పోలవరం ప్రాజెక్టుకు వరద పెరుగుతోంది, ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద నీటిమట్టం 31.7 మీటర్లుకు చేరింది.7,96,686 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు.జూరాల నుంచి శ్రీశైలానికి 97.208 కూసెక్కుల ప్రవాహం వచ్చి చేరుతోంది. శ్రీశైలం జలశయం గరిష్ట నీటి మట్టం 885 అడుగులు,ప్రస్తుత నీటి మట్టం 817 అడుగులకు చేరుకుంది.దవళేశ్వరం వద్ద గోదావరి నీటి మట్టం 10.2 అడుగులకు చేరింది,ధవళేశ్వరం నుంచి డెల్టా కాలువకు 1800ం కూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు.సముద్రంలోకి 5లక్షల క్యూసెక్కుల నీటి విడుదల చేస్తున్నారు.దేవీపట్టణం మండలం గండిపోచమ్మ అమ్మవారి ఆలయం వద్ద ఉధృతంగా గోదావరి నీటిమట్టం పెరిగిపోతుంది. దీంతో గండిపోచమ్మ అమ్మవారి ఆలయం పూర్తిగా నీట మునిగిపోయింది.అనకాపల్లి,అల్లూరి సీతారామరాజు,ఎన్టీఆర్ జిల్లాల్లోని వందల గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. రాష్ట్ర వ్యాప్తంగా లక్ష ఎకరాలకుపైగా వ్యవసాయ ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి.తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులో యువకుడు నీట మునిగి మరణించారు.అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగులలో ఇంటిగోడ కూలి ఓ మహిళ తీవ్రంగా గాయపడ్డారు.హుకుంపేటలో పాఠశాల భవనంపై చెట్టుకూలింది.తూర్పుగోదావరి, ఏలూరు జిల్లాలోని 195 గ్రామాలపై వరద ప్రభావం అధికంగా ఉందని అధికారులు అంచనా వేసారు.25 పశువులు కొట్టుకుపోవడంతో పాటు పదుల సంఖ్యలో గృహాలు దెబ్బతిన్నాయి.రెండు జిల్లాల్లో 3 వేల పునరావాస శిబిరాలు ఏర్పాటు చేసి 776 మందిని తరలించారు. 600కిమీపైగా రోడ్లు దెబ్బతిన్నాయి. 250పైగా విద్యుత్తు స్తంభాలు నేలవాలాయి.11 కేవీ ఫీడర్లు 26 వోట్ల 33/11 కేవీ సబ్‌స్టేషన్లు మూడు దెబ్బతిన్నాయి. ఎన్టీఆర్ జిల్లాలో 20 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.జిల్లా కృష్ణా,ఉపనదులు,వాగులు పొంగిపొర్లుతున్నాయి.జిల్లాలోని చందర్లపాడు మండలంలోని గుర్రాల వాగు పొంగడంతో చందర్లపాడు-పోటిపాడు మధ్య రహదారి మునిగిపోయింది. తిరువూరు మండలంలోని కట్టలేరుకు వరద పెరిగి సమీపంలోని పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.పడమటి వాగు పొంగడంతో అక్కపాలెం రహదారిలని వంతెనపై నుంచి వరద నీరు ప్రవహిస్తోంది.ఆంధ్ర,తెలంగాణా రాష్ట్రాల సరిహద్దుల పరిధిలోని పలు గ్రామాల ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కంచికచర్ల మండలం చెవిటికల్లులోని లక్ష్మయ్యవాగు పొంగి ఆ గ్రామానికి రాకపోకలు స్తంభించాయి.కృష్ణా జిల్లా పెడపారుపూడి మండలం మోపర్రులో నారుమడులు నీటమునిగాయి.పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర మండలం నత్త రామలింగేశ్వరాలయంలోని రామేశ్వరాలయం గర్భగుడిలోకి నీరు చేరింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని వరి పొలాలు అధికశాతం దెబ్బతిన్నాయి. మూడు రోజులగా పొలాలు నీటనానుతున్నాయి. ఎర్రకాలువ, కొవ్వాడ కాలువ ప్రభావంత నల్లజర్ల, నిడదవోలు,గోపాలపురం,కొవ్వూరు నియోజకవర్గాల పరిధిలో పంటలు నీటమునిగాయి. ఎర్రకాలువ ఉధృతికి నిడదవోలు మండలంలోని రోడ్డుపైకి నీరు చేరి పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.నల్లజర్ల మండలం తింగరాజుపాలెం-అనంతపల్లి మధ్య చెరువు గండిపడటంతో తింగరాజుపాలెం వెళ్లే దారి కొట్టుకుని పోయింది.ఇక్కడ ముందు జాగ్రత్త చర్యగా 10 వేల పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసారు.రాష్ట్రంలో మరో రెండు రోజులు సాధారణ స్థాయి నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.

# వాస్తవాలు చెబుదాం

>> నేరస్తుల్లో కలిగిస్తాం. మత ఘర్షణలు ఫ్యాక్షన్, నక్సలిజం, రౌడీయిజాన్ని కంట్రోల్ చేసిన చరిత్ర తమది. మళ్లీ ఆరోపణలు చేస్తే ప్రజలు నమ్మరు. కానీ మనం అప్రమత్తంగా ఉండాలి. మనందరిపైనా కేసులు పెట్టారు. జైలుకు వెళ్లాం. అందరికీ కోపం, కసి ఉంది. కానీ కక్ష తీర్చుకునే తీరు వద్దు. దాడులకు పాల్పడితే ఎవరినైనా వదిలేది లేదు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే మాత్రం అంగీకరించను.నేరస్తులను పట్టుకోవడంలో, విచారణలో ఆలస్యం జరిగితే నేను స్వయంగా విచారణకు వస్తా. ఇందులో అనుమానం లేదు.హింస వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తే సహించేది లేదు. రాష్ట్రంలో హింస అనేది కనిపించకూడదు. మహిళలపై అఘాయిత్యాల విషయంలో తీసుకునే చర్యలు చూసి నేరం చెయ్యాలంటే భయపడే పరిస్థితి తీసుకువస్తాం.2029 లో కూడా పార్టీ గెలవడానికి మనం నేటి నుంచే అడుగులు వేయాలి. ప్రజలకు అవసరం అయిన మంచి పనులుచేసుకుంటూ పోవాలి. ప్రజలకు మంచి చేసే విషయంలో ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకూడదు.పార్టీ ప్రభుత్వం మధ్య అనుసంధానం ఉండాలి.వారంలో ప్రతి మంత్రి ఎంపీ ఒకరోజు పార్టీ కార్యాలయానికి వెళ్లాలి. ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు తీసుకుని సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి. జిల్లాలకు వెళ్లినప్పుడు కూడా మంత్రులు తప్పకుండా పార్టీ కార్యాలయానికి వెళ్లాలి. ఎన్డీఏ నేతలతో సమానంగా వెళ్లాలి. కార్యకర్తలకు అండగా నిలవాలి. వారికి తగు సాయం చేయాలి. నేను అంటుకే 1995 పాలన అని మళ్లీ చెప్తున్నాను. రాష్ట్రంలో పొలిటికల్ గవర్నెన్స్ అనేది ఉండాలి. దాన్ని 1995 లో అమలు చేశాం. మళ్లీ ఆ విధానం అమల్లో ఉండాలి.పబ్లిక్ పాలసీలతో దేశ గమనం మార్చవచ్చు. ప్రజల తలరాతలు మార్చవచ్చు అని నాడు చేసి చూపించాం. అమెరికాలో అమెరికన్స్ 65,900 డాలర్ల తలసరి ఆదాయం పొందుతుంటే భారతీయులు 1.19 లక్షల డాలర్ల తలసరి ఆదాయం పొందుతున్నారు. పాలసీలు ఇచ్చే ఫలితాలకు ఇదొక ఉదాహరణ.విభజన కష్టాలు అధిగమించి మనం ముందుకు పోతున్న సమయంలో 2019లో జగన్ వచ్చి రాష్ట్రాన్ని 20 ఏళ్ల వెనక్కు తీసుకువెళ్లాడు.రాష్ట్రంలో నేడు ప్రభుత్వ అత్యవసర ఖర్చులకూ నిధులు లేవు. అప్పుల కోసం కార్పొరేషన్లు పెట్టారు. పిపిఏ వంటి ఉద్యోగుల సొమ్మును ఇతర విభాగాలకు తరలించారు. రాష్ట్రంలో 1,75 లక్షల ఎకరాల భూమిని కొట్టేశారు. 5 ఏళ్లలో రూ.40వేల కోట్ల విలువైన భూములు మింగేశారు. మద్యం పాలసీని మార్చి డిస్టలరీలు అన్నీ హస్తగతం చేసుకున్నారు.వైఎస్సార్సీపీ ప్రభుత్వం, జగన్ చేసిన పనులు చూస్తుంటే తీవ్ర వాదులు, ఉగ్రవాదులు కన్న బెటర్‌ఏమో అనిపిస్తుంది. మన ప్రభుత్వం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందన్నారు.

# శాంతిభద్రతలు అదుపు

>> ఏక పాలన? యథేచ్ఛగా రోడ్ మీద తిరుగుతున్న జగన్ను అడ్డుకోని మాదా ఆటవిక పాలనా? అని వంగలపూడి అనిత తెలిపారు. దిశ పోలీస్ స్టేషన్ ఓపెన్ చేసిన సాయంత్రమే గ్యాంగ్ రేప్ జరిగింది. వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన నేరాలు, హత్యలు, అత్యాచారాలు మీద సిఎంగా ఉన్నప్పుడు ఒక్కసారైనా స్పందించారా. లా అండ్ ఆర్డర్ మీద గంజాయి గురించి ఒక్కసారైనా సమీక్షించారా. వినుకొండలో పరామర్శకు వెళ్లి రాజకీయాలు మాట్లాడతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. వినుకొండలో బాధిత కుటుంబానికి జగన్ ఒక్క రూపాయైనా ఇచ్చారా అక్రమ ఆస్తి కూడబెట్టిన దాంట్లోంచి కొంత మేరైనా బాధిత కుటుంబానికి ఇవ్వలేకపోయిన జగన్కు ఆ కుటుంబం మీద ప్రేమ ఉందంటే ఎవరు నమ్ముతారని ఎద్దేవచేశారు. పోలీస్ వ్యవస్థను జగన్ నిర్వీర్యం చేశారు. తప్పుడు ప్రచారం చేస్తోన్న మాజీ సిఎం జగన్ మీద చర్యలు తీసుకుంటామని హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఏపీలో కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక 36 రాజకీయ హత్యలు జరిగాయని జగన్ తప్పుడు ఆరోపణలు చేశారు. 36 హత్యల వివరాలు జగన్ ఇవ్వగలరా? అని ప్రశ్నించారు. రాజకీయ హత్యల వివరాలను జగన్ ప్రభుత్వానికి ఇవ్వాలి అని అమె డిమాండ్ చేశారు. సమాచారం ఇవ్వకుంటే జగన్ మీద చర్యలు తీసుకునే అధికారం చట్టానికి ఉంటుంది. ప్రభుత్వం మీద ఎవరైనా టార్గెట్‌గా ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం ఇష్టం వచ్చినట్టు నోటికొచ్చిన నెంబర్ చెప్పేస్తే చూస్తూ ఊరుకోవాలా మైకు ఉందని ఇష్టం వచ్చినట్టు ఆరోపణలు చేస్తే చట్టం ఎందుకు ఊరుకోవాలి అని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. ఇక, రాష్ట్ర అసెంబ్లీకి రాకుండా తప్పించుకునేం దుకే వైఎస్ జగన్ ఢిల్లీకి వెళ్తున్నారు అని మంత్రి అనిత అన్నారు. అసెంబ్లీలో శాంతి భద్రతలపై మేం ప్రవేశపెట్టే శ్వేత పత్రంపై జగన్ చర్చించగలరా? ప్రజలు ఇంకా తన మాట నమ్ముతారని జగన్ భ్రమిస్తున్నారు అని ఆమె వ్యాఖ్యానించారు.తప్పు చేసిన ఎవ్వరు తప్పించుకోలేరు. నేరం చేసి ఎదుటివారిపైనే ఆరోపణ చేయాలనుకుంటే ప్రజలు నమ్మరన్నారు.వరద ప్రాంతాల్లో సహాయక చర్యలను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.ప్రతి జిల్లాలో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసామన్నారు.ప్రతి జిల్లాలో కంట్రోల్‌రూమ్‌లున్నాయన్నారు.



ఆదివారం భారీ వరదలతో చెరువును తలపిస్తున్న ముంబయి రహదారులు

# ఎపికె ఫైల్స్‌లింక్ క్లిక్ చేయవద్దు: సైబర్ క్రైమ్ పోలీసులు

**విజయవాడ, జులై21,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపికె ఫైల్స్‌ను ఎవరూ క్లిక్ చేయవద్దని విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులు హెచ్చరిస్తున్నారు. అవగాహన లేకుండా అత్యాశకు పోయి లింక్‌ను లిక్ చేస్తే మొదటికే మోసం వస్తుందని చెబుతున్నారు.ప్రభుత్వ ఉద్యోగుల కోసం ప్రత్యేక గ్రూప్ ఏర్పాటు చేస్తున్నాం, మీకు పంపిన లింక్‌ను క్లిక్ చేస్తే చాలు సభ్యులుగా ఉండ వచ్చని కొందరు ఏకంగా పోలీసు సిబ్బందికి మెసెజ్‌లు పంపారు. నిజమేనని నమ్మిన వారిద్దరు లింక్ క్లిక్ చేసారు.వెంటనే ఫోన్ హ్యాక్ చేసి నగదు దోచేసే ప్రయత్నం చేసారు సైబరు దొంగలు, విషయం తెలుసుకున్న సిబ్బంది విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసారు.
దీంతో ఎపికె ఫైల్స్ పేరుతో లింక్ వస్తే క్లిక్ చేయవద్దని సైబర్ క్రైమ్ పోలీసులు హెచ్చరించారు.ఆ దిశలో పోలీసు ఉద్యోగులు అలెర్ట్‌గా ఉండాలని సూచించారు.కాంబోడియా కేంద్రంగా ఎపికే ఫైల్స్ ముసుగులో సైబర్ దోపిడి జరుగుతోందని విజయవాడ సైబర్ క్రైమ్ ఎసిపి తేజేశ్వరరావు తెలిపారు.

# అధ్యక్ష రేసునుంచి తప్పుకున్న జోబైడెన్

**వాషింగ్టన్,జులై 21:** అమెరికా అధ్యక్షపదవికి జరుగుతున్న ఎన్నికల్లో పోటీనుంచి తాను తప్పుకుంటున్నట్లు డెమొక్రాట్ అభ్యర్థి ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్ ప్రకటించారు. డెమొక్రాటిక్ పార్టీ, దేశప్రయోజనాలకోసమే తాను ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రస్తుత అధ్యక్షుడిగా పూర్తికాలం కొనసాగుతానని వెల్లడించారు. గడచిన కొద్దిరోజులుగా ఆయన డెమొక్రటిక్ అభ్యర్థిగా అధ్యక్షరేసునుంచి తప్పుకోవాలని సొంతపార్టీనేతలునుంచి ఒత్తిడివస్తోంది. దానికితోడు ఇటీవల ఆయన కొవిడ్ బారినపడ్డారు. ఈ నేపథ్యంలో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బైడెన్ రేసునుంచి తప్పుకోవడంతో ఇపుడు కమలా హ్యారిస్‌కు అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి మార్గం సులువయింది. 2025 జనవరి 25వరకూ బైడెన్ పదవిలో కొనసాగుతారు.

# పెరిగిన దాడులు

>> వంతంగా వారి స్వగ్రామాల నుంచి వెళ్లిపోవాలని తీవ్రస్థాయిలో వత్తిడి తెచ్చారన్నారని వివరించారు.అదనం మరో 1050 హింసాత్మక ఘటనలు,దాడులు జరిగాయన్నారు. రాష్ట్ర అంతరంగిక శాఖ అనుసరిస్తున్న విధానంతో లా అండ్ ఆర్డర్ సరిగా లేదన్నారు. వినుకొండలో రషీద్ హత్య గురించి ఆయన ప్రధాని రాసిన లేఖలో ప్రస్తావించారు.రాష్ట్రంలో గత 45 రోజుల వ్యవధిలో ప్రభుత్వ రాజ్యాంగ నిర్దేశిత అంశాలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందన్నారు.లా అండ్ ఆర్డర్ అనేది లేదని, ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వం జరుపుతున్న అరాచకాలపై కేంద్ర ప్రభుత్వ ఏజేన్సీల ద్వారా విచారణ జరిపించాలన్నారు. రాష్ట్ర ప్రజాస్వామిక వ్యవస్థ లేదని,ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందన్నారు.చట్ట వ్యతిరేకంగా ప్రభుత్వం రాజకీయం చేస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని ఫిర్యాదు చేసారు.ఇందుకు సంబంధించిన ఆధారాలతో సహా ఫిర్యాదు పత్రాన్ని గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌కు జగన్ అందజేసారు.

# నేటి నుంచి అసెంబ్లీ

>> ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల ముందు ఉంచారు. శాంతి భద్రతలు, మద్యం, ఆర్థిక శాఖల శ్వేతపత్రాలపై సభలోనే చర్చ పెట్టనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహా తెలుగుదేశం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సోమవారం ఉదయం 8:30 గంటలకు వెంకటపాలెం గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అసెంబ్లీకి వెళ్తారు. పసుపు రంగు దుస్తులు, సైకిల్ గుర్తు కండువాలతో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రావాలని టిడిఎల్‌పి సూచించింది.ఈ సమావేశంలో వైకాంగ్రెస్ పార్టీకి చెందిన 11మంది శాసనసభ్యులు పాల్గొనే అవకాశం ఉంది.ఈ సమావేశాల్లో మాజీ సిఎం జగన్‌కు విపక్షనేత హోదా ఇస్తారా! ఫ్లోర్ లీడరుగానే ఉంచుతారా అనే విషయం స్పష్టమవుతుంది.

# అఖిలపక్ష భేటీలో రాష్ట్ర సమస్యలను ప్రస్తావించాం: ఎంపి లావు

**విజయవాడ జులై21, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరామని తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయులు తెలిపారు. రాష్ట్రానికి సంబంధించిన ప్రతి అంశాన్ని కేంద్రం దృష్టిలో ఉంచుతామన్నారు. పోలవరం,అమరావతి ప్రాజెక్టుల తదితరంశాలపైన,.కేంద్ర ఆర్థిక పరిస్థితులపై కేంద్రానికి స్పష్టతను ఇచ్చామన్నారు.డిమాండ్లను అంగీకరించాలని అన్ని పార్టీలను కోరామన్నారు. ఢిల్లీ నేడు జరిగిన అఖిలపక్ష భేటీ అనంతరం ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ అమరావతి రాజధాని, విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై అఖిలపక్ష భేటీలో లేవనెత్తాం. పోలవరం ప్రాజెక్టు, రైల్వే ప్రాజెక్టులపై చర్చించాం. పార్లమెంటు సమావేశాల్లో రాష్ట్ర సమస్యలను ప్రస్తావిస్తాం.
శాంతిభద్రతలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది. రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులను పక్కదారి పట్టించేందుకు ప్రతిపక్షం యత్నిస్తోంది అని వ్యాఖ్యానించారు.వైకాంగ్రెస్ పార్టీ ఐదేళ్ల పాలనలో ఏపీలో ఆర్థిక విధ్వంసం వ్యవహారాన్ని అఖిలపక్ష భేటీలో ప్రస్తావించిన టిడిపి గత ఐదేళ్లలో చేసిన అప్పుల గురించి చర్చ, అభివృద్ధి శూన్యం అని వివరించామన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో గత ప్రభుత్వ ఆర్థిక విధ్వంసంపై శ్వేతపత్రాలు విడుదల చేస్తున్నట్లు అఖిలపక్షం దృష్టికి తీసుకెళ్ళామన్నారు.విభజన హామీలుపై పార్లమెంటులో కీలకంగా చర్చిస్తామన్నారు.పార్లమెంటు సమావేశాలు ఉన్నంత కాలం ప్రతి రోజు ఆయా శాఖల మంత్రులను కలుస్తామన్నారు.

# కొత్త రైళ్లకు ఏపీ 'రూట్లు'!

>>రాయచోటి-వాయల్పాడు-మదనపల్లె-మదఘట్ట-ములబాగల్-కోలార్‌ల మీదుగా బెంగుళూరుకు నూతన రైలు మార్గం రూపకల్పన జరిగింది. ఈ మార్గాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యాభై శాతం నిష్పత్తితో ఈ ప్రాజెక్టును పూర్తి చేయాల్సి ఉంది. 2008-09 వార్షిక బడ్జెట్‌లో మంజూరైన 260.40 కిలోమీటర్ల నిడివిగల ఈ ప్రాజెక్టు నిర్మాణ అంచనా వ్యయం రూ.1,732.19 కోట్లు. నాగుల దశల్లో, ఎనిమిదేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పనులు చేపట్టిన రైల్వే శాఖ కడప, పబ్బాపురం, గంగనపల్లె మీదుగా పెండ్లి మర్రి వరకు 21.20 కిలోమీటర్ల మేర నూతన రైలు మార్గాన్ని నిర్మించి వినియోగంలోకి తెచ్చింది. 2010-15 మధ్య కాలంలో రాష్ట్ర ప్రభుత్వం రూ.189.95 కోట్ల రూపాయలను డిపాజిట్ చేసింది. ప్రాజెక్టు వ్యయం భారీగా ఉండటంతో, 2021 జూన్ 17న మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తన రాజకీయంతో రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రైల్వే బోర్డు చైర్మన్‌లకు 2022 జూన్ 14న రాసిన లేఖల్లో కడక-బెంగుళూరుల మధ్య నిర్మించ తలపెట్టిన నూతన రైలు మార్గం ప్రాజెక్టులో కడప జిల్లా ముద్దనూరు నుంచి అనంతపురం జిల్లా ముదిగుబ్బ-పుట్టపర్తి వరకు నూతన రైలు మార్గాలు నిర్మించడం ద్వారా కడప-బెంగుళూరు రైల్వే లైన్‌ను అందుబాటులో తీసుకోరావచ్చని పేర్కొంటూ తన మార్క్ స్టైల్‌లో రైల్వే బోర్డుకు సూచించారు. దీంతో రైల్వే శాఖ మార్పులు, చేర్పులతో ఈ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు కసరత్తు చేస్తోంది. పుట్టపర్తి బెంగుళూరు రైలు మార్గంపై ఒత్తిడి ప్రభావం తీవ్రంగా ఉంటుంది. ఏది ఏమైనా అత్యంత కీలకమైన కడప-బెంగుళూరు నూతన రైలు మార్గం దారి మళ్లింపుతో నత్తనడకన ముందుకు సాగుతూనే ఉంది. ఇక రైలు మంత్రిత్వశాఖ నూతన రైలు మార్గాలు, నాలుగంచెల, మూడంచెల డబ్లింగ్, విద్యుత్ రైలు మార్గాలు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన ప్రాజెక్టు పనులను అయితే దాదాపుగా పూర్తి చేసేసింది. రైల్వే బోర్డు అభిజ్ఞవర్గాల సమాచారం మేరకు గత ఏడాది జులై 1 నాటికి దేశ వ్యాప్తంగా రైల్వేలో గెజిటెడ్ అధికారుల పోస్టులు 2,680 ఖాళీగా ఉండగా, నాన్-గెజిటెడ్ 02,61,233 (రెండు లక్షల అరవై ఒక్క వేల రెండు వందల ముప్పై మూడు) పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ముఖ్యంగా భద్రతా విభాగాలలో అత్యంత ప్రధానమైన ఎఎల్‌పి కేటగిరిలో 17వేలకుపైగా ఖాళీలు ఉండగా, రైల్వే శాఖ మాత్రం కేవలం 5,696 ఖాళీల భర్తీకి ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేయడం గమనార్హం.
దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్, గుంతకల్లు-డోన్ సెక్షన్‌లో గుంతకల్లు-మల్లప్పగేట్‌ల మధ్య ఇటీవల పూర్తి అయిన నూతన రైలుమార్గం మీదుగా ఇప్పటికే పలు రైళ్లను నడుపుతున్న రైల్వే శాఖ కాచిగూడ-చిత్తూరు-కాచిగూడల మధ్య తిరిగే వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ రైలును, కాచిగూడ-చెంగల్పట్టు-కాచిగూడల మధ్య తిరిగే ఎగ్మోర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లతోపాటు ఉత్తర-దక్షిణాది రాష్ట్రాల మధ్య తిరిగే పలు అంతరాష్ట్ర రైలు సర్వీసులను గుంతకల్లు మీదుగా మళ్లించాలని ప్రయాణికులు కోరుతున్నారు.
గుంటూరు-గుంతకల్లు రైలు మార్గంలో డబ్లింగ్/విద్యుత్ రైలు మార్గం ప్రాజెక్టు పనులను రైల్వే శాఖ పూర్తి చేసి గుంతకల్లు రైల్వే జంక్షన్‌లో జంక్షన్ మార్పిడి కారణంగా సమయపాలన వృథా కాకుండా, కొత్తగా నూతన రైలు మార్గాన్ని వినియోగంలోకి తెచ్చింది. ప్రస్తుతం కొన్ని రైళ్లు ఈ నూతన రైలు మార్గం మీదుగా తిరుగుతున్నాయి. వీటితోపాటు గతంలో గుంతకల్లు జంక్షన్ మీదుగా తిరిగిన పలు రైలు సర్వీసులను కూడా సరుకు రవాణా నిమిత్తం నాడు నిర్మించిన గుత్తి-పెండేకల్లు మార్గం మీదుగా 2002 ఏప్రిల్ 01 నుంచి మళ్లించిన రైళ్లను కూడా నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా కేంద్రం తర్వాత, జిల్లా కేంద్రం ఏర్పాటుకు కూడా అన్ని రకాల వనరులున్న అర్హతలు, అనువైన పట్టణం గుంతకల్లు, రైల్వే డివిజనల్ కేంద్రం కావడంతోపాటు రైల్వే ఎస్పీ, డిఆర్‌ఎంతోపాటు 120 మందికిపైగా కేంద్ర సర్వీసులకు చెందిన అధికారులు ఉన్నా గుంతకల్లు పట్టణం మీదుగా నిత్యం రాకపోకలు సాగించే రైళ్లను భారీగా గుత్తి-పెండేకల్లు రైలు మార్గం మీదుగా మళ్లించడంతో గుంతకల్లులో రైళ్ల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. దీంతో ప్రజలు, ప్రయాణికుల, వినియోగదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 22-07-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
పాడ్యమి మ.1.12
శ్రవణం రా.10.20
వర్జ్యం రా.2.00-3.28
దు.మ.12.48-1.40, 2) మ.3.24-4.16
శుభసమయం : ఉ.6.00-7.00
సా.4.55-5.30
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

మేషం : దీర్ఘకాలిక సమస్యలు ఎదురై చికాకు పరుస్తాయి. బంధువులను నుండి విలువైన సమాచారం అందుతుంది.

వృషభం : మిత్రులతో ఏర్పడిన తగాదాలు పరిష్కరించుకొంటారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

మిథునం: బంధువుల నుండి శుభ వార్తలు అందుకొంటారు. దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు.

కర్కాటకం : విలువైన వస్తు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. పనులు నిదానంగా సాగుతాయి.

సింహం: కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.దూరప్రాంతాల నుండి వచ్చిన వార్తలు ఆశ్చర్యపరుస్తాయి.

కన్య : పెద్దల సలహాలతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

తుల : ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్న అవసరాలకు డబ్బు అందుతుంది.

వృశ్చికం: ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు. రుణాలు తీరి మానసిక ప్రశాంతత పొందుతారు.

ధనుస్సు: వృత్తి, వ్యాపారాలు ఆశాజనకంగా వుంటుంది. పాత బాకీలు వసూలు అవుతాయి.

మకరం: కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. గృహ నిర్మాణ ఆలోచనలు అమలు చేస్తారు.

కుంభం: ముఖ్యమైన పనులు సన్నిహితుల సాయంతో పూర్తి చేస్తారు. సేవ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

మీనం : చేపట్టిన పనులలో విజయం సాధిస్తారు. సంఘంలో ఆదరణ పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


THE GOVERNMENT OF BODOLAND
Results of 21/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 166568
2nd Prize Rs.7000/- 67350
3rd Prize Rs.3500/-
00155 46167 47485 63006 65713
79142 79428 83909 89780 99191
4th Prize Rs.200/-
0152 1304 1909 2757 4923
7921 8075 8278 8732 9433
5th Prize Rs.100/-
1079 1378 1477 2666 4193
5640 5882 8276 8580 9558
6th Prize Rs.50/-
0120 2567 4965 6177 7791 8992
0162 2586 5032 6207 7858 9027
0541 2624 5274 6209 7943 9029
0635 2751 5282 6446 7946 9219
0668 2853 5298 6594 7948 9356
0719 2921 5326 6658 8024 9388
0825 3247 5353 6800 8088 9436
0918 3437 5439 6894 8104 9498
0954 3691 5449 6895 8176 9522
1177 3987 5450 6920 8187 9564
1365 4031 5506 7164 8273 9728
1403 4040 5738 7210 8416 9752
1440 4221 5807 7262 8671 9767
1448 4344 5880 7285 8699 9871
1602 4348 6064 7460 8772 9965
2378 4657 6068 7560 8792
2554 4830 6133 7708 8915

KUIL SERIES Dr No:3
1st Prize Rs.100000/- 058644
2nd Prize Rs.7000/- 97458
3rd Prize Rs.3500/-
00490 01880 15146 35230 36588
63244 87724 89175 93293 98734
4th Prize Rs.200/-
0535 1230 1897 3961 4452
5436 6043 7252 7945 8900
5th Prize Rs.100/-
2783 4771 4985 5653 5785
7976 8464 8628 9673 9894
6th Prize Rs.50/-
0002 1225 2354 4751 6827 8762
0038 1485 2406 4776 6848 8859
0062 1580 2755 4829 6856 8936
0176 1761 2805 4926 7118 8937
0192 1762 2845 5090 7369 9107
0213 1819 2849 5217 7439 9139
0241 1937 2872 5366 7465 9200
0292 1952 2901 5393 7649 9285
0498 2015 2995 5679 7796 9303
0538 2028 3339 5819 7864 9539
0559 2074 3695 6023 7877 9722
0711 2102 3737 6333 7919 9770
0794 2109 3757 6449 8000 9815
0869 2189 4263 6628 8009 9868
0949 2220 4354 6701 8164 9932
1043 2229 4370 6766 8590
1191 2322 4741 6785 8713

THE GOVERNMENT OF BODOLAND
Results of 21/07/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:3
1st Prize Rs.100000/- 539526
2nd Prize Rs.7000/- 59803
3rd Prize Rs.3500/-
17824 27408 33899 45590 51152
78982 81763 82994 92101 97122
4th Prize Rs.200/-
0683 1731 2096 2601 2827
3296 4617 5014 7242 9325
5th Prize Rs.100/-
0252 0308 0355 2055 2553
3291 5292 5327 5923 8709
6th Prize Rs.50/-
0043 1623 3537 5349 7065 8561
0074 1628 3707 5376 7403 8683
0381 1724 3726 5412 7478 8797
0392 1964 3893 5416 7511 8805
0402 2190 4006 5562 7586 8873
0544 2373 4059 5581 7647 8896
0729 2383 4110 5732 7665 9044
0821 2478 4555 5852 7688 9061
0916 2513 4739 5989 7774 9210
1195 3033 4879 6037 8046 9289
1196 3102 4956 6064 8071 9340
1251 3129 4975 6357 8129 9565
1389 3137 5056 6523 8155 9608
1402 3277 5094 6694 8240 9839
1427 3337 5173 6786 8270 9991
1526 3340 5218 6918 8298
1611 3348 5254 7063 8516

VISHNU SERIES Dr No:3
1st Prize Rs.100000/- 246860
2nd Prize Rs.7000/- 85992
3rd Prize Rs.3500/-
06332 08901 21635 23074 38235
44804 58787 63215 63939 87306
4th Prize Rs.200/-
0134 0477 1391 4783 5545
5747 7825 9085 9850 9860
5th Prize Rs.100/-
0464 1415 1899 2128 3196
3588 4852 5295 5344 7417
6th Prize Rs.50/-
0013 1643 3513 5290 6515 8450
0211 1716 3542 5308 6612 8452
0286 1839 3833 5358 6613 8487
0413 2052 3906 5372 6684 8546
0653 2055 3957 5404 6809 8744
0680 2113 3974 5526 7020 8852
0808 2143 4041 5566 7216 8860
0824 2411 4096 5848 7258 9067
0883 2523 4321 5962 7304 9144
0941 2534 4410 6018 7311 9329
0952 2709 4483 6030 7324 9509
0987 2812 4721 6192 7448 9583
1089 2941 4732 6215 7579 9584
1168 2982 4799 6274 7599 9802
1318 3019 5124 6334 7804 9979
1384 3075 5219 6403 7919
1584 3473 5275 6409 8021

ROSA SERIES Dr No:3
1st Prize Rs.100000/- 369962
2nd Prize Rs.7000/- 27561
3rd Prize Rs.3500/-
01737 08522 30211 36004 45259
49715 68935 83428 95122 99166
4th Prize Rs.200/-
0104 0657 1943 2284 2784
2958 3522 7465 8184 8818
5th Prize Rs.100/-
0483 1113 3194 4051 4109
5628 7533 7727 9307 9818
6th Prize Rs.50/-
0002 1795 3770 5580 7015 8594
0168 1803 3796 5926 7104 8599
0313 1887 3836 5973 7268 8705
0318 2107 4154 6078 7273 8821
0514 2165 4162 6098 7292 8866
0666 2294 4285 6109 7340 8916
0734 2362 4287 6237 7432 9069
0745 2385 4294 6249 7573 9102
0852 2532 4327 6269 7708 9114
0963 2731 4361 6346 7867 9130
1020 2889 4479 6499 7903 9142
1204 3088 4625 6501 7916 9610
1337 3118 4830 6558 8082 9700
1379 3446 4888 6770 8209 9830
1445 3492 5101 6942 8400 9846
1579 3559 5265 6975 8491
1590 3589 5272 6982 8535

DEAR SERIES Dr No:3
1st Prize Rs.100000/- 618437
2nd Prize Rs.7000/- 41284
3rd Prize Rs.3500/-
00669 07396 08090 13111 30678
38211 46575 52664 69270 87649
4th Prize Rs.200/-
1130 3488 3731 3886 6029
6809 7807 7828 7963 9499
5th Prize Rs.100/-
1940 4500 5299 5775 6640
6735 7230 8036 9747 9981
6th Prize Rs.50/-
0180 1334 3209 5098 7212 8766
0271 1369 3220 5224 7241 8892
0327 1536 3294 5446 7274 9003
0385 1588 3332 5912 7368 9178
0424 1703 3525 5996 7428 9199
0513 1826 3569 6100 7453 9388
0593 2060 3740 6230 7491 9442
0645 2174 3757 6341 7788 9526
0953 2639 4078 6390 8021 9609
1016 2805 4237 6515 8275 9614
1026 2840 4261 6549 8314 9651
1047 2886 4577 6641 8351 9696
1054 2930 4649 6661 8456 9745
1111 2931 4831 6819 8463 9759
1142 3020 4913 6840 8567 9788
1230 3074 4947 6881 8623
1315 3150 5019 7009 8645

SWARNALAXMI SERIES Dr No:3
1st Prize Rs.100000/- 436961
2nd Prize Rs.7000/- 47907
3rd Prize Rs.3500/-
14631 25172 25609 36305 47429
58391 58649 71159 71742 93379
4th Prize Rs.200/-
0004 1248 3094 3124 5862
6280 6589 7540 7811 9055
5th Prize Rs.100/-
0338 1556 2312 4626 5983
6734 7846 8487 9529 9618
6th Prize Rs.50/-
0102 1648 3081 4650 6351 7759
0199 1807 3152 4680 6447 7821
0281 1921 3327 4779 6515 7839
0464 1924 3491 4916 6552 8292
0616 1993 3739 4998 6626 8552
0649 2012 3786 5031 6653 8796
0658 2217 3924 5047 6700 8897
0688 2238 3935 5057 6967 8903
0696 2255 3974 5174 7043 9079
0809 2382 4068 5244 7370 9456
1092 2517 4164 5391 7376 9488
1134 2530 4214 5707 7419 9610
1160 2617 4216 5903 7424 9709
1520 2626 4402 6005 7453 9732
1540 2738 4419 6309 7494 9853
1575 2903 4546 6343 7566
1615 3047 4641 6350 7594

LION SERIES Dr No:3
1st Prize Rs.100000/- 824638
2nd Prize Rs.7000/- 68435
3rd Prize Rs.3500/-
13363 24154 24971 35169 46519
57664 68753 79653 81838 92376
4th Prize Rs.200/-
1146 1555 3251 4573 5006
5373 5480 5513 6924 7352
5th Prize Rs.100/-
0405 3617 4558 4742 5432
5789 6176 7243 7402 9865
6th Prize Rs.50/-
0004 1276 3632 5508 6785 8693
0121 1756 3714 5608 6951 8808
0271 1762 3761 5661 7026 8825
0280 1986 3768 5686 7089 8837
0292 2110 4114 5710 7127 8933
0436 2323 4152 5743 7301 8974
0448 2346 4167 5768 7319 8985
0601 2464 4231 5797 7361 9037
0629 2606 4485 5905 7416 9113
0702 2716 4681 6008 7423 9132
0713 2804 4792 6026 7577 9147
0770 2824 4984 6043 7768 9294
0886 2904 5073 6164 8090 9672
0921 3127 5246 6475 8111 9790
0935 3392 5347 6551 8122 9911
1049 3467 5427 6597 8473
1136 3491 5484 6670 8481

THANGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 779608
2nd Prize Rs.7000/- 48557
3rd Prize Rs.3500/-
04984 06499 23968 40894 51370
55292 63585 76242 93831 98139
4th Prize Rs.200/-
0942 1275 2542 3172 3783
4909 5867 5965 7908 8187
5th Prize Rs.100/-
2067 2896 4468 5205 5322
6401 7537 7553 7926 9571
6th Prize Rs.50/-
0202 1583 3395 4955 6748 8427
0311 1589 3664 5123 6811 8497
0313 1606 3757 5177 7001 8658
0341 1656 3779 5243 7052 8669
0429 1742 3818 5273 7089 9119
0539 1759 3822 5529 7116 9548
0641 1835 3829 5599 7284 9553
0709 1933 3943 5671 7600 9570
0712 2256 4070 5848 7618 9637
0759 2420 4187 5932 7883 9673
0936 2487 4275 6200 7918 9678
0987 2524 4427 6297 7923 9789
1012 2648 4541 6417 7932 9859
1185 3013 4582 6524 8006 9870
1233 3157 4734 6634 8044 9968
1316 3285 4801 6721 8396
1465 3328 4950 6739 8414

NALLANERAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 192261
2nd Prize Rs.7000/- 85201
3rd Prize Rs.3500/-
02916 08679 12906 28979 39311
59026 74647 81394 83511 97015
4th Prize Rs.200/-
1258 2970 5112 5750 7026
7731 8523 8947 9137 9170
5th Prize Rs.100/-
0731 3872 4563 4620 6647
7302 7787 8316 8664 9121
6th Prize Rs.50/-
0332 2190 3695 4974 6781 8423
0536 2242 3717 5018 6804 8485
0614 2311 3741 5307 6836 8613
0628 2344 3940 5333 6863 9082
0675 2413 3946 5427 6887 9151
0710 2529 3977 5653 7037 9163
0754 2590 3984 5694 7172 9245
0802 2749 3998 5762 7239 9316
0951 2930 4091 5804 7580 9464
1033 3147 4127 6016 7700 9529
1223 3252 4239 6071 7750 9550
1227 3280 4432 6158 7758 9709
1291 3281 4447 6223 7794 9856
1315 3306 4684 6230 7925 9892
1491 3307 4807 6368 7998 9965
1848 3500 4851 6534 8062
2061 3665 4922 6566 8208

THE GOVERNMENT OF BODOLAND
Results of 21/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:21/07/24

NAGARAJA SERIES Dr No:3
1st Prize Rs.5000/- N 325146
2nd Prize Rs.1000000/- 396443
3rd Prize Rs.7000/- 97188
4th Prize Rs.3500/-
08707 26749 33229 42136 46669
50262 68139 75280 90088 96483
5th Prize Rs.200/-
0328 0674 1490 2130 2463
4109 4890 4959 7820 7914
6th Prize Rs.100/-
0673 1955 2317 2410 3587
5377 5910 7951 8209 9640
7th Prize Rs.50/-
056 183 228 340 487
574 608 767 895 975
8st Prize Rs.100000/- 325146
9st Prize Rs. 50000/- 25146
10st Prize Rs. 30000/- 5146
11st Prize Rs. 1000/- 146
12st Prize Rs. 100/- 46
13st Prize Rs. 10/- 6

FUTURE SERIES Dr No:3
1st Prize Rs.5000/- F 689788
2nd Prize Rs.1000000/- 537501
3rd Prize Rs.7000/- 47493
4th Prize Rs.3500/-
02142 12642 16026 53021 68182
70308 74312 79492 84902 92639
5th Prize Rs.200/-
0076 0779 1884 1970 2154
2408 3561 5366 6180 6500
6th Prize Rs.100/-
1457 1859 2699 2765 4299
4476 5609 6421 9899 9983
7th Prize Rs.50/-
024 128 241 313 439
599 660 746 887 934
8st Prize Rs.100000/- 689788
9st Prize Rs. 50000/- 89788
10st Prize Rs. 30000/- 9788
11st Prize Rs. 1000/- 788
12st Prize Rs. 100/- 88
13st Prize Rs. 10/- 8

# ద్విచక్రవాహనాలపైకి దూసుకెళ్లిన కారు, ఇరువురు దుర్మరణం



కాకినాడ కల్పనా సెంటర్లో బీభత్సం సృష్టించిన కారు, కారులో లభ్యమైన మద్యం బాటిల్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 21, (ప్రభాతవార్త):** కాకినాడ నగరం నడిబొడ్డున కల్పనా సెంటర్లో శనివారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో కారు బీభత్సం సృష్టించి ద్విచక్ర వాహనాలపై దూసుకు పోవడంతో ప్రయాణం చేస్తున్న ఇరువురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. పేర్రాజుపేటకు చెందిన పీత సతీష్, అవసరాల వీధికి చెందిన బి.లక్ష్మణ్ తీవ్ర గాయాలతో అపస్మారక స్థితిలో చికిత్స పొందుతున్నారు. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆ కారు కేసులో నిందితుడిగా ఉన్న కాకినాడకు చెందిన వల్లా రామ్మోహన్ రెడ్డి మద్యంసేవించి కారు వేగంగా నడుపుతూ ప్రమాదానికి కారకులయ్యారు. అతని పక్కన ప్రయాణిస్తున్న పద్మ అనే మహిళ, రామకృష్ణారెడ్డి అపస్మారక స్థితి నుంచి బయటపడిన తర్వాత పూర్తి వివరాలు బయటకు వస్తాయి. వీరు ఇరువురు ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కారులో మద్యం సీసాలు పోలీసులు గుర్తించారు. డీఎస్పీ హనుమంత రావు నేతృత్వంలో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ఇంధనం ఖర్చు తగ్గించేందుకు నేడు అడ్వాన్స్ టెక్నాలజి రాకెట్ ప్రయోగం

## ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు
## షార్లో మళ్లీ ప్రయోగాల సందడి

**శ్రీహరికోట (తడ), జూలై 21 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఎప్పటికప్పుడు రాకెట్ ప్రయోగాల్లో ఖర్చులు తగ్గించడానికి పరిశోధనలు చేస్తూనే ఉంది. ఇందులో భాగంగా ఇంధనం బరువు తగ్గించి తద్వారా రాకెట్ల తయారీ ఖర్చును తగ్గించడం కోసం అడ్వాన్స్డ్ టెక్నాలజి లాంచ్ వెహికల్ అనే ప్రయోగాత్మక రాకెట్ను సోమవారం ప్రయోగిస్తున్నారు. శ్రీహరికోటలోని సెక్స్ నుంచి ఉదయం 9 గంటలకు ఈ రాకెట్ నింగికి ఎగరనుంది. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ శనివారం నుంచే షార్లో పర్యటిస్తూ రాకెట్ ప్రయోగ సన్నాహాల్లో పాల్గొన్నారు. దేశంలోని వివిధ ఇస్రో కేంద్రాల సీనియర్ శాస్త్రవేత్తలు, షార్ డైరెక్టర్ ఎ.రాజా రాజన్ తదితరులు ఆయన వెంట ఉన్నారు. సోమవారం ఉదయం జరగనున్న రాకెట్ తరహా ప్రయోగాలు ఇంతకుముందు కూడా నిర్వహించి ఉన్నారు. అయితే ఈ ప్రయోగం ఒక ప్రత్యేకమైనదిగా శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. సాధారణంగా రాకెట్లో పంపిస్తున్న హైడ్రోజన్ వాడకం ఉన్నప్పటికీ గాలి నుంచి ఆక్సిజన్ సేకరించి రాకెట్ ప్రయోగంలో ఉపయోగపడేలా ఈ సరికొత్త ప్రయోగాన్ని నిర్వహిస్తున్నారు. ఇందువల్ల ఆక్సిజన్ సిలిండర్ల వంటివి ఏర్పాటు చేసే అవసరం లేని కారణంగా రాకెట్ బరువు తగ్గడంతో పాటు ఖర్చు కూడా తగ్గుతుందని భావిస్తున్నారు. ఇటువంటి ప్రయోగం విజయవంతమైతే ఇస్రోకు ఇది ఒక మైలురాయిగా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. అయితే ఈ రాకెట్ గురించిన పూర్తి వివరాలను ఇస్రో ఇప్పటికీ అధికారికంగా ప్రకటించలేదు. తమ అధికారిక వైబ్సైట్లో కూడా దీని గురించి సమాచారం, ఫొటోలు, బ్రోచర్లు వంటివి పెట్టకపోవడం విశేషం.


జాబిల్లిపై దిగిన చంద్రయాన్-3లోని ల్యాండర్

# ఇస్రో ఆధ్వర్యంలో నేషనల్ సైన్స్ డే

## నేటి నుంచి పలు కార్యక్రమాలు

**శ్రీహరికోట (తడ), జూలై 21 ప్రభాతవార్త:** చంద్రయాన్-3 ఘన విజయం తర్వాత దేశంలో విజయోత్సవాల అనంతరం ఈ ఏడాది నేషనల్ స్పేస్ డేని ఘనంగా నిర్వహిస్తున్నారు. గత ఏడాది ఆగస్టు 23న చంద్రయాన్లోని ల్యాండర్, రోవర్ జాబిల్లిని ముద్దాడిన రోజును ప్రధాని నరేంద్రమోదీ జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రకటించారు. ఈ మేరకు అంతకు నెలరోజుల ముందే దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఇస్రో ఆధ్వర్యంలో కొన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎంపిక చేసిన విశ్వవిద్యాలయాల్లో కూడా శాస్త్రవేత్తలు ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల సందర్భంగా జరుపుతున్న కార్యక్రమాలతో పాటు ఇకముందు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని కూడా ఇస్రో ఘనంగా నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా సోమవారం నుంచి కార్యక్రమాలు ప్రారంభిస్తున్నట్లు ఇస్రో ప్రకటించింది.

# బాబా ప్రేమతత్వ సూక్తులే 140 దేశాలకు విశదీకరించాయి

## హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ శివప్రతాప్ శుక్ల

**శ్రీసత్యసాయిజిల్లా, జూలై 21, ప్రభాతవార్త ప్రతినిధి:** భగవాన్ సత్యసాయి బాబా ఆచరించిచూపిన 'నర సేవయే..నారాయణ సేవ' అనే ప్రేమతత్వ సూక్తులే శ్రీసత్యసాయి మిషన్ను 140 దేశాలకు విశదీకరించాయని హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ శివప్రతాప్ శుక్ల పేర్కొన్నారు. ఆదివారం ఉదయం సాయి సన్నిధిలో గురు పౌర్ణమి వేడుకలలో హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ సతీసమేతంగా సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్నారు. తొలుత గవర్నర్ దివ్యాంగ అనంతరం జరిగిన కార్యక్రమంలో గవర్నర్ శివప్రతాప్ శుక్ల మాటాల్డఉతూ, దేశ వ్యాప్తంగా గురుప్ణామి వేడుకలు ఎంతో పవిత్రంగా జరుపు కుంటున్నారని, సత్యసాయి అనుగ్రహం వల్ల తాను ఇక్కడ జరుగుతున్న వేడుకల్లో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అందరినీ ప్రేమించి అందరికీ సేవ చేయాల్సిన ఆవశ్యకతను బాబా నొక్కి చెప్పారని, ప్రపంచం మొత్తం ఐక్యత కోరుకుంటున్నదన్నారు. విశ్వాసాన్ని పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకతను నొక్కి చెబుతూ గురువు యొక్క పాదపద్మముల వద్ద తనను తాను సమర్పించుకున్నప్పుడే గురువు యొక్క ఆశీర్వాదం అంతర్లీనంగా వస్తుందని, అది మనస్సును తాకినప్పుడు మనిషి తన శరీర అనుభూతిని కోల్పోతాడన్నారు. చాలా కాలం తరువాత తాను ప్రశాంతి నిలయం చేరుకోగల గొప్ప సందర్భం, అవకాశం తనకు కల్పించి నందుకు గవర్నర్ ట్రస్ట్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. అందరికీ సేవ చేస్తూ, అందరినీ విముక్తులను చేస్తూ ఎదగడానికి ఇక్కడికి వచ్చామని, జీవితంలో ఏదిఅవసరమో అది మాత్రమే భగవంతుడి నుండి వెతకాలని, మనకు ఏది ఏయ్యమైన, అవసరమైన వాటిని ఆయన ప్రసాదిస్తాడన్నారు. కావున ప్రతి ఒక్కరూ నైతిక విలువలు తెలుసుకుంటూ బాబా బోధనలు పాటించి సన్మార్గంలో పయనించాలని గవర్నర్ హితవుపలికారు. వచ్చే యేడాది భగవాన్ సత్యసాయి బాబా 100వ జన్మదిన వేడుకలలో భాగంగా శ్రీసత్యసాయి దివ్యాంగ జనసేవ జన్ కార్యక్రమంను తన చేతుల మీదుగా ఈ పవిత్ర వేడుకలలో ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ప్రతినిధులు చక్రవర్తి, నాగానంద్, డా.మోహన్, రత్నాకర్ హీరా, మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.


గురుపౌర్ణమి వేడుకల్లో మాట్లాడుతున్న హిమాచల్ ప్రదేశ్ గరవ్నర్ శివప్రతాప్ శుక్ల
బాబా మహాసమాధి వద్ద ప్రత్యేక ప్రార్థనలు జరుపుతున్న గవర్నర్ దంపతులు

**హిమాచల్ప్రదేశ్ గవర్నర్కు ఘనస్వాగతం, ఘన వీడుకోలు:** ప్రశాంతి నిలయంకు రెండు రోజుల పర్యటన నిమిత్తం పుట్టపర్తి విచ్చేసిన హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ శివప్రతాప్ శక్లకు పలువురు అధికారులు, నాయకులు ఘనంగా స్వాగతం, వీడ్కోలు పలికారు. శనివారం రాత్రి పుట్టపర్తి చేరుకున్న గవర్నర్ దంపతులకు జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్, ఎస్పి వి.రత్న, శ్రీసత్యసాయి సెంట్రల ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర, అడిషనల్ ఎస్పి ఎన్.విష్ణులు ఘనంగాస్వాగతం పలికారు.

అలాగే ఆదివారం మధ్యాహ్నం పుట్టపర్తి ప్రశాంతి నియలంలోని శాంతిభవన్ అతిథిగృహం వద్ద గవర్నర్కు ఎస్పి వి.రత్న, ఎఎస్పి విష్ణు, పుట్టపర్తి ఆర్డిఓ భాగ్యరేఖ, డిఎస్పి వాసుదేవన్, ఏఆర్డిఎస్పి విజయ్కుమార్, కదిరి డిఎస్సి శ్రీలత, శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ప్రతినిధులు, తహశీల్దార్ వేణుగోపాల్, ప్రోటోకాల్ తహశీల్దార్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ

## ఏపీఈపీడీసీఎల్ సీఎండి పృథ్వీతేజ్

**విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త:** వర్షాలు వరదలు ప్రభావంతో దెబ్బతిన్న విద్యుత్ సరఫరా వ్యవస్థను ముద్ధప్రాతిపదికన పునరుద్ధరిస్తున్నామని ఏపీఈపీడీసీఎల్ సీఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఇంధన శాఖ కార్యదర్శి కె విజయానంద్ ఆదేశాలమేరకు ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ త్వరితగతిన పునరుద్ధరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈచర్యల్లో భాగంగా అన్ని సెక్షన్ కార్యాలయాల్లో స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు , అవసరమైన సామాగ్రి సిబ్బందిని అందుబాటులో ఉంచడం ద్వారా పునరుద్ధరణ చర్యలు త్వరితగతిన చేపట్టగలిగామన్నారు. వర్షాల కారణంగా ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని 5సర్కిళ్ళలోని 24 మండలాలు,



140 గ్రామాల్లో 47,999 సర్వీసు కనెక్షన్లకు విదు్యత్ అంతరాయం ఏర్పడగా నెలకొరిగిన విద్యుత్ స్తంబాలను తెగిపడిన విద్యుత్ తీగలను పడిపోయిన ట్రానా స్ఫర్మర్ల స్ట్రక్చర్లను యుద్ధప్రాతి పదికన సరిచేయడం జరిగిందన్నారు. వినియో గదారుల నుంచి టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు కంట్రోల్ రూమ్నెంబర ్లకు వచ్చిన ఫిర్యాదులను కాల్ సెంటర్ సిబ్బంది ఎప్పటికప్పుడు నమోదు చేసుకుని వాటిని క్షేత్రస్థాయి సిబ్బందికి త్వరితగతిన తెలియజేయటం ద్వారా తక్కువ సమయంలో విద్యుత్తును పురరుద్ధరించగలిగామన్నారు. సంస్థ పరిధిలోని 5సర్కిళ్లలో నష్టం సంభవించగా అందులో ప్రధానంగా రాజమండ్రి ఏలూరు, సర్కిళ్లలోనే ఎక్కువనష్టం వాటిల్లిందని తెలిపారు. కుక్కునూరు , వేలేరుపాడు, రాజీవ్ నగరం, మారేడుమిల్లి లోని 33/11కేవి విద్యుత్ సబ్స్టేషన్స్ 4దెబ్బతినగా వాటిని పునరుద్ధరించామన్నారు. సంస్థ పరిధిలోని 5సర్కిళ్లలో ఇప్పటివరకు గుర్తించిన సమాచారం మేరకు 24మండలాలకు 24,140గ్రామాలకు 140, 47,999 సర్వీసు కనెక్షన్లకు 47,99 , 33కెవి ఫీడర్లు 17కి, 17శ్రీకాకుళంలో 1, విజయనగరంలో 5, విశాఖలోని 9, రాజమండ్రిలో 1, ఏలూరులో 1, 11కేవీ ఫీడర్లు 68కి 68, 33కెవి స్తంభాలు 26కి 26, 11కెవి స్తంభాలు 355కి 314, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్లు 137కి 129, వ్యవసాయ కనెక్షన్లు 1837కి 1351 సర్వీసులను అతి తక్కువ సమయంలో పునరుద్ధరించినట్లు వెల్లడించారు. టోల్ఫ్రీ నెం 1912కు కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్లు కార్పొరేట ఆఫీసు 9440816373, శ్రీకాకుళం 9490612633, విజయనగరం 9490 610102 విశాఖపట్నం, 7382299975, రాజమండ్రి 7382299960, ఏలూరు 9440 902926 సంబందిత సెక్షన్ కార్యాలయాలకు తెలియజేసి పరిష్కారం పొందవచ్చని సీఎండీ పృథ్వీతేజ్ వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు.

# తిరుపతి ఐఐటికి 'అమర్రాజా సహకారం'


తిరుపతి ఐఐటిలో భాగస్వామ్య పత్రాలు ఇస్తున్న గల్ల జయదేవ్

**శ్రీకాళహస్తిరూరల్,జూలై 21 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన తిరుపతి ఐఐటి పరిపాలనలో తమ వంతు సహకారం అందిస్తామని అమర్రాజా ప్రకటించింది. ఆదివారం ఏర్పేడులోని తిరుపతి ఐఐటి ఆరవ స్నాతకోత్సవం నిర్వహించారు. ఈ సంబరాలకు డైరెక్టర్ కెయన్ సత్యనారాయణ అధ్యక్షత వహించగా చైర్మెన్ సజ్జాన్ జిందాల్ హాజరయ్యారు. ముఖ్యఅతిధిగా ఇన్ఫోసిస్ పౌండర్ చైర్మెన్ క్రిస్ గోపాలకృష్ణన్ డాకర్ రమాదేవి గొరినేని హాజరయ్యారు. సుమారు 6 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన తిరుపతి ఐఐటికి సొంత భవనాల నిర్మాణానికి నాలుగు సంవత్సరాలు పట్టిందని డైరెక్టర్ సత్యనారాయణ వివరించారు. రెండు సంవత్సరాలుగా ఏర్పేడు వద్ద ఏర్పాటు చేసిన సొంత భవనాల్లో విద్యాబోధన జరుగుతుందని వివరించారు. సకల సదుపాయాలతో నిర్వహిస్తున్న తిరుపతి ఐఐటిని జాతీయస్థాయిలోని విద్యాసంస్థల్లో ఒకటి చేయాలన్నది లక్ష్యంగా వివరించారు. ఇందుకు గాను తాము తమ సిబ్బంది కృషి చేస్తున్నామన్నారు. తిరుపతి ఐఐటిలో అమర్రాజాకు చెందిన డాక్టర్ ఆర్ఎన్ గల్లా చైర్ప్రొఫేసర్ షిప్ను చేయ టానికి ముందుకు రావటం అభినందనీయం అన్నారు.

**అమర్రాజా భాగస్వామ్యం అభినందనీయం:** తిరుపతి ఐఐటిలో అమర్రాజా ఎనర్జీ మరియు మొబిలిటి ప్రముఖ ప్రొవైడర్ సమగ్ర బ్యాటరీ పరిష్కారాలకు సంతకం చేయటం అడ్వాన్స్డ్ ఎనర్జీ స్టోరేజ్ టెక్నాలజీస్లో డాక్టర్ ఆర్ఎన్ గల్లా విజిటింగ్ చైర్ ప్రొఫేసర్షిప్ని స్థాపించటానికి ముందుకు వచ్చారు. ఈ విషయాన్ని ఓ ప్రకటన ద్వారా జయదేవ్ గల్లా ప్రకటించారు. విజిటింగ్ చైర్ ప్రొఫేసర్ షిప్ 2025 నుంచి పదేళ్ళ పాటు కొనసాగుతుందని ప్రకటించారు.

**అత్యుత్తమ విద్యా గౌరవం:** ఐఐటి డైరెక్టర్ ప్రొఫేసర్ కె.ఎన్.సత్యనారాయణ మాట్లాడుతూ ప్రొఫేసర్ షిప్ అనేది ఒక అధ్యాపకుడికి ఒక విద్యాసంస్థ అందించే అత్యున్నత విద్యాగౌరవం గుర్తించబడిన ప్రాంతాల్లో వారి అత్యుత్తమ పనికి గుర్తింపు అన్నారు. ముందుకు వచ్చిన అమర్ రాజాను మనస్ఫూర్తిగా గౌరవిస్తున్నట్లు వివరించారు. చైర్మెన్ సజ్జాన్ జిందాల్ మాట్లాడుతూ తిరుపతి ఐఐటిలో చైర్ ప్రొఫేసర్ షిప్ అమరరాజా ముందుకు రావటం తనకు ఎంతో సంతోషంగా ఉందని అభినందించారు. ఈ ఐఐటిని ప్రపం చస్థాయి గుర్తింపు తీసుకురావటానికి కృషి చేస్తామన్నారు. 2047 నాటికి వీక్షిత్ భారత్లోకి అమర్రాజా సంస్థల సహకారం ఎంతో దోహద పడుతుందని ఇన్ఫోసిస్ చైర్మెన్ క్రిస్ గోపాల కృష్ణన్ అభినందించారు. అమర్రాజా భాగస్వామ్యంపై ఆర్అండ్డికి మద్దతు ఇవ్వాలని, స్వీకరించాలని ప్రోత్సహించారు. అకాడమి శ్రేష్టతను గుర్తించటానికి వేగవంతం చేయటానికి ఎంతో దోహద పడుతుందన్నారు. ఈ.వి.చార్జర్లు,లి-అయాన్ బ్యాటరీ ప్యాక్ అసెంబ్లీ, ఆటోమోటివ్, ఇండస్ట్రీయల్ లూబ్రికెంట్లు, కొత్త కెమిస్ట్రాలు అమర్రాజా సొంతం అన్నారు. అమర్ రాజా ప్రధాన టెలికాం సర్వీస్, ప్రోవైడర్లు, టెలికం పరికరాల తయారిదారులుగా యుపిఎస్కి ప్రధాన సరఫరాదారులుగా ఉన్నారన్నారు.

# జగన్కు దమ్ముంటే అసెంబ్లీకి రావాలి..

## అబద్ధాలతో 'కూటమి' ప్రభుత్వంపై బురద జల్లి, మళ్లీ సిఎం కావాలనే కలలు

## ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తే జగన్ రెడ్డినేకాదు.. ఎవరిపైనైనా కేసులు

## మీడియా సమావేశంలో హోంమంత్రి అనిత



**అమరావతి, జూలై 21, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలు ఛీకొట్టి ఛీత్కరించినా.. వైఎస్సార్సీ నేతలు తీరుమార్చుకోవటం లేదని, వారి అబద్ధాలకు అడ్డూ, అదుపూ లేకుండా పోతోందని హోం మంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు. అధికారం కోల్పోవటంతో జగన్రెడ్డికి ఏం మాట్లాడాలో తెలియటం లేదన్నారు. అసత్యాలు, అబద్ధాలతో 'కూటమి' ప్రభుత్వంపై బురద జల్లి, మళ్లీ సిఎం కావాలనే కలలు కంటున్నారని అన్నారు. ఆ అబద్ధాలను ప్రజలు నమ్మరని మంత్రి అనిత పేర్కొన్నారు. ఆదివారం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంత్రి అనిత మీడి యాతో మాట్లాడారు. ప్రజల చేత ఛీత్కరించబడిన పులివెందుల ఎమ్మెల్యే జగన్రెడ్డి నేడు ప్రజల్లో విషపు బీజాలు నాటటానికి యత్నిస్తున్నారని అన్నారు. ప్రజల్లో భయాన్ని సృష్టించేందుకు కుట్రలు చేస్తున్నారని అన్నారు. వైసిపి పాలనలో పోలీసులను చెప్పుచేతల్లో పెట్టుకుని రాజారారెడ్డి రాజ్యాంగాన్ని నడిపారన్నారు. జగన్రెడ్డి ఉంటే ఇక బ్రతకలేమనే అభిప్రాయంలోకి నాడు ప్రజలు వచ్చారన్నారు. జగన్రెడ్డి అరాచకాన్ని తట్టుకోలేకనే వైసిపికి 11 సీట్లు ఇచ్చి పాతిపెట్టారని అన్నారు. అబద్ధాలు మాట్లాడటం జగన్రెడ్డికి సిగ్గు అన్పిం చటం లేదో? కానీ వింటున్న జనాలు సిగ్గుపడుతున్నారని మంత్రి అనిత వ్యాఖ్యానించారు. ఎందుకు ఓడిపోయారో తెలుసుకోకుండా, శవరాజకీయాలు చేస్తున్నారని అన్నారు. 36 రాజకీయ హత్యలు, 300కు పైగా హత్యాయత్నాలు, 30 ఆత్మహత్యలు, 560కు పైగా ప్రైవేటు ఆస్తుల ధ్వంసం చేశారని 1000 వరకు దాడులు, దౌర్జన్యాలు చేశారని అన్నారు. పరామర్శకు వెళ్లి పచ్చి అబద్ధాలు, అసత్యాలు చెబుతున్నారని అన్నారు. వాటికి సంబంధించిన వివరాలు వెంటనే ఇవ్వాలన్నారు. వివరాలు ఇవ్వకుంటే తప్పుడు ఆరోపణలపై చర్యలు తీసుకుంటామని అన్నారు. నిజంగా రాజకీయ హత్యలు జరిగింది నాలుగు మాత్రమే అని, జరిగిన హత్యలన్ల కూడా ముగ్గురు టిడిపి నాయకులే చనిపోయారన్నారు. క్రైమ్ నెంబర్ 137-24 ప్రకారం జూన్ 4న దుగ్గిరాల పోలీసుస్టేషన్ పరిధిలో హత్య జరిగిందని, చనిపోయిన వ్యక్తి ఖాశీం. టిడిపి నాయకుడన్నారు. చంపిన వ్యక్తి కమలన వైసిపికి చెందిన వ్యక్తి అని తెలిపారు. క్రైమ్ నెంబర్ 92-24 ప్రకారం వెల్దుర్తిలో జూన్ 9న టిడిపి నేత ఎం గిరినాథ్ చౌదరిని వైసిసి నేతలు సుదేపల్లి రమేష్ తదితరుల చంపారన్నారు. పుట్లూరు మాత్రమే వైసిపి నేత ఎరకయ్య చనిపోయాడన్నారు. క్రైమ్ నెంబర్ 148-24 రాయదుర్గం పోలీసుస్టేషన్ పరిధిలో గొల్ల ఆదికేశవులను వైసిపి నేతలు కేశవరెడ్డి తదితరులు హతమార్చారన్నారు. అమరావతిలో ఫోరెన్సిక్ ల్యాబ్ ఉందని దాన్ని జగన్రెడ్డి ఖూనీ చేశారన్నారు. సిసి కెమెరాలు ఫింగర్ ఐడెంటిఫికేషన్ ఏదీ లేన్నారు జగన్కు కాపలాకాయటానికి మాత్రమే పోలీసులను ఉపయోగించుకున్నారని అన్నారు.

**అసెంబ్లీకి వస్తే బంధారం బయటపడుతుందని జగన్ నాటకం:** ఈనెల 22వ తేదీ నుంచి అసెంబ్లీ ఉండటంతో అసెంబ్లీకి వస్తే జగన్ బంధారం బయట పడుతుందని ఢిల్లీలో ధర్నా అంటూ నాటకాలు ఆడుతున్నారని మంత్రి అనిత ఎద్దేవా చేశారు.

# శ్రీకాళహస్తిలో దుర్యోధన దుశ్శాసన వధ

## ఆకట్టుకున్న రంగస్థల కళాకారుల ప్రదర్శనలు

**శ్రీకాళహస్తి, జూలై 21 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరా లయానికి అనుబంధమైన ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం దుర్యోధన, దుశ్శాసన వధ కార్యక్ర మాలు ఆకట్టుకున్నాయి. నేటి తరానికి భారత,భాగవతం, ఇతిహాసాలంటే ఏమిటో తెలియని ఆయోమయ పరిస్థితి చోటు చేసుకుంది. ఈ తరుణంలో ప్రతి ఏటా శ్రీకాళ హస్తీశ్వరాలయం నిర్వహించే ధర్మరాజుల స్వామి తిరునాళ్ళ సందర్భంగా భారతం అంటే ఏమిటి? సారాంశం ఏమిటి? ఎందుకు యుద్ధాలు చేశారనే అంశాన్ని కళ్ళకు కట్టినట్లు వివరించే రంగస్థల నాటక బృందాలతో ప్రదర్శిస్తున్నారు. దాంతో కొంత వరకు అయినా భారతం గురించి యువతకు అవగాహన రావటానికి ఎంతో దోహద పడుతుంది. భారత పఠనంలో ఆదివారం చివరి ఘట్టాలు దుర్యోధన దుశ్శాసన వధ వచ్చింది. ఈ కార్యక్రమాల్ని తిలకించుటకు చుట్టుపక్కల నుంచే కాకుండా ఆదివారం కావటంతో పట్టణానికి చెందిన వేలాదిమంది భక్తులు కదలి వచ్చారు. ఆలయ ఆవరణ లోని ఓ మూల దుర్యోధనుడు, దుశ్శాసనుని మట్టివిగ్రహాల్ని ఏర్పాటుచేశారు. నాడు భారత యుద్ధంలో దుర్యోధ నుడు నీటి మడుగులో దాక్కోటం, ఆతన్ని బయటకు రప్పించుటకు భీముడు ప్రయత్నించటం గదా యుద్ధంలో శ్రీకృష్ణుడు గడ్డిపరకను చీల్చి అటుఇటు వేయటం లాంటి సన్నివేశాల్ని ఎంతో చక్కగా ప్రదర్శించి భక్తుల మన్ననల్ని అందుకున్నారు. కార్యక్రమాల్ని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్వియస్ఎన్ మూర్తి పూజలు ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో లక్ష్మయ్య, ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, మల్లికార్జున్ ప్రసాద్, దుర్గా ప్రసాద్ ఉత్సవాలను పర్యవేక్షించారు, వేదపండితుడు అర్థగిరి పాల్గొన్నారు.


దుర్యోధన దుశ్శాసన వధ దృశ్యం


ఆదివారం జనసేన కార్యాలయంలో పార్టీ క్రియాశీలక సభ్యులకు బీమా చెక్కులు అందజేసిన నాగబాబు

# కార్యకర్తల సంక్షేమమే పవన్ లక్ష్యం: నాగబాబు

## 81 కుటుంబాలకు రూ.4కోట్ల 5లక్షల బీమా చెక్కుల పంపిణీ

**అమరావతి, జూలై 21, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రజల అదృష్టం బాగుండి 'కూటమి' ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని చంద్రబాబునాయుడు వంటి గొప్ప అడ్మినిస్ట్రేటర్ ముఖ్యమంత్రి అయ్యారని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగాబాబు అన్నారు. మానవతావాది అయిన పవన్కళ్యాణ్ డిప్యూటీ సిఎం అయ్యారన్నారు. ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు దాకటముందే వైసిపి నేతలు పనికిమాలిన కామెంట్లు చేస్తున్నారని అన్నారు. 2019లో వైసిపి అధికారంలోకి వచ్చినపుడు మనం 6 నెలల సమయం ఇచ్చామని అన్నారు. అయితే ఇపుడు వారు కనీసం మూడు నెలల సమయం కూడా ఇవ్వకుండా కాట్ల కుక్కల్లా మీద పడుతున్నారని అన్నారు. వాళ్లకు యాంటీ రాబీస్ ఇంజక్షన్ వేసి సైలెంట్గా కూర్చొబెడతామని అన్నారు. వైసిపి హయాంలో అవినీతికి పాల్పడ్డ ఏ ఒక్కరూ కూడా తప్పించుకోలేరన్నారు. ఆదివారం మధ్యాహ్నం ఇక్కడి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలోన క్రియాశీలక సభ్యులకు సంబంధించిన బీమా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో నాగబాబు మాట్లాడారు. సభ్యత్వం ఉన్నవారు ప్రమాదవశాత్తూ మరణిస్తే రూ.5లక్షల బీమా చెల్లిస్తామని అన్నారు. ఇటీవల కాలంలో వేర్వేరు ప్రమాదాల్లో 81 మంది జనసేన క్రియాశీలక సభ్యులు మరణించారని తెలిపారు. వారి కుటుంబాలకు నాగబాబు చేతులమీదుగా రూ.5 లక్షల చొప్పున చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం నాగబాబు మాట్లాడారు. ఎంతోమం దికి పవన్కళ్యాణ్ తనకు చేతనైన సాయం అందించారని తెలిపారు. అందుకే ఈ రోజు ఆయన ఈస్థితిలో ఉన్నారన్నారు. జగన్రరెడ్డి తన జేబు నుంచి పది రూపాయలు తీసి ఇవ్వటం తాను ఇంత వరకు చూడలేదన్నారు. అబద్ధాలు చెప్పటంలో జగన్ డాక్టరేట్ పొందారని నాగబాబు వ్యాఖ్యానించారు.

**ఆపత్కాలంలో అండగా నిలిచే కార్యక్రమం: జనసేన ఎమ్మెల్సీ పి.హరిప్రసాద్**

జనసేన ఎమ్మెల్సీ, పార్టీ అధ్యక్షుని వ్యక్తిగత రాజకీయ కార్యదర్శి పి.హరిప్రసాద్ మాట్లాడుతూ, ఆపత్కాలంలో కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలవాలన్న లక్ష్యంతోనే తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.

# గ్రాండ్ ట్రంక్ మార్గంలో ట్రిప్లింగ్ పనులు

## తిరుపతి-విశాఖపట్నం డబుల్ డెక్కర్ సహా పలు రైళ్ల రద్దు, మరికొన్ని దారి మళ్లింపు

**గుంతకల్లు రైల్వే, జులై 21 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గ్రాండ్ ట్రంక్రైలు మార్గంలో దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్లోని విజయవాడ-గూడూరు సెక్షన్ అప్పికట్ల, నిడుబ్రోలు, చుండూరు స్టేషన్ల మధ్య యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్న మూడవ రైలు మార్గం సాంకేతిక పనుల కారణంగా ఈ మార్గంలో తిరిగే పలు రైలు సర్వీసులను రద్దు చేయడంతోపాటు మరి కొన్ని రైలు సర్వీసులను దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**రద్దు చేసిన రైళ్లు**

ప్రతి, బుధ, శుక్ర, ఆదివారాల్లో తిరుపతి నుంచి విశాఖపట్నంకు బయల్దేరే నెంబర్ 22708న ఈ నెల 28, ప్రతి సోమ వారం, గురు, శనివారాల్లో విశాఖపట్నం నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 22708 డబుల్ డెక్కర్ ట్రై వీక్లీ ఎక్స్ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 29 వరకు రద్దు చేశారు. విజయవాడ నుంచి గూడూఉల మధ్య తిరిగే నెంబర్ 12744 ఎక్స్ప్రెస్ను ఈనెల 30 వరకు, గూడూరు నుంచి విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 12743 విక్రమసింహపురి అమరావతి ఇంటర్ సిటి ఎక్స్ప్రెస్ సర్వీసులను ఈ నెల 31 వరకు రద్దు చేశారు. విజయవాడ-గూడూరు- విజయ వాడల మధ్య తిరిగే నెంబర్ ఈ మధ్య తిరిగే నెంబర్ 07500, 17260, 17259 మెమో ప్రత్యేక రైలు సర్వీసులను రద్దు చేశామన్నారు. అలాగే గూడూరు నుంచి విజయవాడ వెళ్లే నెంబర్07458 ప్రత్యేక మెమో ఎక్స్ప్రెస్ను ఈ నెల 31 వరకు విజయవాడ-ఒంగోలు- విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 07461/07576 ప్రత్యేక మోమో ఎక్స్ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 30 వరకు రద్దు చేశారు.

**దారిమళ్లించిన రైళ్లు**

ఈనెల 22, 29 తేదీల్లో సోమవారాల్లో ఎర్నాకులం నుంచి హౌరా బయ ల్దేరే నెంబర్ 22878 అంత్యోద ఎక్స్ప్రెస్ను రేణిగుంట, ఎర్రగుంట్ల, నంద్యాల, గుంటూరు, క్రిష్ణ కెనాల్ స్టేషన్ల మీదుగా మళ్లించారు. అలాగే ఈ నెల 22, 29 తేదీల్లో సోమవారాల్లో శాంత్రగచ్చి నుంచి తాంబరంకు బయల్దేరే నెంబర్ 22841 అంత్యోదయ ఎక్స్ప్రెస్ను క్రిష్ణ కెనాల్, గుంటూరు నంద్యాల, ఎర్రగుంట్ల, రేణిగుంట, చెన్నై ఎగ్మోర్లో మీదుగా, ఈ నెల 22న సోమవారం హౌరా నుంచి బెంగుళూరు బయల్దేరే నెంబర్ 22863 ఎసి సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ను క్రిష్ణ కెనాల్, గుంటూరు, నంద్యాల, ఎర్రగుంట్ల, రేణిగుంట మీదుగా, ఈనెల 23, 30 తేదీల్లో మంగళ, ఆదివారాల్లో మదురై నుంచి హజరత్ నిజాముద్దీన్కు బయల్దేరే నెంబర్ 12651 తమిళనాడు సంపర్క్ క్రాంతి ఎక్స్ప్రెస్ను చెన్నైఎగ్మోర్, రేణిగుంట, ఎర్రగుంట్ల, నంద్యాల, గుంటూరు, క్రిష్ణ కెనాల్ల మీదుగా మళ్లించారు. మరో ఇరవై రైలు సర్వీసులు నిర్ణీత సమయం కంటే ఆలస్యంగా నడుపుతున్నట్లు (రీ షెడ్యూల్ చేసినట్లు) రైల్వే వర్గాలు తెలిపాయి.

వార్త

మనుషులందరూ వృద్ధులుగా మారతారు, కానీ మంచివారుగా మారడం అరుదు.

-స్వీడెన్ బర్గ్

# ఇజ్రాయెల్‌కు చెంపపెట్టు!

దశాబ్దాలుగా కొనసాగుతున్న ఇజ్రాయిల్ పాలస్తీనా వివాదం, పరస్పర దాడులపై అంతర్జాతీయ న్యాయస్థానం స్పందించింది. 57 ఏళ్లనుంచి ఇజ్రాయిల్ ఆక్రమించిన భూభాగాల్లో పాలస్తీనాపై ఇజ్రాయిల్ పాలనను తీవ్రస్థాయిలో తప్పుపట్టింది. నవాఫ్ సలామ్ అధ్యక్షతన ఉన్న15మంది అంతర్జాతీయ న్యాయస్థానం జడ్జిలు సలహాపూర్వకమైన అభిప్రాయం వ్యక్తం చేయడం ఇప్పుడు ప్రపంచదేశాలను కూడా ఆలోచింప చేస్తోంది. ఎట్టిపరిస్థితుల్లోను పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తించేదిలేదని స్పష్టంచేస్తున్న ఇజ్రాయిల్‌కు ఈ తీర్పు ఒకవిధంగా చెంపపెట్టులాంటిదే అయినా కూడా తాము ఐసిజెపరిధిలోకి రామంటూ రష్యాలాగే మొండి వాదన లేవదీసింది. అంతర్జాతీయ న్యాయస్థానం అభిప్రాయంతో పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తించేదిశగా అంతర్జాతీయ అభిప్రాయం బలంగా సాధించే అవకాశాలు పాలస్తీనా వాసులకు లభించింది. వెస్ట్‌బ్యాంక్, తూర్పు జెరూసలెంలో ఆక్రమణదారుగా ఇజ్రాయిల్ అనుసరించే అనేక విధానాలను అంతర్జాతీయ న్యాయమూర్తులు తాజా ఆదేశాల్లో ప్రస్తావనకు తెచ్చారు. ఆ ప్రాంతాల్లో సహజ వనరులు ఉపయోగించుకోవడం అక్కడి భూభాగాలను తమదేశంలో కలిపేసుకోవడం శాశ్వత నియంత్రణలో ఉంచుకోవడం, పాలస్తీనావాసులపై వివక్ష చూపించడం వంటి చర్యలు స్పష్టంగా కనిపిస్తున్నాయని న్యాయమూర్తులు ఏకగ్రీవ అభిప్రాయంతో తప్పుపట్టారు. ఈచర్యలన్నీ కూడా అంతర్జాతీయ చట్టాలను ఉల్లంగించడమేనని అన్నారు. బలవంతంగా ఆక్రమించుకున్న ప్రాంతాలపై ఇజ్రాయిల్‌కు సార్వభౌమాధికారం ఎందుకుంటుందని ప్రశ్నించారు. పాలస్తీనా ప్రజల స్వయం నిర్ణయాధికార హక్కులు అణిచివేస్తున్నట్లు న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు. ఇక పాలస్తీనా ఆక్రమిత భూభాగాల్లో ఇజ్రాయిల్ ఉనికిని మరింత పెంచేందుకు వీలుగా ఇతర అగ్రదేశాలు ఎలాంటి సాయం చేయకూడదని అన్నారు. ఈఒప్పంద విధానం అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించిందని అక్కడ సెటిల్‌మెంట్ల నిర్మాణాన్ని తక్షణం నిలిపివేయాలని, ఇప్పటికే నిర్మించిన వాటిని తొలగించాలని హేగ్‌లోని అంతర్జాతీయ కోర్టు ఆదేశించింది. ఆక్రమణదారుగా తన హోదాను ఇజ్రాయిల్ దుర్వినియోగం చేసిందని, ఇలాంటి చర్యలవల్ల ఆక్రమిత పాలస్తీనా భూభాగాల్లో ఇజ్రాయిల్ ఉనికి చట్టవిరుద్ధం అయిందని అన్నారు. ఇలా తీవ్రస్థాయిలో అంతర్జాతీయ న్యాయస్థానం అక్షింతలువేసినా ఇజ్రాయిల్ ప్రధాని వైఖరిలో సుతరాము మార్పురాకపోవడంవిచిత్రం. యూదులను వారి సొంత భూభాగాల్లో ఆక్రమణదారులుగా ఎలా గుర్తిస్తారన్నారు. ఐసిజెలో వెలువడిన తప్పుడు నిర్ణయాలు వాస్తవాలను మార్చలేవని ఎదురుదాడికి దిగారు. అసలు అంతర్జాతీయ కోర్టులో తన వాదనలు వినిపించేందుకు తన న్యాయవాదుల బృందాన్ని కూడా ఇజ్రాయిల్ పంపించలేదు. లిఖితపూర్వక వాదనలు మాత్రమే ఇచ్చింది. పైగా ఐసిజెకు సమర్పించిన నివేదికలు ఇజ్రాయిల్ భద్రతకు ముప్పుగా ఉన్నాయని, పక్షపాతంతో ఉన్నాయంటూ కొత్త వాదనలు లిఖితపూర్వకంగా ఇచ్చారు. వాస్తవానికి ఐక్యరాజ్యసమితి అసెంబ్లీ 2022లోనే అంతర్జాతీయకోర్టు తన సలహాపూర్వక అభి ప్రాయం చెప్పాలని కోరింది. ఇజ్రాయిల్ ఆక్రమిత పాలస్తీనా ప్రాదేశిక ప్రాంతంలో న్యాయపరమైన సమస్యలు, విధి విధానాలు, కార్యాచరణలపై స్పందించాలని కోరడంతో హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానం ఈతీర్పును ప్రకటించింది. న్యాయమూర్తులు తమ తీర్పులో పాలస్తీనాప్రాంతాల్లో ఇజ్రాయిల్ తిష్టవేసుకోవడం అక్రమమని వెంటనే ఆక్రమిత ప్రాంతం నుంచి వైదొలగాల్సి ఉందేనని రూలింగ్ ఇచ్చింది. గడచిన ఫిబ్రవరిలోనే అంతర్జాతీయ కోర్టు ఐక్యరాజ్యసమితి పరిధిలోని దేశాల విజ్ఞప్తిమేరకు విచారణ ప్రారంభించింది. సమితి సభ్యదేశాలు కూడా ఇజ్రాయిల్ పాలస్తీనా వివాదానికి ముగింపు ఇవ్వాలని కోరడంతో విచారణను కోర్టు వేగవంతం చేసింది. 57 ఏళ్లుగా సాగుతున్న ఈ ఆక్రమణ వివాదం ఇలాగే కొనసాగితే మధ్యప్రాచ్యదేశాల సుస్థిరతకు ముప్పు ఏర్పడుతుందని సమితి నిపుణులుసైతం హెచ్చరించారు. ఇజ్రాయిల్‌కు మద్దతుగా ఉన్న అమెరికా ఇతరమిత్రదేశాలు న్యాయబద్ధంగా అక్కడినుంచి ఉపసంహరించుకునేందుకు సుతరాము ఇష్టపడటంలేదు. ఇజ్రాయిల్ దాడులను అడ్డుకునేందుకే 1964లో పాలస్తీనా విమోచన గ్రూపులు ఒక సమాఖ్యగా ఏర్పడ్డారు. పాలస్తీనా విమోచన సంస్థగా ఏర్పాటు కావడం ఆనాడు యాసర్ ఆరాఫత్‌ను తమ నేతగా ఎంచుకోవడం జరిగింది. పీఎల్వోగా పిలిచే ఈ సంస్థ ఆధ్వర్యంలోనే ఇజ్రాయిల్, పాలస్తీనాల మధ్య దాడులు మరింత ముమ్మరం అయ్యాయి. 1993లోఫ్రాన్స్‌లోని ఓస్లోలో శాంతి చర్చలుజరిగినా ఒక కొలిక్కిరాలేదు. ఇజ్రాయిల్ పాలస్తీనా ప్రత్యేక దేశంగా అంగీకరించేదిలేదని స్పష్టంచేయడంతో అప్పటినుంచి ఉగ్రవాదం రూపంలో దాడులు పరస్పరం జరుగుతూనే ఉన్నాయి. తాజాగా వెస్ట్ బ్యాంక్, గాజాస్ట్రిప్ ప్రాంతాల్లో జరుగుతున్న ఇజ్రాయిల్ దాడుల్లో వేలాదిగా పౌరులు మరణించారు. అంతకు ముందు పాలస్తీనాకు మద్దతుగా హమాస్ నిర్వహించిన దాడుల్లో తమ ఇజ్రాయిల్ ప్రజలు 1200 మందికిపైగా మరణించారని, తమ సార్వభౌమత్వంపై దాడిని ఎంత మాత్రం అంగీకరించేదిలేదంటూ ఇజ్రాయిల్ పాలస్తీనాపై ముప్పేటదాడిని కొనసాగిస్తోంది. ఐక్యరాజ్య సమితీ కూడా ఇప్పటికీ ఈ దాడిపై స్పష్టమైన ప్రకటన చేయలేదు. సరికదా దౌత్యపరమైన చర్చలు కూడా చేయకపోవడంతో పాలస్తీనావాసుల్లో సమితిపట్ల విశ్వాసం సన్నగిల్లు తోంది. ఇంతజరుగుతున్నా కాల్పుల విరమణకు ఇజ్రాయిల్ ససేమిరా అనడం నిర్లక్ష్యవైఖరిని స్పష్టంచేస్తోంది. ఇప్పు డు అంతర్జాతీయ న్యాయస్థానం వెలువరించిన తీర్పుతో అయినా నైతిక బాధ్యతగా ఆక్రమిత పాలస్తీనాను ఖాళీ చేయాల్సిన అవసరం ఇజ్రాయిల్‌కు గుర్తు చేస్తోంది. అయినా కూడా ఇజ్రాయిల్ సానుకూలంగా స్పందిస్తుందని ఎంతమాత్రం భావించలేం.

బలహీనతకి పరిష్కారం దాని గురించి చింతించడం కాదు, బలం పెంచుకోవడం గురించి ఆలోచించడం.



జార్జి ఎలియట్

సమస్యలను చేపట్టేవారి శక్తి సామర్థ్యాలపై వాటి పరిష్కారం ఆధారపడి ఉంటుంది.



స్వామి వివేకానంద

# విద్యకు ఆరుశాతం నిధులు కేటాయించాలి!

*సాధారణంగా కేంద్ర బడ్జెట్ ఫిబ్రవరి ఒకటో తేదీ ప్రవేశపెడతారు. సార్వత్రిక ఎన్నికల వల్ల ఫిబ్రవరిలోమధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగింది. నూతనంగా కొలువు తీరిన కేంద్రప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్‌ను ఈ నెల 23న పార్లమెంటులో ప్రవేశపెట్టనుంది. దేశంలోని బడుగు బలహీన వర్గాలకి నాణ్యమైన విద్యను అందించే బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. ఇప్పటికైనా పాలకులు రాబోయే బడ్జెట్‌లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి ప్రజలకు నాణ్యమైన విద్యను అందిస్తారని, ప్రపంచస్థాయి విద్యను అందుకోవడం కోసం భారతీయ విద్యార్థులు పాశ్చాత్య దేశాలకు వలస వెళ్లడాన్ని నియంత్రిస్తారని ఆశిద్దాం.*

పాకాల శంకర్‌గౌడ్

సమాజాన్ని చీకట్లోంచి వెలుగులోకి తీసుకువెళ్లే ఉద్యమమే విద్య. ఈ క్రాంతి ఉద్యమం నిరంతరం చైతన్య శీలంగా నిర్వహించాల్సిన బాధ్యత పాలకులు, పౌరసమాజంపై ఉంది. 21వ శతాబ్దంలో భారతీయ యువత ప్రపంచంతో పోటీపడాలని వారికి నాణ్యమైన విద్యను అందించాలని, వారిలో సృజనాత్మకతను పెంచాలని భారతప్రభుత్వం 29 జులై 2020 రోజున నూతన జాతీయ విద్యా విధానం ఎన్‌పి2020ను తీసుకొచ్చింది. నూతన జాతీయ విద్యావిధానం ప్రకారం భారతదేశ జిడిపిలో విద్యారంగానికి కనీసం ఆరుశాతం నిధులను కేటాయించాలి. గత ఆర్థిక సంవత్సరంలో భారత ప్రభుత్వం బడ్జెట్లో కేవలం 2.9 శాతం నిధులు (1,12,899 కోట్లు)మాత్రమే కేటాయించింది. ప్రపంచంలో నాణ్యమైన విద్యను అందించే దేశాలు వాటి బడ్జెట్లో ఆరుశాతంకన్నా ఎక్కువ నిధులనే కేటాయిస్తున్నాయి. ఉదాహరణకి నార్వే, చిలీ దేశాల్లో 6.6 శాతం, ఇజ్రాయిల్, న్యూజిలాండ్‌లు 6.2 శాతం, ఇంగ్లాండ్ 6.1శాతం, అమెరికా ఆరు శాతం నిధులు కేటాయించి నాణ్యమైన విద్యను అందిస్తున్నాయి. స్వతంత్ర భారతంలో ఇప్పటివరకు విద్యారంగానికి ఆరుశాతంపైగా నిధులు కేటాయింపు ఎప్పుడూ జరగలేదు. ఇది పాలకుల చిత్తశుద్ధికి నిదర్శనం. 1964లో కొఠారి కమిషన్ ప్రతిపాదన ప్రకారం దేశ జిడిపిలో విద్యారంగానికి కనీసం ఆరుశాతం బడ్జెట్ కేటాయింపులు చేయాలని సూచించాలి. 1986 జాతీయ విద్యావిధానం కూడా కొఠారి కమిషన్ చేసిన ప్రతిపాదనను అంగీకరించింది. ఈ ప్రతిపాదన ఇప్పటికీ అమలు కాలేదు. 26.5 కోట్ల మంది విద్యార్థులు, 14.9 లక్షల పాఠశాలలు, 95 లక్షల మంది ఉపాధ్యాయులతో భారతీయ విద్యావ్యవస్థ ప్రపంచంలోనే అతిపెద్ద విద్యావ్యవస్థగా గుర్తింపు పొందింది. అతిపెద్ద ప్రజాస్వామిక దేశం అతిపెద్ద విద్యావ్యవస్థలో ఉన్న మనం విద్యారంగంలో అనేక విద్యాసంస్కరణలు తీసుకొచ్చినప్పటికీ ప్రజలకు పూర్తిస్థాయిలో నాణ్యమైన విద్య అందించడంలో సఫలీకృతం కాలేకపోయాం. నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనైజేషన్ ప్రకారం భారతదేశంలోనాణ్యమైన విద్య అందించకపోవడానికి ప్రధాన కారణాలుగా విద్యారంగానికి సరైన బడ్జెట్ కేటాయింపులు లేకపోవడం. దేశంలో 33 శాతం టీచర్లు అర్హత కలిగిన వారు అందుబాటులో లేకపోవ డం, ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు టీచర్లు అందిపుచ్చుకోకపోవడం, మారుతున్న సమాజ అవసరాలకు అనుగుణంగా ఆధునిక ప్రపంచంలో విద్యార్థులు రాణించేలా వారిలో సృజనాత్మకతను పెంచేలా కరికులం లేకపోవడం. దేశంలోని మెజారిటీ బడుల్లో మౌలిక సౌకర్యాలు కల్పించకపోవడం



ప్రధానంగా మంచినీరు, పారిశుధ్య నిర్వహణ, విద్యుదీకరణ తరగతి గదులు చాలినంత అందుబాటులో లేకపోవడం. పై సమస్యలన్నింటికీ మూల కారణం బడ్జెట్లో విద్యారంగానికి నిధులు అధికంగా కేటాయించకపోవడం. ప్రజల జీవన ప్రమాణాలు వారి సామాజిక ఆర్థిక స్థితిగతులు వారికి అందించే విద్యపై మాత్రమే ఆధారపడి ఉంటాయి. ప్రపంచాన్ని మార్చే శక్తివంతమైన ఆయుధం విద్య మాత్రమే అనినెల్సన్ మెండేలా చెప్పినమాటలు నేటిపాలకులు గమనంలో ఉంచుకోవాల్సిన అవసరం ఉంది. అసర్ రిపోర్ట్ -2023ప్రకారం భారతదేశంలోని 26 రాష్ట్రాల్లో 28 జిల్లాల్లో 34,745 మంది 14-18 వయసు గల వారిని సర్వే చేస్తే వారిలో 42.7శాతం ఇంగ్లీష్‌లో కనీసం రెండు వాక్యాలు కూడా చదువలేకపోతున్నారు. రెండవ తరగతి పాఠ్యపుస్తకాలు వారి ప్రాంతీయభాషల్లో చదవడం లేదు. కేవలం 43శాతం మాత్రమే చతుర్విధ ప్రక్రియలు చేయగలుగుతున్నారు. ఈ రిపోర్టు ఆధారంగా విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలు లోపించాయని మనకు స్పష్టంగా తెలుస్తుంది. 86.8 శాతం విద్యార్థులు మాత్రమే ఏదోఒక కాలేజీలో కానీ స్కూల్లో కానీ చదువుతున్నారు. మిగతావారు చదువుకోవడం లేదు. ప్రఖ్యాత అమెరికా సంస్థ బిఎవి గ్రూప్ వార్టన్ స్కూల్ ఆఫ్ యూనివర్సిటీ తయారు చేసిన వార్షిక నివేదిక ప్రకారం నాణ్యమైన విద్యను అందించడంలో అమెరికా, ఇంగ్లాండ్ మొదటిరెండు స్థానాల్లో ఉండగా భారతదేశం 32వ స్థానంలో ఉంది. ఈ సర్వేను 78 దేశాల్లో వేలమంది ప్రజలతో ఈ సంస్థ నిర్వహించడం విశేషం. భారత ప్రభుత్వం పార్లమెంట్లో అధికారికంగా తెలిపిన వివరాల ప్రకారం భారతదేశం నుండిఉన్నత చదువులకు వివిధ దేశాలకు వెళ్తున్న విద్యార్థులు ప్రతి సంవత్సరం పెరుగుతున్నారు. గతంతో పోలిస్తే 2023వ సంవత్సరంలో 68శాతం పెరుగుదలతో 750365 మందివిద్యార్థులు ఉన్నత చదువుల కోసం వేరే దేశాలకు తరలివెళ్లారు. ఒక సర్వే ప్రకారం ఇది ఇలాగే కొనసాగితే 2024 సంవత్సరంలో భారతదేశంనుండి 18 లక్షల విద్యార్థులు ఉన్నత విద్యాభ్యాసం కోసం వేరే దేశాలకు వెళ్లే అవకాశం ఉంది. దేశంలో ప్రపంచస్థాయి నాణ్యమైన విద్య అందుబాటులో లేకపోవడంతో ఈ విధంగా విద్యార్థులు వేరే దేశాలకు వెళ్తున్నారు. సాధారణంగా కేంద్ర బడ్జెట్ ఫిబ్రవరి ఒకటో తేదీ ప్రవేశపెడతారు. సార్వత్రిక ఎన్నికల వల్ల ఫిబ్రవరిలోమధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగింది. నూతనంగా కొలువు తీరిన కేంద్రప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్‌ను ఈ నెల 23న పార్లమెంటులో ప్రవేశపెట్టనుంది. దేశంలోని బడుగు బలహీన వర్గాలకి నాణ్యమైన విద్యను అందించే బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. ఇప్పటికైనా పాలకులు రాబోయే బడ్జెట్‌లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి ప్రజలకు నాణ్యమైన విద్యను అందిస్తారని, ప్రపంచస్థాయి విద్యను అందుకోవడం కోసం భారతీయ విద్యార్థులు పాశ్చాత్య దేశాలకు వలస వెళ్లడాన్ని నియంత్రిస్తారని ఆశిద్దాం. •

# రోజురోజుకు పెరుగుతున్న మంచినీటి వ్యాపారం



మోటె చిరంజీవి

ఒకప్పుడు ఊళ్లో ఉన్నటువంటి ప్రజలంతా మంచినీళ్ల బాయి కాడికివెళ్లి, బాయి నీళ్లు తాగే వాళ్లు. తర్వాత నల్ల నీళ్లు తాగడం ఆరంభించారు. తరువాత మినరల్ వాట ర్‌కి అలవాటుపడ్డారు. ఇప్పటికీ కొన్నిచోట్ల నల్ల ద్వారా వచ్చే నీటినే పట్టుకొని మంచినీటిగా తాగుతున్నారు ప్రజలు. చాలా వరకు గ్రామాలలో మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకుని వాటి ద్వారా మినరల్ వాటర్‌ను తాగుతున్నారు. అంతలా మినరల్ వాటర్‌కు అలవాటుపడ్డారు. క్యాన్ల ద్వారా తీసుకుపోయే వాటర్ పోయి, వాటర్ బాటిల్స్ ద్వారా నీటిని తాగుతున్నారు. ఈ బాటిల్స్ కూడా 200 ఎంఎల్, 500 ఎంఎల్, 1 లీటర్, 2లీటర్లు, ఇరవై లీటర్లుగా అందు బాటులో ఉన్నాయి. ఆయా కంపెనీలను బట్టి మినరల్ వాటర్ లీటర్‌కు రూ.20 నుండి రూ.1500 వరకు ప్రజలు కొనుక్కొని తాగుతున్నారు. నీటి వ్యాపారం కాసుల వర్షం కురిపిస్తుంది. విచ్చలవిడిగా ఆర్‌ఓ ప్లాంట్లు ఏర్పాటు చేసి నీటి శుద్ధి పేరుతో సాధారణ నీటిని నింపి ప్రజల గొంతును తడుపుతున్నారు. నిబంధనలకు నీళ్లు వదిలి ప్రమాణాలకు పాతరేస్తున్నారు. అత్యధిక శాతం కుటుంబాలు మినరల్ వాటర్ తాగడానికి అలవాటుపడడం వ్యాపారులకు వరంగా మారింది. గ్రామస్థాయి నుండి పట్టణస్థాయి వరకు ప్రతి ఒక్కరూ మినరల్ వాటర్‌నే తాగుతున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సుమారు వెయ్యి నుంచి రెండువేల లీటర్ల సామర్థ్యం కలిగిన ఆర్‌ఓ ప్లాంట్లు గ్రామీణ స్థాయిలో తక్కువగాను, పట్టణ స్థాయిలలో ఎక్కువగాను ఉన్నాయి. నీటి శుద్ధి పేరుతో గ్రామస్థాయిలో అయితే రూ.10మించకుండా, పట్టణాల్లో అయితే లీటర్‌కు రూ.15 చొప్పున సరఫరా చేయగా వేసవిలో రూ.20కి పెంచి విక్రయించారు. పట్టణ ప్రాంతాల్లో ప్రతి వార్డుకు, ప్రతి డివిజన్‌కు పదుల సంఖ్యలో ఆర్వోప్లాంట్‌లు పుట్టుకొచ్చి నీటి వ్యాపారం జరుపుతున్నారు. చాలా చోట్ల అనుమతి లేకుండానే నీటిని విక్రయిస్తున్నారు. నీటి శుద్ధి పేరిట వ్యాపారం చేస్తున్నటువంటి వారిపైఅధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి. ఆర్వో (రివర్స్ అస్మసిస్) ప్లాంట్ల నిర్వాహకులు నిబంధనలు పాటించకుండా శుద్ధ నీటి పేరుతో మోసం చేస్తున్నారు. మైక్రో బయాలజీ, కెమిస్ట్రీ అర్హత కలిగిన వారిని టెక్నీ



షియన్‌గా నియమించాలి. పిహెచ్ (పొటెన్షియల్ ఆఫ్ హైడ్రోజన్) స్థాయి పది కంటే తగ్గకుండా చూడడంతోపాటు కాల్షియం, మెగ్నీషియం ఎంత మోతాదులో ఉందో గమనించాలి. శుద్ధి చేసిన నీటిలో టిడిఎస్ (టోటల్ డిజాల్వ్ సాలిడ్స్) స్థాయి గరిష్టంగా లీటర్‌కు 500 మిల్లీ గ్రాముల లోపు ఉండాలి. టిడిఎస్ సమతుల్యత పాటించకుండా నిర్దేశిత స్థాయిలో నీటి శుద్ధి చేయకుండానే నీటిని అమ్ముతున్నారు. తాగునీటిలో టిడిఎస్‌లో లెడ్, ఫ్లోరిన్, నైట్రేట్, క్లోరైడ్ వంటివి స్థాయి ఎక్కువగా ఉంటే దీర్ఘకాలంలో కాలేయం, జీర్ణకోశ, నరాల సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. గత 70 సంవత్సరాల్లో ప్రపంచ జనాభా మూడు రెట్లు పెరగగా నీటి వాడకం ఆరు రెట్లు పెరిగింది. ప్రైవేట్ కంపెనీలు అత్యధిక లాభాలకు నీటిని అమ్మడం అంటే అది మానవ జీవనానికి ఇబ్బందే. 75 శాతం వరకు నీటి వ్యాపారం కొన్ని యూరోపియన్ దేశాలు, అమెరికా బహుళజాతి కంపెనీల అదుపులో ఉంది. ఈ కంపెనీలు వివిధ దేశాల ప్రభుత్వాలపై నీటిని, నీటి నిర్వహణను ప్రైవేట్‌పరం చేయాలని ఒత్తిడి తీసుకువచ్చి విజయం సాధించాయి. 2002లో భారత ప్రభుత్వం జాతీయ జలవిధానాన్ని అమల్లోకి తెచ్చింది. జల విధానం రాకముందే భారతదేశంలో 1990లో జల వనరుల ప్రైవేటీకరణ ప్రారంభమైంది. ఇదే సంవత్సరం పార్లే కంపెనీ మనదేశంలో బిస్లరీ పేరుతో వాటర్‌బాటిల్స్‌ను ప్రవేశపెట్టింది. ప్రస్తుతం మనదేశంలో సుమారు 3000 వరకు అనుమతి పొందిన, 12వేల వరకు అనుమతిపొందనివాటర్ బాటిల్ కంపెనీలు ఉన్నాయని అంచనాఉంది. ఇవేకాకపెప్సీ, కోకోకోల వంటి బహుళజాతి కంపెనీలు వివిధ బ్రాండ్ల పేరుతో నీటి వ్యాపారం చేస్తున్నారు. ఇవేకాక బేయిలీ, హిమాలయన్ మినరల్ వాటర్, మాణిక్చంద్ ఆక్సిరేస్ మినరల్ వాటర్, టాటా ప్లస్, రైలు నీర్‌లు భారతదేశంలో అతిపెద్ద వాటర్ కంపెనీలు. 2022 సంవత్సరంలో రూ. 43,663 కోట్ల నీటి వ్యాపారం జరగగా, 2024 నాటికి రూ.50 వేల కోట్లకుపైగా నీటివ్యాపారం జరుగుతుందని అంచనా. ప్రకృతి సహజమైన నీరు సకల ప్రాణులకు ఏ విధంగా లభిస్తుందో, వాటర్ ప్లాంట్ ద్వారా కూడా సహజసిద్ధమైన వాటర్ మాదిరిగా లభించేలా ఆర్వోప్లాంట్లపైన అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలి. వాటర్ ప్లాంట్ ద్వారా తాగు నీటిని అధిక రేట్లకుసరఫరా చేస్తున్నటువంటి వారిపై ఫిర్యాదు చేస్తేతగిన చర్యలు తీసుకున్నప్పుడే శుద్ధమైన నీటిని ప్రజలకు అందించగలుగుతాం. పాలకులు కూడా గ్రామ, పట్టణ ప్రాంతాలలో తాగునీటి సమస్యను అధిగమించడానికి ఉచితంగా మంచినీటిని సరఫరా చేసేందు కు ఉచితంగా సరఫరా చేసే మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలి. నల్లాలద్వారా విడుదల చేసేటటువంటి నీటిని శుద్ధిచేసి ప్రతి ఇంటికి సరఫరా చేయాలి. అధికంగా మొక్కలు పెంచుతూ, పర్యావరణాన్ని కాపాడుకున్నప్పుడు మాత్రమే నీటికాలుష్యం తగ్గి, శుద్ధమైన నీరు ప్రజలకు అందుతుంది. •

# 'సెల్' చెరలో బాల్యం బందీ!

డాక్టర్ కొల్లు శ్రీనివాస్

సెల్‌ఫోన్‌ల ఆగమనం ప్రపంచవ్యాప్తంగా కమ్యూనికేషన్ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. ఈ మార్పుకు భారతదేశమేమీ మినహాయింపు కాదు. సెల్‌ఫోన్‌లు అనేకప్రయోజనాలను అందిస్తున్నప్పటికీ, బాల్యంపై వాటి ప్రభావం తల్లిదండ్రులు, విద్యావేత్తలు, విధాన రూపకర్తలలో ఆందోళనకు గురిచేస్తోంది. మొబైల్ ఫోన్‌లకు సంబంధించిన అతిపెద్ద మార్కెట్‌లలో భారతదేశం ముందు వరుసలో ఉంది. దీనికిగల కారణం దేశంలో నానాటికీ పెరుగుతున్న యువజనాభా, వారి అవసరాల కోసం డిజిటల్ టెక్నాలజీని ఎక్కువగా స్వీకరించడం. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రకారం, దేశంలో 2023 నాటికి 1.2 బిలియన్లకు పైగా మొబైల్ వినియోగదారులున్నారు. ఇందులో ముఖ్యంగా యువవినియోగదారులు అధిక సంఖ్యలున్నారు. ఇంటర్నెట్, మొబైల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా 2022 సర్వేలో భారతదేశంలోని ఇంటర్నెట్ వినియోగదారులలో 40శాతం మంది 12నుండి 29సంవత్సరాల మధ్య వయస్సుగలవారని వెల్లడైంది. ఇది పిల్లలు, యుక్తవయసులలో మొబైల్ ఫోన్‌ల అధిక వ్యాప్తిని నొక్కి చెబుతుంది. నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ 2023 సర్వే ప్రకారం పద్దెనిమిది సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నపాఠశాల పిల్లల్లో 42.9 శాతం మంది సోషల్ మీడియా ఖాతాలను కలిగి ఉన్నారు. 79శాతం మంది తమ మొబైల్‌లలో రోజుకు కనీసం రెండు గంటలు గడుపుతున్నారు. అదనంగా ఈ పిల్లల్లో 62.6శాతం మంది తమ తల్లిదండ్రులు మొబైల్ ఫోన్‌లను ఉపయోగిస్తుండగా 30.2 శాతం మంది తమ సొంత ఇంటర్నెట్ ఆధారిత మొబైల్ ఫోన్‌లను ఉపయోగిస్తున్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, స్నాప్‌చాట్ వంటి ప్లాట్‌ఫారమ్‌లలో చాటింగ్ చేయడానికి 52.9శాతం మంది పిల్లలు స్మార్ట్‌ఫోన్ ఫీచర్లను ఉపయోగిస్తున్నారని సర్వే కనుగొంది. సెల్‌ఫోన్ల వినియోగం అనేది ముఖ్యంగా విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ప్రత్యేకించి గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాలలో ఈ మార్పు స్పష్టంగా కనిపిస్తుంది. మొబైల్ ఫోన్‌లలోని వివిధ అప్లికేషన్లు, ప్లాట్‌ఫారమ్‌లు విద్యావనరుల అందుబాటును సులభతరం చేశాయి. అలాగే పట్టణ గ్రామీణ విద్య మధ్య అంతరాన్ని చెప్పుకోదగ్గ స్థాయిలో తగ్గించాయి. మరీ ముఖ్యంగా కొవిడ్ సమయంలో దేశంలోని అన్ని పాఠశాలలు, శిక్షణా కేంద్రాలు ఆన్‌లైన్ బోధనకు మారినందుకు ప్రతి ఒక్కరి చేతిలో మొబైల్ ఫోన్ అనేది అనివార్యం అయింది. యునిసెఫ్ 2021లో జరిపిన ఒక అధ్యయనం ప్రకారం భారతదేశంలో 67శాతం మంది పాఠశాల వయస్సు పిల్లలు లాక్‌డౌన్ సమయంలో రిమోట్ లెర్నింగ్ కోసం మొబైల్ పరికరాలను ఉపయోగించారు. ఇక విద్యాపరమైన ప్రయోజనాలు ఉన్నప్పటికీ అధిక సెల్‌ఫోన్ వాడకం పిల్లల్లో అనేక మానసిక, ప్రవర్తనా సంబంధిత సమస్యలను లేవనెత్తింది.



నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరో సైన్సెస్ 2020లో నిర్వహించిన ఒక అధ్యయనంలో ఎనిమిది నుండి 16సంవత్సరాల వయస్సుగల పిల్లల్లో 23 శాతం మంది వ్యసనం, ఆందోళన, నిరాశ లక్షణాలతో ప్రదర్శించినట్లు కనుగొన్నారు. సోషల్ మీడియా గేమింగ్ యాప్‌లకు వ్యసనపరులు కావడం ఈ మానసిక ఆరోగ్య సవాళ్లకు కారణం అవుతుంది. అలాగే ఎక్కువ సమయం సెల్‌ఫోన్‌తో గడపడంవల్ల పిల్లల మానసిక ఆరోగ్యంతోపాటు శారీరక ఆరోగ్యం కూడా ప్రభావితమవుతుంది. కంటి అలసట, సరైన భంగిమ, నిద్ర భంగం వంటి సమస్యలు సర్వసాధారణం అవుతున్నాయి. ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ 2022లో ప్రచురించిన నివేదికప్రకారం రోజూ మూడు గంటల కంటేఎక్కువ సేపు సెల్‌ఫోన్‌లను ఉపయోగించే 30 శాతం మంది పిల్లలు వివిధ కంటి సమస్యలతో బాధపడుతున్నారు. అదనంగా స్క్రీన్‌ల నుండి వెలువడే నీలి కాంతి నిద్ర విధానాలకు అంతరాయం కలిగిస్తుంది. ఇది నిద్రలేమికి దారి తీయడంతోపాటు మొత్తం ఆరోగ్యం, విద్యాపనితీరును ప్రభావితం చేస్తుంది. శారీరక, మానసిక దుష్ప్రభావాలతోపాటు సామాజిక అభివృద్ధినికూడా మొబైల్ ఫోన్స్ ప్రభావితం చేస్తున్నాయని ఇటీవలి అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఇండియన్ జర్నల్ ఆఫ్ పీడియాట్రిక్స్ 2021లో ప్రచురించిన అధ్యయనం ప్రకారం సెల్‌ఫోన్‌లతో ఎక్కువ సమయం గడిపే పిల్లలు ఒంటరితనానికి అలవాటుపడటంతోపాటు అతి తక్కువ సామాజిక నైపుణ్యాలను కలిగిఉండి ముఖాముఖి పరస్పర చర్యలలో పాల్గొనే తత్వాన్ని కోల్పోతున్నారని బహిర్గతం అయింది. సెల్‌ఫోన్ వినియోగాన్ని నియంత్రించడంలో తల్లిదండ్రులు, సమాజం పాత్ర కీలకం. 2022లో నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ చేసిన ఒకసర్వేలో 60శాతం మంది తల్లిదండ్రులు తమ పిల్లల మొబైల్ ఫోన్ వినియోగం గురించి ఆందోళన చెందుతున్నారని పేర్కొనడం జరిగింది. ఇవన్ని అరికట్టాలంటే పెద్దల పర్యవేక్షణలో పిల్లలు రోజూ రెండు గంటలకు మించి మొబైల్స్ వాడకుండా చూడడంతోపాటు పిల్లలకు ప్లేగ్రౌండ్‌అందుబాటులో ఉండేలా చేయడం ద్వారా వారిని యాంత్రిక జీవనవిధానం నుంచి బయటకు తీసుకురావొచ్చు. ఆటలద్వారా వారిలో మానసికోల్లాసాన్ని కలిగించవచ్చు. చాలామంది పిల్లలకు సైబర్ నేరాల గురించి తెలియక వ్యక్తిగత వివరాలను షేర్ చేస్తుంటారు. వీటిపై వారికి అవగాహన కల్పించాలి. అలాగే సోషల్ మీడియాలో వ్యక్తిగత వివరాలను షేర్ చేయకుండా చూడాలి. దాంతోపాటు పిల్లలకు ఇంటర్నెట్ సేఫ్టీ రూల్స్ గురించి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మొబైల్ ఫోన్ విద్యాప్రయోజనాలు, కనెక్టివిటీని అందచేస్తున్నప్పటికీ అధికనష్టాలూ గణనీయంగా ఉన్నాయి. ఈ సవాళ్లను పరిష్కరించడానికి తల్లిదండ్రులు, విద్యావేత్తలు, ఆరోగ్య సంరక్షణ నిపుణులతో కూడిన బహుముఖ విధానం అవసరం. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమతుల్యంగా బాధ్యతాయుతంగా ఉపయోగించడాన్ని ప్రోత్సహించడం ద్వారా పిల్లలు అభివృద్ధిపై ప్రతికూల ప్రభావాలను తగ్గించడంతోపాటు సెల్‌ఫోన్‌ల ప్రయోజనాలు గరిష్టంగా ఉండేలా చూసుకోవచ్చు. భారతదేశం డిజిటల్ యుగంలో ప్రయాణం చేయడానికి ప్రపంచంలోని అభివృద్ధిచెందిన దేశాలతో పోటీ పడుతున్నప్పటికీ యువ జనాభా ఆరోగ్యం, శ్రేయస్సు సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వడంకూడా తప్పనిసరి. •

# ప్రజావాక్కు



## వర్షాకాలంలో సమస్యలు నివారించాలి

**వానాకాలం** వస్తూనే అనేక రోగాలను తెస్తుంది. దోమలు, ఈగలు చెత్తాచెదారం నుండి పుట్టుకొస్తాయి. అలాగే తాగు నీరు నుండి సంక్రమించే వ్యాధులు అనేకం. ఇటీవల నగరంలో డయేరియా, డెంగీ ప్రబలుతున్నాయి. కావునా మున్సిపల్ అధికారులు తక్షణం వీటిపై చర్యలు తీసుకోవాలి. నిత్యం జంటనగరాల్లో ఫాగింగ్ చేయాలి. ఎప్పటికప్పుడు చెత్తని తరలించాలి. మున్సిపల్ వాటర్ పైప్‌లైన్లు తనిఖీ చేయాలి. తాగేనీరు కలుషితం కాకుండా చూడాలి. నిత్యం మురుగు కాలువలపై మందు చల్లాలి. చెత్త డబ్బాలను ఎప్పటికప్పుడు శుభ్రంచేయాలి. తాగు నీటిని పరీక్షించాలి. శుభ్రత లేని హోటల్స్‌ను తనిఖీ చేయాలి. ప్రజలు కూడా తమ వంతుగా ఇళ్లలో బయటా నిలువ నీరు లేకుండా చూడాలి. చెత్తని రోడ్డుపై కాక చెత్త డబ్బాలలో వేయాలి. మున్సిపల్ వారికి సహకరించాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## దరఖాస్తులకు రసీదు ఇవ్వాలి

**పల్లె** నుండి పట్నం వరకు ఉన్న ప్రభుత్వ కార్యాలయాల్లో వివిధ సమస్యల నిమిత్తం ప్రజలు ఇచ్చిన దరఖాస్తులకు తప్పనిసరిగా అధికారులు రసీదు ఇవ్వాలి. వీటి వలన ప్రతి దరఖాస్తుకు జవాబుదారీతనం ఉంటుంది. నిర్లక్ష్యం ఉండదు. తగిన సమయంలో దరఖాస్తులకు పరిష్కారం లభిస్తుంది. ప్రతి దరఖాస్తుపరిస్థితిని తెలుసుకోవడానికిగాను ఒక టోల్ ఫ్రీ నెంబర్‌ను రసీదుపై ఇవ్వాలి. సమయం వృధా కాకుండా సమస్యలను వెంటవెంటనే పరిష్కరించాలి. పెండింగ్ దరఖాస్తులను ఒక వారం నెలసమయంలో ప్రతి కార్యాలయంలో ఉన్న సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోని సమస్యలనుపరిష్కరించాలి. పేదప్రజలకున్యాయం చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

## జోలికి వెళ్లొద్దు

**జంక్‌ఫుడ్** వినియోగంతో స్థూలకాయం, మధుమేహాల వంటి వాటితోపాటు కేన్సర్లు, కుంగుబాటు, మానసిక అనారోగ్య సమస్యలు కమ్ముకొస్తున్నాయని శాస్త్రీయ ఆధారాలు నిరూపిస్తున్నాయి. కాబట్టి జంక్‌ఫుడ్ జోలికి వెళ్లకుండా ఉండాలి. ముఖ్యంగా పిల్లలు ఎక్కువగా ఈ జంక్ ఫుడ్‌ను ఎక్కువగా తింటుంటారు. కాబట్టి ఈఫుడ్‌ను పిల్లలకు అందుబాటులో లేకుండా చేయాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

## పింఛను పెంచాలి

**కేంద్రం** ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో దశాబ్దాలుగా పనిచేసి రిటైర్డ్ అయిన ఉద్యోగుల ఎంప్లాయిస్ పెన్షన్ స్కీమ్-1995 కింద గత రెండు దశాబ్దాలుగా ఎదుగుబొదుగు లేని కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే వస్తున్నది. కేంద్రప్రభుత్వానికి అనేక విన్నపాలు చేసినా, ఎంపిలు పార్లమెంటులో ప్రతీ సెషన్ లోనూ ప్రస్తావించినా, ఎలినవారి కఠిన హృదయం కరుగలేదు. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఏ చదువు, ఉద్యోగం చేయనివారికి నెలకు నాలుగువేల రూపాయలు వృద్ధాప్యపింఛను ఇస్తున్నారు. ప్రధాని నరేంద్రమోడీ ఈపిఎస్ 95లో రిటైర్డ్ అయిన వారికి కనీస పింఛను పదివేల రూపాయలకు పెంచాలి.

-ఎన్.రామలక్ష్మి, సికింద్రాబాద్

## అభివృద్ధి పథంలో భారత్

**భారత్** ఇప్పుడు సరికొత్త అభివృద్ధి పథంలోనే ప్రయాణం చేస్తుంది. అది వైబ్రెంట్ విలేజ్ ప్రోగ్రామ్ రూపంలో కావొచ్చు లేదా లక్షిత జిల్లాల అభివృద్ధి కార్యక్రమంలో కావొచ్చు, లేక లక్షిత పురపాలిక అభివృద్ధి కార్యక్రమంలో కావొచ్చు. ముఖ్యంగా వైబ్రెంట్ విలేజ్ ప్రోగ్రామ్‌లో సరిహద్దు రాష్ట్రాలైన అరుణాచల్‌ప్రదేశ్, అస్సాం, మేఘాలయా లద్దాక్ లాంటి రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలలో మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా ఉపాధి కల్పన అనే సరికొత్త కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మరి దీనివల్ల అభివృద్ధికి దూరం అయిపోయాం అనే భావన ఆ ప్రాంత ప్రజలలో రాకుండా వారికొక విశ్వాసాన్ని కల్పించడమే దీని ముఖ్య ఉద్దేశ్యం.

-భారత అవినాష్, జనగామ

## ఆటోల భద్రత ప్రశ్నార్థకం

**విద్యార్థులను** బడికి చేర్చే ఆటోలలో భద్రత ప్రశ్నార్థకంగా మారింది. ఆటో డ్రైవర్ల అత్యాశ తల్లిదండ్రులను ఆందోళనకు గురిచేస్తోంది. పల్లెల నుంచి ఆర్‌టిసి బస్సులు లేకపోవడంతో తల్లిదండ్రులు ఆటోలను ఆశ్రయిస్తున్నారు. రాష్ట్రంలో ప్రధాన పట్టణాల్లో ఉదయం 9 గంటలలోపు సాయంత్రం నాలుగు గంటల తర్వాత నగరవీధుల్లో కిక్కిరిసిన బడి ఆటోలు దర్శనమిస్తున్నాయి. ఒక్కొక్క ఆటోలో కనీసం పదినుంచి పన్నెండు మంది విద్యార్థులరు కుక్కేస్తున్నారు. ఆటో సమాచారాన్ని సంబంధిత పాఠశాలలకు తల్లిదండ్రులే అందించాలి. స్కూల్ యజమాన్యాలు, స్కూళ్లకు ఎక్కువ మంది పిల్లలను తీసుకువచ్చే ఆటోలను అనుమతించకూడదు.

-కె.నారాయణ, నల్గొండ జిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# కేరళలో ఉధృతమవుతున్న 'నిఫా'

## వైరస్‌తో 14యేళ్ల బాలుడి మృతితో సర్కారు అప్రమత్తం



**తిరువనంతపురం, జులై 21:** కొవిడ్‌కంటే ప్రమాదకరమైనదిగా పేర్కొంటున్న నిఫా వైరస్ కేరళలో మరోసారి ప్రభలుతోంది. మలప్పురం జిల్లాలో 14 ఏళ్ల బాలుడు ఈ వైరస్‌సోకి మృతిచెందాడని రాష్ట్ర ఆరోగ్యమంత్రి వీణాజార్జ్ ప్రకటించారు. బాలుడికి నిఫా సోకినట్లు పూణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ ధృవీకరించడంతో అధికారులు మేలుకున్నారు. బాలుడితో కాంటాక్ట్ అయిన 214 మందిని పరిశీలనలో ఉంచారు. వీరిలో 60 మందిని హైరిస్క్ కేటగిరీగా గుర్తించి వారిని ఐసోలేటఖ్ చేసారు. వారి నుంచి శాంపిల్స్ సేకరించి పరీక్షిస్తున్నారు. మరోవైపు మలప్పురంలో 24గంటల కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసారు. ఈ వైరస్ ప్రభలిన ప్రదేశానికి మూడు కిలోమీటర్లమేర ఆంక్షలు విధించారు. నిఫా వైరస్ జంతువులనుంచి నేరుగా మనుషలకు సోకుతుందని తేలింది. దీన్ని జునోటిక్‌గా పేర్కొంటారు. తొలిసారి నిఫా వైరస్‌ను 1999లో గుర్తించారు. నిఫా ఆతిథ్య జీవుల జాబితాలో పందులు, ఫ్రూట్ బ్యాట్ అనే గబ్బిలాలు, కుక్కలు, మేకలు, గొర్రెలు, పిల్లులు గుర్రాలు ఉన్నాయి. ముఖ్యంగా ఫ్రూట్ బ్యాట్స్‌లో ఇవి సహజంగానే ఉంటాయి. వాటిపై ఎటువంటి ప్రభావం చూపించలేవు. ఈ గబ్బిలాలు పండ్లపై వాలితే వాటిని తీసుకోవడం ద్వారా వైరస్ మనుషుల్లోకి ప్రవేశిస్తుంది. రోగినుంచి వెలువడే స్రావాలద్వారా కూడా ఇతరులకు ఈ వైరస్‌సోకుతుంది. రోగులను ఆసుపత్రుల్లో చేరాల్సిన అవసరం ఉంటుంది కొందరిలో లక్షణలు కనిపించకుండా అసింప్టోమేటిక్‌గా ఉంటారు. మరికొందరిలో తీవ్రశ్వాస ఇబ్బందులు మెదడుకు సంబంధించిన సమస్యలు వస్తాయి. తొలుత జ్వరం తలనొప్పి కండరాల నొప్పులు వాంతులు గొంతు బొంగురుపోవడం వంటి లక్షణాలుంటాయని వైద్యులు చెపుతున్నారు. రోగి పరధ్యానంగా ఉండటం,మత్తుగా ఉండటం వంటి లక్షణాలుంటాయి.మెదడు దెబ్బతినడం వణికిపోవడం, నిమోనియా, శ్వాసతీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తుతాయి. ఇలా రోగి24 గంటల నుంచి 48గంటల్లో కోమాలోకి చేరుకుంటాడు.

కాగా నిఫా వైరస్‌కు కచ్చితమైన వైద్యం అంటూ ఏదీలేదు. ఇప్పటివరకూ అనుమతిపొందిన ఏ మందు కూడా అందుబాటులోకి రాలేదు. రోగిని ఐసోలేషన్‌లో ఉంచి తగినంత నీరు అందిస్తారు. దీనితోపాటు రోగి లక్షణాలకు మాత్రమే చికిత్స ఇస్తారు. మోనోక్లోనల్ యాంటి బాడీస్ చికిత్స విధానంపైనే ఎక్కువ జరుగుతోంది. నిఫా వైరస్ నియంత్రణకు పలు యాంటీవైరల్‌డ్రగ్స్‌ను సిఇపిఐ ప్రయోగాత్మకంగా పరీక్షించింది కానీ అవి జంతువుల్లో మాత్రమే మంచి ఫలితాలను చూపించాయి. నిఫాను గుర్తించేందుకు ఆర్టీపీసీఆర్ పరీక్షలు నిర్వహిస్తారు. దీనితోపాటు పాలిమరైజ్ చైన్ రీయాక్షన్ పరీక్షలో కూడా కచ్చితమైన సమాచారం వస్తుంది. ఈ పరీక్షలో అత్యంత సున్నితమైన మార్పులు గుర్తించే అవకాశం ఉంది. పీసీఆర్‌పరీక్షకు ప్రాధాన్య మిస్తారు. నిఫా కట్టడికి కరోనా తరహాలోనే కాంకటాక్ట్ట్రేసింగ్; క్వారంటైన్, ఐసొలేషన్ వంటి చికిత్సలు అందుబాటులోకి వచ్చాయి. 2018లో కేరళ ప్రభుత్వం సమర్ధవంతంగా నిఫా వైరస్‌ను అరికట్టిన తీరునుప్రపంచ ఆరోగ్యసంస్థ కూడా అభినందించింది. అత్యంత సత్వరమే స్పందించడం వంటిచర్యలతో వైరస్ వ్యాప్తిని అడ్డుకో గలిగింది. ప్రపంచ ఆరోగ్యసంస్థ సూచనల ప్రకారం ఫ్రూట్ బ్యాట్స్, పందులకు దూరంగా ఉండాలి. నిఫా వ్యాప్తి ఉన్న ప్రాంతాల్లో ఆహారం పరంగా జాగ్రత్తలు అవసరం. వేడిగా ఉన్న ఆహార పదార్ధాలు తీసుకోవాలి. ఎప్పటికప్పుడు చేతులు శుభ్రంచేసుకోవడం, వైరస్ వ్యాప్తిని కట్టడిచేసేలా మాస్కులు ధరించడం శానిటైజర్లు వినియోగించడం వంటి వ్యక్తిగత భద్రతా చర్యలు అత్యవసరమని వైద్య ఆరోగ్యశాఖ హెచ్చరికలు జారీ చేసింది.

# రిజర్వేషన్ల కోటా తగ్గించండి: హసీనా సర్కారుకు సుప్రీం ఆదేశం



**ఢాకా, జులై 21:** బంగ్లాదేశ్‌లో వివాదాస్పదంగా మారిన ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోటా తగ్గించాలని ఆ దేశ సుప్రీంకోర్టు ఆదేశించింది దీనితో గత కొన్ని రోజులుగా ఆందోళనచేస్తున్న విద్యార్థులకు ఉపశమనం లభించింది. వారం రోజులుగా జరుగుతున్న నిరసనలు హింసాత్మకంగా మారాయి. సుమారు 100 మందికిపైగా నిరసనకారులు మృతిచెందారు. ఉద్యోగాలు లేక అసహనంతో ఉన్న విద్యార్థులు ప్రభుత్వంతెచ్చిన రిజర్వేషన్ వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించారు. 1971లో దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడినవారి కుటుంబసభ్యులకు 30శాతం కోటా కల్పిస్తూ ప్రభుత్వ రిజర్వేషన్లను ప్రవేశపెట్టింది. దీన్ని రద్దుచేయాలని డిమాండ్‌చేస్తూ విద్యార్థులు తీవ్ర నిరసన కార్యక్రమాలుచేపట్టారు. 2018లోనే ఈ విధానం అమలుచేయాలని ప్రభుత్వం భావించింది. విద్యార్థులు నిరసన తెలియజేయడంతో వెనక్కితగ్గింది. జూన్‌లో బంగ్లా హైకోర్టులో కోటాను పునరుద్ధరిస్తూ తీర్పు వెలువడటంతో మళ్లీ ఆందోళనలు మిన్నంటాయి. దీనిపై అత్యవసరంగా విచారణచేపట్టిన సుప్రీంకోర్టు స్వాతంత్ర్యసమరయోధుల కోటాను ఐదుశాతానికి తగ్గించాలని ఆదేశించింది. 93శాతం నియామకాలు ప్రతిభ ఆధారంగానే చేపట్టాలని వెల్లడించింది. మిగిలిన రెండుశాతం మైనార్టీలు, ట్రాన్స్‌జెండర్లు, దివ్యాంగులకు కేటాయించాలని స్పష్టం చేసింది. జనవరిలో జరిగిన ఎన్నికల్లో ప్రధాని షేక్ హసీనా ప్రభుత్వం నాలుగోసారి అధికారంలోకి వచ్చింది. ఆమెకు తాజా ఆందోళనలు తీవ్రసవాల్ విసిరాయి. యూనివర్సిటీలు మూతపడ్డాయి. ఇంటర్నెట్ సేవలను నిలిపి వేసారు. ప్రజలు బయటకు రావొద్దని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసే పరిస్థితి ఏర్పడింది. మంగళవారం ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. ఢాకా వర్సిటీలో పోలీసులు విద్యార్థులకు మధ్య ఘర్షణలతో ఇవి ప్రారంభం అయ్యాయి. వీటిని అదుపుచేసేందుకు టియర్ గ్యాస్ రబ్బర్ బుల్లెట్లు కూడా ప్రయోగించడంతో అల్లర్లు మరింత తీవ్రమయ్యాయి. దీనితో ఆందోళనకారులు పోలీసులపైకి రాళ్లు రువ్వారు. సైన్యం రంగంలోకి దిగింది. దేశవ్యాప్తంగా కర్ఫ్యూ విధించారు. కనిపిస్తే కాల్చివేత ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ క్రమంలో అనేకమంది మృతిచెందారు. మరణాలపై అక్కడి ప్రభుత్వం ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. స్థానికగా వెలువడుతున్న వార్తలను బట్టిచూస్తే 103మందికిపైగా మరణించినట్లు తెలుస్తోంది. రిజర్వేషన్ వ్యవస్థ వివక్షా పూరితంగా ఉందని ఆందోళన కారులు ఆరోపించారు. స్వాతంత్ర్య పోరాటంలో కీలకపాత్రపోషించిన ఆవామీ లీగ్‌పార్టీకి చెందిన హసీనా మద్దతుదారులకు అనుకూలంగా ఉందని నిరసన వ్యక్తంచేసారు. దానిస్థానంలో ప్రతిభ ఆధారిత నియామకాల వ్యవస్థనుప్రవేశపెట్టాలని డిమాండ్‌చేసారు. హసీనా మాత్రం రిజర్వేషన్ వ్యవస్థను సమర్థించారు. దేశం కోసం పోరాడిన వారికి గౌరవం దక్కాల్సిన అవసరం ఉందని అన్నారు.

తాజాగా జరుగుతున్న ఆందోళనల్లో ప్రతిపక్ష బంగ్లాదేశ్ నేషనలిస్టుపార్టీ మద్దతుదారులు సైతం పాల్గొన్నారు. వీరివల్లే హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయని అధికార పక్షం ఆరోపించింది.

# ప్రధాని మాట్లాడేటప్పుడు అడ్డుపడకండి..

### విపక్షాలకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ విజ్ఞప్తి

### అఖిలపక్ష భేటీలో ప్రత్యేకహోదా డిమాండ్ చేసిన బీహార్, ఒడిశా, ఎపి



**న్యూఢిల్లీ,జులై 21:** పార్లమెంటు ఉభయ సభల్లో సభ్యులు మాట్లాడేటపుడు ఇతర సభ్యులు అడ్డుపడవద్దనికేంద్రరక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ కోరారు. బడ్జెట్ సమావేశాల ప్రారంభానికి ముందు ఆదివారం ఏర్పాటుచేసిన అఖిలపక్ష సమావేశంలో ఆయన ఈ అభ్యర్థన చేసారు. రాష్ట్రపతిప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి సమాధానం చెప్పేందుకు ప్రధాని మాట్లాడుతుండగా ఉభయసభల్లో సభ్యులు అడ్డుతగలడాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ రాజ్‌నాథ్ ఈ విజ్ఞప్తి చేసారు. ఇదెంత మాత్రం పార్లమెంటరీ సాంప్రదాయం కాదని అన్నారు. అఖిలపక్ష సమావేశం అనంతరం పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు ఈ సమాచారం మీడియాకు వెల్లడించారు. సభ్యులంతా ప్రజాస్వామ్య పరిపుష్టతకు కృషిచేయాలని, సభా కార్యక్రమాల్లో జోక్యంచేసుకోవడం కానీ, అంతరాయం కలిగించడం కానీ చేయరాదని అఖిలపక్ష సమావేశంలో రాజ్‌నాథ్ విజ్ఞప్తిచేసినట్లురిజిజు తెలిపారు. వర్షాకాల సమావేశాలు సజావుగా సాగేందుకు మంచి సూచనలుచేసిన అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సభలను సజావుగా నడిపేబాధ్యత ఇటుప్రభుత్వంతోపాటు అటు విపక్షాలు కూడా ఉంటుందన్నారు. కాగా బీహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ప్రత్యేక హోదా ఇవ్వాలని అఖిలపక్ష సమావేశంలో జెడియు వైఎస్‌ఆర్సీపీ కోరినట్లు కాంగ్రెస్‌నేత జైరామ్ రమేష్ మీడియాకు చెప్పారు. ఒడిశాకు ప్రత్యేక హోదా ఇవ్వాలనికూడా కోరామని బిజెడినేత సస్మిత పాత్ర తెలిపారు. ఈనెల 22నుంచి ఆగస్టు 12వరకూ పార్లమెంటువర్షాకాలబడ్జెట్ సమావేశాలు జరగనుండగా 23వ తేదీ సోమవారం 2024-25 సంవత్సరానికి పూర్తిస్థాయి కేంద్ర బడ్జెట్‌ను ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. కాగా సభాధ్యక్షుడి ఆదేశాలను ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఎక్కడా విమర్శించ కూడదని ఎంపిలకు స్పష్టం చేసారు.సభలో వందేమాతరం, జైహింద్ సహా నినాదాలేమీ చేయకూడదని తేల్చి చెప్పారు. సభలో ప్లకార్డులు, తదితరాలు ప్రదర్శించడమూ పద్ధతి కాదని పార్లమెంటరీ ఆచార సాంప్రదాయాలపై సభ్యులు దృష్టిపెట్టేలా రాజ్యసభ సభ్యులకోసం హేండ్ బుక్‌ను రాజ్యసభ సెక్రటేరియట్ తీసుకువచ్చింది. ఇదిలా ఉంటే నీట్‌ప్రశ్నాపత్రం లీకేజి, రైల్వే భద్రత తదితర అంశాలపై ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు ప్రతిపక్షాలు సిద్ధం అయితే ఈ సమావేశాల్లోనే 90 ఏళ్లనాటి పౌరవిమానయానచట్టం స్థానంలో కొత్తచట్టాన్ని తీసుకురావడంతోపాటు ఆరు బిల్లులను ప్రవేశపెట్టాలని కేంద్రం నిర్ణయించింది. ప్రస్తుత కేంద్రపాలనలో ఉన్న జమ్ముకాశ్మీర్ బడ్జెట్‌కు పార్లమెంటు ఆమోదం తెలపాల్సి ఉంది.

# 42 మంది మహిళలను హత్యచేసిన సీరియల్ కిల్లర్

## మృతదేహాలను ముక్కలు చేసి..సంచుల్లో కుక్కి, పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న డంప్‌యార్డ్‌లో పడేసిన సైకో



**నైరోబి, జులై 21:** కెన్యా రాజధాని నైరోబిలో 42 మంది మహిళలను చంపి వారి శవాలను ముక్కలు చేసిసంచుల్లో కుక్కి పోలీస్ స్టేషన్‌కు సమీపంలోనే ఉన్న చెత్తయార్డులో పడేసిన సీరియల్ కిల్లర్‌ను నైరోబి పోలీసులు అరెస్టు చేసారు. అంతేకాకుండా ఆతడి ఇంటిని సోదా చేస్తే సెల్లోటేపు, నైలాన్ సంచులు, పారిశ్రామికరంగంలో ధరించే రబ్బర్ చేతి తొడుగులు, ఒక పెద్ద కత్తి, తుపాకీ వంటివి లభించాయని తెలిపారు. ఆతని భార్యతో సహా మొత్తం 42 మంది మహిలలను హత్యచేయడంతోపాటు వారిని ముక్కలు చేసి సంచుల్లో కుక్కి వివిధ ప్రాంతాల్లో పడేసినట్లు పోలీసులు గుర్తించారు. కొల్లిన్స్ జుమైసీ ఖలూషా అనే 33 ఏళ్ల ఈ వింత మానసికరోగి ప్రవర్తనపై పోలీసులు సైతం విస్తుపోతున్నారు. ఖలూషా ప్రమాదకర వైఖరి లింగవివక్షకు నిదర్శనంగా ఉందని, కేవలం మహిళలపైనే దేశంలోజరుగుతున్న హింసను స్పష్టం చేస్తోందన్నారు. ఒక మూతపడిన క్వారినుంచి గుర్తించలేనంతగా మారిన తొమ్మిది మంది మహిళల మృతదేహాలు లభించడంతో పోలీసులు దృష్టిపెట్టారు. నైరోబిలోని ముకురు మురికివాడ ప్రాంతంలోని డంపింగ్ యార్డునుంచి వీటిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు ఈ సమీపంలోనే ఒక గదిలో ఉన్నాడని, మహిళలను ప్రలోభపెట్టి, వారిని హత్యచేసి వారి మృతదేహలను సైతం మాయం చేయడం హాబీగా పెట్టుకున్నట్లు తేలింది. 2022నుంచి ఈ సీరియల్ కిల్లర్ యధేచ్ఛగా వీటికి పాల్పడు తున్నట్లు పోలీసులు గుర్తించారు. డిటెక్టివ్‌లు అనేక మొబైల్ ఫోన్లు, గుర్తింపు కార్డులు, నైలాన్ సంచులు స్వాధీనం చేసుకున్నారు. ముఖురు క్వారిజంగా ప్రాంతంలోని ఒక పోలీస్ పోస్ట్‌కు 100 మీటర్ల దూరంలో ఈ మృతదేహాలు లభించాయి. కాగాపోలీస్ వైఫల్యంపై పోలీస్ పోస్టుకు చెందిన అధికారులను బదలీచేసినట్లు తాత్కాలిక పోలీస్ చీఫ్ డగ్లస్ కాంజా ప్రకటించారు. రెండేళ్లుగా ఎలాంటి అనుమానాలు రానీయకుండా జాగ్రత్తపడినా మృతదేహాలు లభించిన మూడురోజుల్లోనే కొల్లిన్స్‌ను అరెస్టుచేసారు. అతడిని ఒక బార్‌లో పట్టుకున్నట్లు వెల్లడించారు. పదిఫోన్లు, ల్యాప్‌టాప్, గుర్తింపుకార్డులు, మహిళల దుస్తులు మీడియాకు చూపించారు. బాధితుల్లో ఒకరి మొబైల్‌ను జియో లొకేటింగ్ చేయడంద్వారా కాలిన్స్ ఆచూకీని గుర్తించామని పోలీసులు తెలిపారు. తొమ్మిదిమృతదేహాలు లభించడంతో జనవరిలో 20 ఏళ్ల వేనీ దారుణ హత్య మళ్లీ బయటకు వచ్చింది. నైరోబిలోని ఒక అద్దె ఇంట్లో రీటా మృతదేహన్ని గుర్తించారు. ఈ కేసు ఇంకా పరిష్కారం కాలేదు. కెన్యాలో 2016-23 మధ్య 500 మందికిపైగా మహిళల హత్యలు నమోదయ్యాయని అమ్నెస్టీ ఇంటర్నేషనల్ తెలిపింది.

# ఉగ్రవాదులను భారత్‌లోకి చేరవేస్తున్న పాక్ సైన్యం!



**శ్రీనగర్,జులై 21:** సరిహద్దుల్లో భారత్‌లోకి ముష్కరులను పాకిస్థాన్ సైన్యం దగ్గరుండి మరీ పంపిస్తున్నట్లు ఇంటెలిజెన్స్ అధికారులు సమాచారం సేకరించారు. అంతేకాకుండా జమ్ములోనే శిక్షణపొందిన పాక్‌మాజీ సైనికులు కూడా ఈ ముష్కర మూకల కార్యకలాపాల్లో తోడ్పాటు నిస్తున్నట్లు గుర్తించారు.

పాక్ ఆక్రమిత కశ్మీర్‌నుంచి కొందరు ఉగ్రవాదులను పాకిస్తాన్ సైనికులు దగ్గరుండి మరీ భారత్‌లోకి పంపి స్తున్నారు. సరిహద్దుల్లో ఎక్కడినుంచి చొరబడితే భారత సైన్యం కంటబడకుండా తప్పించుకోవచ్చో కూడా పాక్‌సైనికులు ఉగ్రవాదులకు దిశానిర్దేశనం చేస్తున్నారు. పీవోకేలోని కోట్లీ ప్రాంతంలో కొన్నిచోట్ల పఠాన్ దుస్తుల్లో ఉన్న ఉగ్రవాదులను పాక్ సైనికులు సరిహద్దుల గుండా భారత్‌లోకి పంపిస్తున్న ఫోటోలు వెలుగులోకి వచ్చాయి. పాక్‌లోని వివిధప్రాంతాలనుంచి ఉగ్రవాదులను సరిహద్దుల వరకూ తీసుకువస్తున్న సైన్యం వారికి తమ బంకర్లలోనే ఆశ్రయం కల్పించి పరిస్థితులు అనుకూలంగా ఉన్నదు వారిని భారత్‌లోకి పంపిస్తోంది. ఆ ఫోటోలలో ఆయుధాలతో ఉన్న ఉగ్రవాదులతోపాటు పాక్ సైన్యానికి చెందిన ఎస్‌ఎస్‌జీ కమాండోలు కూడా కనిపిస్తున్నారు. పాక్ సైనికులు చేస్తున్న కుట్రలను భారత సైన్యం నిర్ధారించింది. పాకిస్థానీ రేంజర్ల రక్షణలో సరిహద్దుల్లోంచి పాక్ ఉగ్రవాదులు భారత్‌లో చొరబడుతున్నారని భారత్ సైన్యంలోని ఓ ఉన్నతస్థాయి వ్యక్తి వెల్లడించారు. ఈ విధంగా భారత్‌లోకి చొరబడిన ఉగ్రవాదుల సంఖ్య 50నుంచి 55వరకూ ఉండవచ్చన్నారు.



# భారత సంతతి వ్యక్తిపై కాల్పులు, మృతి

**వాషింగ్టన్, జులై 21:** అగ్రరాజ్యం అమెరికాలో ఇటీవల భారతీయులు భారత సంతతి వ్యక్తులు వరుసగా దాడులకు గురవడం, ప్రాణాలు కోల్పోవడం వంటి ఘటనలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. తాజాగా భారతసంతతి వ్యక్తిపై ఓ వ్యక్తి కాల్పులుజరిపాడు. కారుప్రమాదంపై ఇద్దరిమధ్య జరిగిన వివాదమే ఇందుకు కారణమని తెలుస్తోంది. ఇండియానాలో జరిగిన ఈ ఘటన ఆలశ్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానిక మీడియా కథనాలప్రకారం గావిన్ దసౌర్(29) ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాకు చెందిన వ్యక్తి కొన్నేళ్లక్రితం అమెరికాలో స్థిరపడ్డారు. మెక్సికోకు చెందిన ఒక యువతితో ఇటీవలే వివాహమయింది. ఈ క్రమంలోనే భార్యతో సరదాగా బయటకు వెళుతుండగా కారుప్రమాదం జరిగింది. వెంటనే దసౌర్ తనవద్ద ఉన్న తుపాకీ తీసుకుని కారు నుంచి కిందకు దిగాడు. వెనక వాహనంలో ఉన్న డ్రైవర్‌తోవాగ్వాదానికి దిగాడు. ఆగ్రహానికి గురైన ఆడ్రైవర్ తన దగ్గర ఉన్న తుపాకీతో దసౌర్ మెడపై కాల్పులుజరిపాడు. రక్తపు మడుగులో పడి ఉన్న దసౌర్‌ను ఆతడి భార్య ఆసుపత్రికి తరలించింది. చికిత్సపొందుతూ ఆతడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఆత్మరక్షణకోసమే కాల్పులు జరిపానని నిందితుడు అంగీకరించినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన విడియోసోషల్ మీడియాలో వైరల్‌కావడంతో ఈఘటన వెలుగులోకి వచ్చింది.

# ప్రథమ మహిళపై దర్యాప్తు షురూ

## పాస్టర్‌నుంచి డియోరి బ్యాగ్ స్వీకరణపై వివాదం



**సియోల్, జులై 21:** దక్షిణ కొరియా ప్రథమ మహిళ కిమ్ కియోన్ ఒక పాస్టర్‌నుంచి ఖరీదైన బ్యాగ్‌ను కానుకగా తీసుకున్న అంశం వివాదాస్పదం కావడంతో విచారణ ప్రారంబించారు. ఆమెను దర్యాప్తు సంస్థలు ప్రశ్నించినట్లు ప్రాసిక్యూషన్ అధికారులు ఆదివారం తెలిపారు. స్టాక్ కుంభకోణంలో కూడా అధికారులు ఆమెను ప్రశ్నించారు. సియోల్ సెంట్రల్ డిస్ట్రిక్ట్ ప్రాసిక్యూటర్ కార్యాలయంలో ఆమె హాజరైనట్లు తెలిపారు. కిమ్ స్వీకరించిన బ్యాగ్ విలువ 2200 డాలర్లు కొరియా చట్టాలప్రకారం దేశ ప్రథమ మహిళలు 750 డాలర్లకంటే అధిక విలువైన బహుమతులను స్వీకరించడం చట్ట విరుద్ధం. ఇప్పటికే దేశాధ్యక్షుడు యూన్‌సుక్ యోల్ తీవ్ర ప్రజావ్యతిరేకత ఎదుర్కొంట్నున్న సమయంలో ఈ ఆరోపణలు వెలుగులోకి రావడం ఇబ్బందికరంగా మారింది. కిమ్ కియోన్‌కు ఒక పాస్టర్ డియోర్ బ్యాగ్ ఇస్తున్నట్లు గత ఏడాది విడియోలు వచ్చాయి. పాస్టర్ రహస్య కెమేరాలో వీటిని చిత్రీకరించారు. బ్యాగ్ ఖరీదు 2250 అమెరికన్ డాలర్లు అని తెలుస్తోంది. ఆఫుటేజిలో ఆమె బ్యాగ్‌ను స్వీకరిస్తున్నట్లు స్పష్టంగా లేకపోయినా ఆగిఫ్ట్‌గురించి అధ్యక్ష కార్యాలయం ధృవీకరించింది. అలాగే దానిని ప్రభుత్వ ఆస్తి కింద భద్రపరిచినట్లు అప్పట్లో తెలిపింది.

### యుపి దారిలోనే మధ్యప్రదేశ్

# నేమ్ పేట్లు విధిగా ప్రదర్శించాలని ఆదేశాలు



**భోపాల్, జులై 21:** కన్వర్ యాత్ర నేపథ్యంలో ఆ మార్గంలో ఉన్న దుకాణదారులు నేమ్‌ప్లేట్లు పెట్టుకోవాలని ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ ప్రభుత్వాలు ఇచ్చిన ఆదేశాలు రాజకీయ వివాదాన్ని రేపుతున్నాయి. ఇపుడు అదే దారిలో మధ్యప్రదేశ్ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. తాజాగా ఉజ్జయినిలోని హోటళ్లు తోపుడు బండ్లపై విక్రయాలు చేసేవారు వాటిపై తమ పేర్లను తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించింది. క్యూఆర్ కోడ్, ఫోన్‌నెంబరు కూడా జతచేయాలని ఆదేశించింది. ఈ ఆదేశాలు ఉల్లంఘించిన వారికి రూ.2000నుంచి రూ.5000వేలవరకూ జరిమానా విధిస్తామని, వారి స్టాల్స్ తొలగిస్తామని హెచ్చరించింది. యాత్రీకుల భద్రత దృష్ట్యా ఈనిర్ణయం తీసుకున్నామని ముస్లింలు తమ లక్ష్యం కాదని ఉజ్జయిని మేయర్ ముఖేష్ తత్వాల్ తెలిపారు. ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. నేమ్‌ప్లేట్‌లు ఒకే పరిమాణం రంగులో ఉండాలని మొదట చెప్పినందుకు అమలులో జాప్యం జరిగింది. ప్రస్తుతం ఈ నిబంధనలు సడలించాం. దుకాణాల యజమానులు వారిపేర్లు ఫోన్‌నెంబర్లుప్రదర్శిస్తే సరిపోతుంది. ఎందుకంటే ఉజ్జయిని హిందువులకు పవిత్రమైన నగరం దుకాణాల యజమానులు వివరాలు తెలుసుకునే హక్కు భక్తులకు ఉంటుందని ఆయన అన్నారు. ఈ నిబంధనలను ఇప్పటికే ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తుండగా ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర సింగ్ ధామి తాము కూడా ఇదే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. విపక్షాలు దీనిని తీవ్రస్థాయిలో అభ్యంతరం వ్యక్తంచేస్తున్నాయి. భారతీయ సంస్కృతిపై ఇదొక దాడి అని కాంగ్రెస్ పార్టీ ధ్వజమెత్తింది. కాగా కన్వర్ యాత్ర జులై 22 నుంచి ప్రారంభం కానుంది. ఈ యాత్రలో ఏటా శ్రావణ మాసంలో పక్షంరోజులపాటు శివభక్తులు గంగా నదీజలాలను సేకరిస్తుంటారు.

# జిందాల్ సిఇఒపై కోల్‌కతా పోలీసులు కేసు



**కోల్‌కత్తా, జులై 21:** లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటున్న స్టీల్ కంపెనీ సిఇఒ దినేశ్‌కుమార్ సరోగిపై కోల్‌కత్తా పోలీసులు ఆదివారం కేసు నమోదుచేసారు. ఇటీవల దినేశ్‌కుమార్ తనతో అసభ్యంగా ప్రవర్తించాడని కోల్‌కత్తాకు చెందిన ఓ మహిళ ఎక్స్‌వేదికగా ఆరోపించారు. నేను కోల్‌కత్తానుంచి అబూదాబికి విమానంలో ప్రయాణించే సమయంలో దినేశ్‌కుమార్ సరోగి అనే వ్యక్తి నాపక్క సీట్లో కూర్చున్నారు. తాను జిందాల్ స్టీల్ సిఇఒనని పరిచయం చేసుకుని మాటలు కలిపారు. అనంతరం ఆయన ఫోన్‌లోని పోర్న్ విడియోలు నాకు చూపిస్తూ అసభ్యంగా తాకారు. దీనితో ఒక్కసారిగా షాక్ అయ్యాను. భయంతో అక్కడినుంచి వాష్ రూమ్‌కి పారిపోయి ఎయిర్‌స్టాఫ్‌కి ఫిర్యాదు చేసాను. దాంతో వారు నన్ను తమ సీటింగ్ ఏరియాలో కూర్చోబెట్టారు. నేను కనిపించకపోయేసరికి నాగురించి తెలుసుకోవడానికి దినేశ్ ఎయిర్‌లైన్స్ సిబ్బందికి పలుమార్లు ఫోన్ చేసారని తెలిపారు.ఈ కేసులో నిందితుడిపై ఇప్పటికే అబూదాబి పోలీసులు కేసు నమోదు చేసారు. మహిళ తల్లితండ్రులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కోల్‌కత్తాలోని బిధాన్ నగర్ సిటీపోలీసులు ఆదివారం దినేశ్ కుమార్‌పై కేసుపెట్టారు. ఘటన అనంతరం బాధిత మహిళ అతడిపై చర్యతీసుకోవాలని జిందాల్ స్టీల్ అండ్ పవర్ బిజెపి ఎంపి నవీన్ జిందాల్‌ను కోరారు. వెంటనే స్పందించిన ఆయన తాము ఇటువంటి వాటిని క్షమించమన్నారు. ఈ విషయంపై దర్యాప్తుచేయాలని తమ బృందాన్ని కోరామని నివేదికల ఆధారంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# నడకమార్గంలో విరిగిపడిన కొండచరియలు



### కేదార్‌నాథ్‌లో ఘోరప్రమాదం

**డెహ్రాడూన్, జులై 21:** ఉత్తరాఖండ్‌లోని గౌరీకుండ్ కేదార్‌నాథ్ భక్తుల నడక మార్గంలో ఆదివారం ఉదయం పెనుప్రమాదం చోటుచేసుకుంది. చిర్బాస సమీపంలో కొండపై నుంచి అకస్మాత్తుగా భారీ మొత్తంలో చరియలు, బండరాళ్లు పడిపోయాయి. దీనితో అదే సమయంలో యాత్రకు వెళుతున్నవారిలో ముగ్గురుభక్తులు మరణించగా మరో ఎనిమిది మంది గాయపడ్డారు. ఈ ఘటనపై ఉదయం 7.30 గంటల సమయంలో సమాచారం అందిందని జిల్లా విపత్తునిర్వహణ అధికారి నందన్‌సింగ్ రాజ్వార్ తెలిపారు. ఈ సమాచారం అందినవెంటనే భద్రతా సిబ్బంది ఎన్డీఆర్‌ఎఫ్, డిడిఆర్‌ఎఫ్, వైఎంఎఫ్, పరిపాలన బృందాలు ఘటనా స్థలానికిచేరుకున్నాయి. సహాయక చర్యలుచేపడుతున్నట్లు వెంబడించారు. శిథిలాలనుంచి ముగ్గురుని రెస్క్యూటీమ్ బయటికు తీసింది అయితే వారు మృతిచెందినట్లు చెప్పారు. తీవ్రంగా గాయపడిన ఒక వ్యక్తిని రక్షించారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. గత ఏడాది ఆగస్టునెలలో కూడా గౌరీకుండ్‌లో పెద్దప్రమాదం జరిగింది. కొండ కూలిపోవడంతో మూడుదుకాణాలు నేలమట్టం అయ్యాయి. ఈప్రమాదంలో పలువురు మృతిచెందారు. చాలామంది అదృశ్యమయ్యారు. మందాకిని నదిలో సుమారు డజనుమంది మృతదేహాలను వెలికితీసారు. మరో రెండురోజుల పాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరికలుజారీచేసింది. ఈ క్రమంలో నైనిటాల్, ఉధమ్‌సింగ్‌నగర్, చంపావత్, పౌరీలలో వర్షం పడుతుందని రెడ్ అలర్ట్ జారీచేయగా ఉత్తరాఖండ్‌లోని మిగిలిన ప్రాంతాల్లో ఆరెంజ్ అలర్ట్‌ప్రకటించారు. భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున కొండలపై నుంచి మరిన్ని రాళ్లు పడే అవకాశం ఉంది. దీనితోపాటు నదులు వాగులు వంకలు పొంగి పొర్లనున్నాయి. ఈ క్రమంలో పలు ప్రాంతాల్లో ప్రయాణించే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## కొట్టుకుపోయిన 12 గ్రామాలకు శాశ్వతపరిష్కారం చూపిస్తాం. ఏలూరు ఎంపి పుట్టా మహేష్.
## ట్రాక్టర్ పై గ్రామానికి చేరుకున్న ఎంపి,ఎంఎల్ఏ లు









వేలేరుపాడు,జులై 21ప్రభాత వార్త : ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం వరద లో కొట్టుకుపోయిన కమ్మరిగూడెం గ్రామాన్ని ఏలూరు ఎంపి పుట్టా మహేష్ యాదవ్ శనివారం సందర్శించారు.వరద ఉధృతికి కమ్మరిగూడెం గ్రామానికి రాకపోకలు లేకపోగా పొలాల మధ్యలో ట్రాక్టర్ల పై పుట్టా మహేష్ యాదవ్,చింతలపూడి ఎంఎల్ఏ సొంగా రోషన్ కుమార్, పోలవరం ఎంఎల్ఏ చిర్రి బాలరాజు ప్రయాణించి కమ్మరిగూడెం గ్రామానికి చేరుకున్నారు. అక్కడి ప్రజల బాగోగులు అడిగి తెలుసుకున్నారు.గ్రామస్థులు మాట్లాడుతూ వరద ఉధృతికి ఇల్లు కొట్టుకుపోయాయి అని ఉపాధి లేక ఇబందిగా ఉందని ప్రతి ఏటా ఇదే పరిస్థితి నెలకొంటుందని తమకు న్యాయం చేయాలనీ వరదబాధితులు పుట్టా మహేష్ యాదవ్ ఎదుట మొరపెట్టుకున్నారు.

ఈ కార్యక్రమం లో ఎంపి మాట్లాడుతూ వరద బాధితుల సహాయార్ధమై లక్ష రూపాయలు చిర్రి బాలరాజు చేతులకు అందిస్తున్నాం అని ఈ 12 గ్రామాలకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం అని అయన హామీ ఇచ్చారు. వరదల సమయంలో అన్ని శాఖల అధికారులు అప్రమతంగా ఉండాలని ఎంపి సూచించారు. ప్రతి రోజు మెడికల్ క్యాంపు నిర్వహించాలని అయన ఆదేశించారు. ఈ కార్యక్రమం లో వేలేరుపాడు టీడీపీ మండల అధ్యక్షులు అమరావరపు అశోక్, కార్యకర్తలు,జనసేన కార్యకర్తలు,అధికారులు పాల్గొన్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## సోమవారం జరగవలసిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ “మీకోసం” రద్దు.

### - ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్వాడీలకు సోమవారం సెలవు



భీమవరం జూలై 21 ప్రభాతవార్త : జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా సోమవారం జరగవలసిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ “మీకోసం” రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. అలాగే మండల, డివిజన్ స్థాయిలో జరగాల్సిన మీకోసం కార్యక్రమాన్ని కూడా రద్దు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్వాడీలకు కూడా సోమవారం సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

# లంకల్లో భయం...భయం

### - క్రమంగా పెరుగుతున్న గోదావరి
### - భద్రాచలం వద్ద 43 అడుగులకు చేరిన నీటి మట్టం..
### - మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసిన అధికారులు..




ఏలూరు/కుక్కునూరు, వేలేరుపాడు, జులై, 21 : ప్రభాతవార్త : భద్రాచలం వద్ద గోదావరి నదికి మొదటి వరద హెచ్చరిక జారీ చేసిన నేపథ్యంలో కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో ముంపునకు గురయ్యే గ్రామాల ప్రజలను యుద్ధప్రాతిపదికన సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. గోదావరి నదికి మొదటి ప్రమాద హెచ్చరిక జారీ అయినవెంటనే వేలేరుపాడు మండలంలోని వరద ప్రభావిత గ్రామాల ప్రజలను సహాయక కేంద్రాలకు తరలించే కార్యక్రమాన్ని ఆదివారం రాత్రి జిల్లా కె. వెట్రిసెల్వి, ఎస్పీ కె. ప్రతాప్ శివకుమార్ లతో కలిసి దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ భద్రాచలం వద్ద గోదావరి వరద నీటిమట్టం మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరుకుందని, వరద నీటిమట్టం పెరుగుతున్న స్థాయిని అనుసరించి ఇరిగేషన్ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయము చేసుకుని మిగిలిన ప్రాంతాలలో కూడా వరద కారణంగా ముంపునకు గురయ్యే గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, వరద సహాయక కార్యక్రమాలు ప్రారంభించాలన్నారు. కుక్కునూరు మండలంలోని గొమ్ముగూడెం, లచ్చిగూడెం గ్రామాలకు కల్వర్టులు మునిగి రవాణా వ్యవస్థ స్తంభిస్తుందని, గొమ్ముగూడెం లోని 250 కుటుంబాలను దారాచారంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీకి, లచ్చిగూడెం గ్రామంలోని 47 కుటుంబాలను కొండపై ఉన్న ప్రాంతంలో వరద ఉధ్రితి తగ్గేవరకు తాత్కాలిక వసతి కల్పించాలన్నారు. వారికి మూడు రోజులకు సరిపోయే విధంగా బియ్యం, అరకేజీ కందిపప్పు, అరకేజీ వంటనూనె, వాటర్ ప్యాకెట్లు, 5 రకాల కూరగాయలు ప్రతీ కుటుంబానికి అందించాలన్నారు. అదేవిధంగా ఇటీవల పెదవాగు వరద కారణంగా దెబ్బతిన్న వేలేరుపాడు మండలంలోని దెబ్బతిన్న గ్రామాల ప్రజలకు ఆహారం, త్రాగునీరు పూర్తిస్థాయిలో అందించాలన్నారు. వేలేరుపాడు మండలం అల్లూరినగర్ లో పూర్తిగా దెబ్బతిన్న ఇళ్లకు 15 టార్పాలిన్లు అందించడం జరిగిందని, మిగిలిన గ్రామంలో కూడా ఇళ్ళు దెబ్బతిన్న కుటుంబాలకు టార్పాలిన్లు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వరద



సహాయక కార్యక్రమాలలో ఎక్కడా ఏ విధమైన ఫిర్యాదులకు తావులేకుండా బాధితులను ఆదుకునేలా అధికారులు పనిచేయాలన్నారు.



## గురు పౌర్ణమి సందర్భంగా సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : గురు పౌర్ణమి సందర్భంగా ఆదివారం ఉదయం మండలంలోని షిరిడి సాయిబాబా ఆలయాల్లో పలు హిందూ దేవాలయాల్లో సాయిబాబా విగ్రహాలకు ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. తిమ్మాపురం గ్రామంలోని నూతనంగా ఏర్పాటు చేసిన సాయిబాబా ఆలయంలో నిర్వాహకులు ఆధ్వర్యంలో ఉదయం నుండి పలు అభిషేకాలు ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు చేశారు.అలాగే ద్వారకాతిరుమల సాయిబాబా ఆలయంలో నిర్వాహకులు పూజలు నిర్వహించారు.మహిళా భక్తులు సాయిబాబా కీర్తనలతో భజనలు నిర్వహించారు. పావులూరువారి గూడెం ఆలయంలో అభిషేకాలు నిర్వహించారు.అనంతరం భక్తులకు భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. వేలాదిమంది భక్తులు పాల్గొని స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ క్రమంలో బోళ్ల శ్రీనివాసరావు,గంట అచ్యుతరామయ్య,పలువురు కమిటీ సభ్యులు భక్తులకు అన్న సమారాధన కార్యక్రమంలో ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా పర్యవేక్షించారు.



## గంగాలమ్మను దర్శించుకున్న నాయకర్



ప్రభాతవార్త నరసాపురం రూరల్ : నర్సాపురం నియోజకవర్గ శాసనసభ్యునిగా బొమ్మిడి నాయకర్ విజయం సాధించాలని ఎల్. బి. చర్ల గ్రామంలో ఉన్న గంగాలమ్మ తల్లి వారిని బర్రి రామ్ ప్రసాద్ (నాని) మొక్కుకున్నారు.ఈరోజు నర్సాపూరం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ సమక్షంలో ఆలయాలంలో 108 కొబ్బరికాయలు కొట్టి మోక్కుబడి ని చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.



గురు పౌర్ణమి సందర్భంగా బాబా వారికి హారతి ఇచ్చిన ఎమ్మెల్యే నాయకర్. ప్రభాతవార్త నరసాపురం

## ఎమ్మెల్యే నాయకర్కు సత్కారం



ప్రభువార్త నరసాపురం రూరల్ : నర్సాపురం శాసన సభ్యునిగా ఘనవిజయం సాధించిన లిబొమ్మిడి నాయకర్ దంపతులను ఆదివారం గురు పౌర్ణమి సందర్భంగా నరసాపురం మండలం కొప్పర్రు గ్రామంలో ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయ కమిటి ఆధ్వర్యంలో శిరిడి సాయిబాబా ఆలయం లో ఘనంగా సత్కరించారు. కొప్పరు గ్రామ జనసేన నాయకుల ఆలయ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు జనసైనికులు వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న వెంకన్న ఆలయానికి హనుమాన్ వాహనం బహుకరణ



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : చిన్న వెంకన్న ఆలయానికి మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కుటుంబ సమేతంగా ఆదివారం ఉదయం విచ్చేశారు.వారికి ఆలయ అధికారులు పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకగా స్వామి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారరు.శ్రీ హనుమాన్ వాహనాన్ని ఆలయానికి బహుకరణగా అందించారు. ఆలయ ఒక మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలికి స్వామివారి శేష వస్త్రాన్ని ప్రసాదాలను సమర్పించారు. అధికారులు స్వామి వారి జ్ఞాపికను అందించారు.

## ఘనంగా గురుపౌర్ణమి

అత్తిలి – జులై 21 (ప్రభాత వార్త ): గురుపౌర్ణమి సందర్భంగా మండలం లోని సాయిబాబా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అత్తిలి లో గల సాయిబాబా ఆలయం ఉరదల్లపాలెం లో గల సాయిబాబా ఆలయానికి విశేషం సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు. స్వామి వారికీ వివిధ హారతులు , అభిషేక కార్యక్రమాలను ఆలయ అర్చకుడు ఐలూరి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. సాయంత్రం పల్లకి సేవను నిర్వహించారు.

## శాకాంబరీ గా భక్తులకు కనువిందు చేసింది మావుళ్ళమ్మ తల్లి.

భీమవరం జులై 21ప్రభాతవార్త : భీమవరం ప్రాంత ఇలవేల్పు మావుళ్ళమ్మ తల్లి ఆషాఢమాసం ఆదివారం శుద్ధ పౌర్ణమి సందర్భంగా శాకాంబరీ గా దర్శనమిచ్చింది. భక్తులకు కనువిందు చేసింది. అమ్మవారిని దర్శించుకోవడానికి మాడ వీధులు కిటకిటలాడాయి. సుమారు 5 టన్నులు కాయగూరలు, ఆకు కూరలతో అమ్మవారిని శాకాంబరీ గా ఆలయ నిర్వాహకులు అలంకరించారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా ఈ సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు మహాలక్ష్మి గణేష్ తెలిపారు. అమ్మవారిని దర్శించుకోవడానికి భీమవరం ప్రాంతం నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా భక్తులు రావడం ఆలయ ప్రాంతం కళకళలాడింది.



## తమ్మిలేరు పరివాహక ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పి
## వరదలపై అవగాహన కల్పించండి

ఏలూరు, ప్రభాతవార్త :తమ్మిలేరు వరద దృష్ట్యా ముందస్తు చర్యగా ఏలూరు రూరల్ ,అర్బన్ ప్రాంతంలోని లోతట్టు ప్రాంతాలను అదివారం జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి ,జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ లు ఇతర సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. నగరంలోని తమ్మిలేరు నదీపరివాహక ప్రాంతమైన సాయినగర్, వైఎస్ఆర్ కాలనీ, ఎస్ఎంఆర్ నగర్, కొమడవోలు, తదితర ప్రాంతాల్లో పర్యటించారు.తమ్మిలేరు వరద మూలంగా సంబంధిత పరివాహక ప్రజలకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవలసిన చర్యలు,తమ్మిలేరు వెంట ఉన్న గట్టుల యొక్క పటిష్టతను గురించి క్షేత్ర స్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను వారు ప్రత్యక్షంగా తెలుసుకొనీ అధికారులకు పలు ఆదేశాలు సూచనలను జారీచేశారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి అధికారులతో మాట్లాడుతు 2019 లాగా వరద వస్తే అందుకు తగిన విధంగా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలన్నారు.గట్ట పటిష్టను పరిశీలించి బలహీనమైన చోట్ల అవసరమైన ఇసుక బస్తాలు,తదితర సామాగ్రి సిద్ధంగా ఉండాలన్నారు.ఎక్కడైనా గండి కొట్టవలసిన పరిస్థితి ఉంటే అందుకు అవసరమైన ప్రోక్లైనర్ ముందుగానే అందుబాటు లోకి తెచ్చుకోవాలన్నారు.వరద ప్రభావిత ప్రాంత కాలని వాసులతో ముందుగానే మాట్లాడి,వరద హెచ్చరిక లను అనుసరించి వారు సురక్షిత ప్రాంతాలకు తరలించే విషయంపై అవగాహన కలిగించాలన్నారు.అదేవిధంగా ఆటో ద్వారా మైక్ ద్వారా కూడా సమాచారం ముందుగానే తెలియజేయాలన్నారు.గతంలో తమ్మిలేరు వరదలను దృష్టిలో పెట్టుకొని చర్యలు చేపట్టాలని తెలిపారు. తమ్మిలేరు రిజర్వాయర్ లో నీటిసామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు ఇరిగేషన్ అధికారులు తెలుసుకొని అప్రమత్తంగా ఉండాలని అన్నారు. తమ్మిలేరు కాలువకు సంబంధించి ఏలూరులో నాలుగు పాయింట్లు వద్ద సంబంధిత అధికారులు 24 గంటలు పర్యవేక్షణలో ఉండాలని ఆదేశించారు. ప్రజలను అప్రమత్తం చేయడానికి ముందుగానే హెచ్చరికలను జారీచేయవల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.ఇరిగేషన్ ఇంజనీర్లు తో పాటు నగరపాలక సంస్థ ఇంజనీర్లను ఆయా 4 పాయింట్లు లో పర్యవేక్షణకు ఉంచాలన్నారు.సంబంధిత అధికారులు పేర్లు,ఫోన్ నెంబర్ల తో సహా ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. బాధితుల పునరావాసానికి మార్కెట్ యార్డ్,జూనియర్ కళాశాల ను ముందస్తుగా నిత్యావసర వస్తువుల తో అందుబాటులో ఉంచాలన్నారు.వరద ప్రభావం వున్న ,లేకపోయినా ముందస్తు ఏర్పాట్లు చేయడం లో ఏమి నష్టం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నాగిరెడ్డి గూడెం వద్ద తమ్మిలేరు వరద నీటిని



విడుదల ముందు రెవెన్యూ పోలీసు అధికారులతో పాటు ప్రజలకు సమాచారం ఇవ్వాలన్నారు.అదేసమయంలో ఆటో ద్వారా మైక్ లో వరద ప్రమాద హెచ్చరికలను ఆయా ప్రాంత వాసులకు తెలీజేయాలన్నారు.తమ్మిలేరు వరదకు సంబంధించి గతంలో సంభవించిన వరదలు, నీటి ప్రవాహాన్ని నిరోధించేందుకు గండ్లు ఏ ప్రాంతంలో చేసింది తదితర వివరాలను ఆయన ఆరా తీశారు. వీరి వెంట ఆర్డీవో ఎన్ ఎస్ కె ఖాజావలి, డిఎస్పీ ఈ.శ్రీనివాసరావు,ఇరిగేషన్ ఇన్చార్జి ఎస్ఈ సి హెచ్ దేవప్రకాష్,డిఈ వై.అర్జునరావు,నగరపాలక సంస్థ కమీషనరు ఎస్. వెంకటకృష్ణ, ఏలూరు తహాశీల్దారు మురార్జి, యం హెచ్ వో డా.మాలతి తదితరులున్నారు.

## శ్రీ షిరిడి సాయిబాబా రథ మందిరంలో గురు పౌర్ణమి పూజలు



భీమవరం జులై 21 ప్రభాతవార్త : సనాతన హైందవ ధర్మంలో తల్లి, తండ్రి తర్వాత స్థానం గురువుకే దక్కిందని, ఈ సృష్టిలో మనిషి పుట్టినప్పటి నుంచి మరణించేదాకా ప్రతిక్షణం ఏదో ఒక కొత్త విషయాన్ని నేర్చుకుంటూనే ఉంటాడని జనసేన లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు ఉండపల్లి రమేష్ నాయుడు, పానుగంటి వెంకట చంద్రశేఖర్ గుప్తా అన్నారు. బైపాస్ రోడ్డులోని శ్రీషిరిడి సాయిబాబా రథ మందిరంలో గురు పౌర్ణమి పూజలను నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు బాబావారికి అభిషేకాలు, పంచ హారతులు, పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ గురు పౌర్ణమిని వ్యాస పూర్ణిమి అని కూడా అంటారని అన్నారు. ఆలయ ధర్మ కర్త చల్లా రాము మాట్లాడుతూ 13 ఏళ్లుగా ఈ మందిరంలో గురు పౌర్ణమి పూజలను నిర్వహిస్తున్నామని, అధిక సంఖ్యలో భక్తులు బాబా వారిని దర్శించుకుని ప్రసాదాలను స్వీకటించారని తెలిపారు. కార్యక్రమంలో యసా అనిల్, సుంకర చందు, కొప్పినిడి బాబీ, నారాయణ మూర్తి, కొప్పర్తి కోటి, శ్రీను, రాట్నాల శ్రీనివాస్, యడ్లపల్లి రాంబాబు, గంటా శివకుమార్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ముంపుకు గురైన వరి పంట పొలాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండలం భువనపల్లి ఏనికెపల్లి &అడవికొలను గ్రామలలో నాలుగు రోజుల నుండి కురుస్తున్న వర్షాల కారణంగా ముంపునకు గురైన పంట పొలాలను పరిశీలించిన ఉంగుటూరు నియోజకవర్గం ఎమ్మెల్యే పచ్చమట్ల ధర్మరాజు. భీమడోలు వ్యవసాయ శాఖ ఏడి. పి. ఉష రాజకుమారి నిడమర్రు వ్యవసాయ శాఖ ఏవో. గీతా దేవి ఏడతేరిపి లేకుండా కురిసిన వర్షాలకు పల్లపు ప్రాంతాల్లో మునకకు గురి అయిన ఓరి పంట పొలాలను పరిశీలించారు నిడమర్రు మండలం భువనపల్లి. ఏనికెపల్లి & అడవికొలను గ్రామలలో నీట మునగిన పంట పొలాలను పరిశీలించారు ధర్మరాజు మాట్లాడుతూ ముంపుకు గురైన వరి పొలాలను వర్షపు నీరు నుండి తేలుకునేలా ఏర్పాటు చేస్తామని అన్నారుఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ, బీజేపీ మండల అధ్యక్షులు, ఎంపీడీవో ఆర్ కృష్ణయ్య ఆర్ సుబ్బారావు అగ్రికల్చర్ ఏ ఈ ఓ జ్యోతి.నిడమర్రు ఎస్సై ఆర్ శ్రీను ఎమ్మెల్యే వంట ఉన్నారు నాయకులు, గ్రామ అధ్యక్షులు, అధికారులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



## కొల్లేరు లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన ఆర్డిఓ ఖాజావలి

కైకలూరు, జూలై,21 (ప్రభాతవార్త) భారీ వర్షాలు, వరదలు వల్ల కైకలూరు నియోజకవర్గంలో వున్న కొల్లేరు సరస్సులో వరదనీరు కలవడం వల్ల వరద నీరు ప్రవహించే కొల్లేరులంక, పెంచికల మర్రు, కొల్లేటికోట, వడ్లకిట్టితిప్ప, ఆలపాడు తదితర గ్రామాల్లోని వరద నీరు ప్రవహించే కాలువలను ఏలూరు ఆర్డిఓ ఎన్ఎస్ కె ఖాజావలి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డివో క్షేత్రస్థాయి సిబ్బందితో మాట్లాడుతూ తమ్మిలేరు వరదనీరు విడుదల కావడంవల్ల ఆ కాల్వగుండా వెళ్లే గ్రామాలను క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వరదనీరుకు సంబంధించిన సమాచారాన్ని అధికారులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని సూచించారు. గ్రామాల్లో పారిశుధ్యం, త్రాగునీరు, విద్యుత్ వంటి అతిముఖ్యమైన అంశాలపై సిబ్బంది దృష్టిసారించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఆర్డిఓ వెంట స్థానిక తహశీల్దారు, రెవిన్యూ, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులు, సిబ్బంది ఉన్నారు.



## శ్రీ పెద్దింటి అమ్మవారికి కేజీ వెండి వితరణ

కైకలూరు జులై 21 (ప్రభాతవార్త) : మండలంలోని కొల్లేటికోట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ పెద్దింటి అమ్మవారికి ,శ్రీ గోకర్ణేశ్వర స్వామి దేవస్థానాలకు దెందులూరు మండలం పోతుమర్రు గ్రామ పంచాయితీ కేధారం గ్రామ వాస్తవ్యులు కాళ్ళ అప్పారావు అమ్మవారికి 500 గ్రాములు వెండి కూజా బింది మరియు గోకర్ణపురం గ్రామంలో వేంచేసియున్న శ్రీ గోకర్ణేశ్వరస్వామి వారి దేవస్థానమునకు 500 గ్రాములు వెండి కూజా బింది కానుకగా సమర్పించినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి కె. వి. గోపాలరావు ఆదివారం తెలిపారు. అమ్మవారి ఉపప్రధాన అర్చకులు శ్రీ పేటేటి పరమేశ్వరరావు, శ్రీ గోకర్ణేశ్వర స్వామి వారి ఆలయ అర్చకులు పాలపర్తి శ్రీహరి వేదమంత్రాలతో వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక దర్శనం కల్పించి శేషవస్త్రములతో సత్కరించి తీర్థ ప్రసాదాలు ఈవో అందజేశారు. ఆదివారం అయినందున వివిద ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ అమ్మవారిని దర్శించుకొని వారి వారి మొక్కుబడులను చెల్లించుకొని, నైవేద్యములు సమర్పించారు.



## నక్కల కాల్వను ఆధునికరించండి. సిపిఎం

పెనుమంట్ర, జూలై-21, ప్రభాతవార్త: చినుకు పడితే ఉప్పొంగే నక్కల మురుగు కాల్వ రైతుల పట్ల దుఃఖ దాయినిగా మారుతున్నదని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతగోపాలన్ అన్నారు. ఆదివారంనాడు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పంట పొలాలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు బాడవ వరి పొలాలను ముంచెత్తుతున్నాయని అన్నారు. పెనుగొండ, వడలి, మునమర్రు, కొఠాలపర్రు, సోమరాజు చెరువు ప్రాంతాలలో పర్యటించి సోమరాజు చెరువు వద్ద మునిగిన ఊడ్చిన వరి పొలాలను చూసి ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం మురుగు కాల్వలను ఆధునీకరించడం పట్ల నిర్లక్ష్యమే రైతులకు శాపంగా మారిందన్నారు. వర్షపునీరుతో గోదావరిలా కనిపిస్తున్న మునిగిన వరి చేలను అధికారులు పరిశీలించి చిన్న, సన్నకారు, కౌలు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతులు అప్పారి శ్రీనివాస్, ధర్నాల సూర్యనారాయణ, చిలుకూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.




## జనసేన ఇన్స్యూరెన్స్ 5 లక్షలు అందజేత

వేలేరుపాడు, జులై 21 ప్రభాత వార్త : గత సంవత్సరం వేలేరుపాడు గ్రామానికి చెందిన ఏపురి కృపా అనే వ్యక్తి భూదేవిపేట గ్రామం వద్ద ప్రమాదవశాత్తు బైక్ ఆక్సిడెంట్ లో మరణించడం జరిగింది.ఇతనికి జనసేన పార్టీ తరపున సభ్యత్వం ఉండటం వలన ఆదివారం నాడు అతని కుటుంబ సభ్యులకు మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు వారి కుటుంబ సభ్యులకు ఐదు లక్షల రూపాయల చెక్కును అందించారు. ఈ సందర్భంగా అతని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ అసలు కృపా అనే వ్యక్తి ఇలా సభ్యత్వం తీసుకున్న విషయం తమకు తెలియదు అని వేలేరుపాడు జన సేన మండల అద్యక్షులు గణేషుల అది నారాయణ ఐదు వందల రూపాయలు కట్టడం జరిగింది అని, ఈరోజున కృపా కు జనసేన ఇన్స్యూరెన్స్ ఐదు లక్షల రూపాయలు రావడానికి ప్రధాన కారణం ఆదినారాయణ అని వారికి జీవితాంతం రుణ పడి ఉంటామని తెలిపారు.అదేవిధంగా జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు మాట్లాడుతూ జనసేన సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తలు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జన సేన మండల అద్యక్షులు గణేషుల ఆది నారాయన పాల్గోన్నారు.



## ఆదిలక్ష్మి అమ్మవారి జాతరలో మండలి చైర్మన్ మోసేన్ రాజు

భీమవరం జులై 21 ప్రభాతవార్త : భీమవరం తాడేరు రోడ్ లోని టిడ్కో హౌసింగ్ కాలనీ లో నిర్వహించిన శ్ శ్రీ ఆదిలక్ష్మి అమ్మ వారి జాతర కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేను రాజు పాల్గొన్నారు.అమ్మవారికి భక్తితో పూజాకార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులకు నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.



## పారిశ్రామిక వేత్త నాయనమ్మ వెంకటనర్సమ్మ కు ఘన నివాళ్లు

పోదూరు, జూలై-21, ప్రభాతవార్త: పారిశ్రామిక వేత్త నాయనమ్మ వెంకటనర్సమ్మ ఇక లేరు, భీమవరం పట్టణానికి చెందిన హైదరాబాదులో నివాసం ఉంటున్న కనుమూరి సోము నాయనమ్మ కనుమూరి వెంకటనర్సమ్మ వయోభారంతో మృతి చెందారు. ఆదివారం మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్ ఆయన స్వగృహంలో వెంకటనర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సోము కుటుంబాన్ని పరామర్శించేందుకు పలువురు కాంగ్రెస్, టీడీపీ, వైసీపీ ప్రముఖ విచ్చేసారు. శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు, ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘు రామ కృష్ణం రాజులను ఆత్మీయంగా పలకరించారు.



## ఆశ వర్కర్ల సమస్యలపై వినతి - పరిశీలిస్తామన్న నాయకర్

ప్రభాతవార్త నరసాపురం : నరసాపురం జనసేన పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ కు ఆదివారం ఆశ వర్కర్స్ యూనియన్( సిఐటియు) ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు తెలగంశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ కనీస వేతనం 26వేలు ఇవ్వాలని గతంలో చేసిన ఆందోళన ఫలితంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను మినిట్స్ కాపీని కూడా ఎమ్మెల్యే కి అందజేశామని తెలియజేశారు.సీఐటీయూ నరసాపురం పట్టణ కార్యదర్శి పొన్నాడ రాము మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఆశ యూనియన్ నాయకురాలు ఎండీ బేగం మాట్లాడుతూ అసెంబ్లీలో ఆశాల సమస్యల మీద చర్చించి సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. సిఐటియు పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ ఆశ వర్కర్లు చాలా కాలంగా ప్రజానీకానికి వివిధ రకాల సేవలను అందిస్తున్నారని అయినప్పటికీ వారి సేవలను ప్రభుత్వం గుర్తించడం లేదని అన్నారు. ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ ఆశ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు



# బెంగాలీ కార్మికుడకు పాముకాటు,

## పరామర్శించిన సిపిఎం నాయకులు

పెనుమంట్ర, జూలై-21, ప్రభాతవార్త: పొట్ట చేత పట్టుకుని పొలం పనుల కోసం ఆంధ్రప్రదేశ్ వస్తున్న బెంగాలీ కార్మికులకు ప్రాణానికి భద్రత లేకుండా పోయింది. ఆదివారం పెనుగొండ మండలం దేవ గ్రామంలో పంట చేను ఊడ్పుల కోసం ఆకుతీస్తున్న కార్మికుని వేలిపై రక్తపింజరి కాటు వేసింది. దీంతో అతనిని పెనుగొండ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో డాక్టర్లు వైద్యం అందిస్తున్నారు. ఈ విషయం తెలిసి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కేతా గోపాలన్ కార్మికుడిని పరామర్శించడానికి ఆసుపత్రికి వెళ్లారు. అనంతరం ఆసుపత్రి వైద్యులు డా. పి భాస్కర రావును కార్మికుడి పరిస్థితిని అడిగి తెలుసుకునే క్రమంలో రక్త పింజర పాము విషపూరితమైందని అన్నారు. పాము కాటుకు గురైన కార్మికుని వేలు రెండు అంగుళాలు విష ప్రభావంతో నల్లబడిందని అవసరమైన తక్షణ వైద్యం అందిస్తున్నామని తెలిపారు. విష ప్రభావానికి మెదడు, మూత్రపిండాలు దెబ్బతినవచ్చని రక్తపువాంతులు కూడా చేసుకోవచ్చునని తెలిపారు. శరీరంలోకి వెళ్లిన విష ప్రభావాన్ని అంచనా వేసి అవసరమైన వైద్య సహకారం కోసం ఇతర ఆసుపత్రులకు సూచిస్తామన్నారు. ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడుతూ ఇటీవలే వడలి గ్రామ సమీపంలో పాము కాటుకు గురైన బెంగాలీ కార్మికుడు మృతి చెందాడని, ఇతను రెండో వ్యక్తన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాము కాటుకు గురవుతున్న బెంగాలీ కార్మికులకు ఇన్సూరెన్స్ పథకం ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్ వెంకటేశ్వరరావు, నాగిశెట్టి గంగారావు, చిలుకూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## ఐటీడీఏ పీవోగా హరిత



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : కోట రామచంద్రాపురం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా డి.హరిత నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం రాత్రి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ దవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీయూఎఫ్ఐడీసీ) మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న హరితను ఐటీడీఏ పీవోగా నియమించారు. ప్రస్తుత పీవో ఎం.సూర్యతేజ నెల్లూరు మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ అయ్యారు.

## జంగారెడ్డిగూడెంలో అవిస్ ఆసుపత్రి వారిచే ఉచిత వైద్య శిబిరం

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ప్రతిభ స్కూలు వద్ద హైదరాబాద్ అవిష్ ఆసుపత్రి డాక్టర్లచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రత్యేకంగా వెరికోస్ వెయిన్స్ (ఉబ్బిన సిరలు) గురించి రోగులకు పరీక్షించి సలహాలిచ్చారు. ఈ వైద్య విబిరానికి 72మంది రోగులు హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు. ఈ వైద్య శిబిరాన్ని ప్రతిభ స్కూలు కరస్పాండెంట్ కాసర సత్యనారాయణరెడ్డి ప్రారంభించారు. మానవత మండల గౌరవ చైర్మన్ ఆకుల ధర్మరాజు, ప్రధాన కార్యదర్శి మహంకాళి రంగప్రసాద్, ఉపాధ్యక్షుడు అల్లూరి రామకృష్ణ, కార్యదర్శి పల్లి వెంకటరెడ్డి, కోశాధికారి యిమ్మంది మురళీమాధవరావు, ఈసీ మెంబర్లు మొగలినీడి శ్యామ్, భరద్వాజ రామకృష్ణ, కాసగాని సత్యనారాయణ, కర్పూరం వెంకన్నబాబు, గద్దే సత్యనారాయణ, లంకా రఘురామ్, ఎల్ఐసీ కృష్ణమూర్తి, రమేష్, చిరంజీవులు మేఘన, దిలీప్ సూర్య తదితరులు పాల్గొన్నారు.



## ఏలూరు జిల్లా జేసీగా ధాత్రిరెడ్డి



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పాడేరు సబ్ కలెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న పి.ధాత్రిరెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం జేసీగా ఉన్న బి.లావణ్య దేవిని సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వం శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. పూర్వపు ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌కు ఐఏఎస్ బదిలీల్లో రాష్ట్ర & ప్రభుత్వం ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ సెక్రటరీగా పోస్టింగ్ ఇచ్చింది.

## దానాల్లోకెల్లా అన్నదానం విశిష్టమైనది



భీమవరం జులై 21 ప్రభాతవార్త : గురుపౌర్ణమి ప్రభుత్వ ఆసుపత్రి రోడ్ లోని శ్రీప్రసన్న శిరిడి సాయిబాబా ఆలయం వద్ద బాబావారికి విశిష్టమైన పూజాదికాలు అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. వన్ టౌన్ ఎస్సై మాణిక్యమ్మ ప్రారంభించి మాట్లాడుతూ దానాల్లోకెల్లా అన్నదానం విశిష్టమైనదని, అటువంటి కార్యక్రమం సాయిబాబా వారి సన్నిధిలో నిర్వహించడం,ల్ దాతలు భక్తులు సహకరించడం ఎంతో పుణ్యకార్యమని అన్నారు. ఆలయ అధ్యక్ష ,కార్యదర్శులు ఎంవిఆర్ అప్పాజీ, నీలాతి రమేష్ లు మాట్లాడుతూ ప్రతి ఏటా గురుపౌర్ణమి సందర్భంగా అన్న సమారాధన కార్యక్రమం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. అల్లు శ్రీనివాస్ మాట్లాడుతూ స్వర్గీయ నీలాతి దాలయ్య నిర్మించిన ప్రసన్న శిరిడి సాయిబాబా ఆలయం నిరు పేదలకు వరమని, ప్రతి రోజు పేదలకు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారని అన్నారు. అనంతరం 1000 మందికి పైగా భక్తులు అన్న ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో నీలాతి నీలవేణి, కొండ్రు శ్రీను, చాముండేశ్వరరావు, నీలాతి దశరథ తదితరులు పాల్గొన్నారు.

## ముంపు బాధితులకు ఆహారం పంపిణీ

జీలుగుమిల్లి, జూలై-21, ప్రభాతవార్త: వేలేరుపాడు మండలంలోని తుఫాను ప్రభావంతో వరద ముంపుకు గురైన సుమారు 500 కుటుంబాలకు ఆహారం బిస్కెట్లు. రొట్టెలు మంచినీళ్ల ప్యాకెట్లను పంపిణీ చేసినట్లు జీలుగుమిల్లి శ్రీ జగదాంబ తల్లి ట్రాలీ ఆటో ఓనర్స్ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గెడ్డం జనార్ధన్ తెలిపారు. ఆదివారం ఆయన జీలుగుమిల్లిలో మాట్లాడుతూ వరద బాధిత కుటుంబాలను ఆదుకోవడానికి మా యూనియన్ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. బాధితులను ఆదుకోవడానికి మానవతవాదులు మరింత మంది ముందుకు రావాలని కోరారు. ఈ సేవా కార్యక్రమంలో సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి జనార్ధన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ నాగరాజు, ట్రెజరర్ దారా మనోజ్ కుమార్, సెక్రటరీ గుడ్ల రాంబాబు, జాయింట్ సెక్రటరీ నరసింహా, సభ్యులు సునీల్, శ్రీనివాస రెడ్డి, ప్రసాద్, రవి, పుల్లారావు,వాసా శ్రీను, మేకల ఆనంద్, సాయి, ప్రసన్న కుమార్, పిట్టా సుందర్రావు, మెడబలిమి శ్రీను, మోహన్, జుత్తుగా జగన్, యాసిన్, మోయేటి శ్రీనివాసరావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యుదాఘాతానికి మృతి చెందిన కార్మికునికి ఎమ్మెల్యే నివాళులు



అత్తిలి - జులై 21 ( ప్రభాత వార్త ):విధుల నిర్వహణలో విద్యుత్ షాక్ తగలి మృతి చెందిన మున్సిపల్ పారిశుధ్య కార్మికులు శ్రీను కుటుంబ సభ్యులను తణుకు శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ పరామర్శించి వారికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంకిత భావంతో పనిచేసే సిబ్బందిలో ఒకరైన శ్రీను అకాల మరణం బాధాకరమని అన్నారు. ప్రభుత్వం తరుపున వారి కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు. ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ నుండి వచ్చే పది లక్షల ఎక్షగ్రేషియా తో పాటుగా తెలుగుదేశం పార్టీ తరుపున 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నట్టుగా తెలిపారు. వారి కుటుంబానికి ఇళ్ల స్థలం , కుటుంబం లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాధికారులు తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల నాయకులు పాల్గొన్నారు

# తమ్మిలేరుకు వరద ఉధృతి

## - తమ్మిలేరుకు ఇన్ఫ్లో 3800 క్యూసెక్కులు



చాట్రాయి, జులై21, ప్రభాతవార్త : గత వారం రోజుల నుండి తెలంగాణా రాష్ట్ర లో ఎడతెరుపు లేకుండా కురుస్తున్న వానలకు తమ్మిలేరు వాగులు పొంగిపొర్లుతున్నాయి.తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాలో వర్షం అత్యధికంగా పడుతుండటంతో బేతుపల్లి చెరువుకు అలుగుపడి వరద రావడం మొదలైంది. మండలంలోని చిన్నంపేట దగ్గర వరద అధికంగా వస్తోంది. అయితే తమ్మిలేరుకు 3800 క్యూసెక్కులు వరద వస్తోందని తమ్మిలేరు ఏ. ఇ. పరమానందం తెలియజేస్తున్నారు. దీనివల్ల పెద్ద ప్రమాదం ఏమీ లేదని తమ్మిలేరుకు ఇప్పుడిప్పుడే నీరు చెరుకుంటోందని రాబోయే రెండు మూడు రోజుల్లో తమ్మిలేరుకు పుష్కలంగా నీరు వచ్చే అవకాశాలు ఉన్నట్టు అధికారులు తెలియజేస్తున్నారు. అయితే తమిళనాడు వద్ద 345 అడుగులు నీరు నిల్వ ఉందని ఆయన చెప్పారు. అయితే రాకపోకలకు పెద్దగా ప్రమాదం లేకపోయినప్పటికీ అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. తమ్మిలేరు వద్ద 24 గంటలు అధికారులు పర్యవేక్షిస్తున్నారని ప్రస్తుతానికి ఎటువంటి ప్రమాదం లేదని ఆయన చెప్పారు. తమ్మిలేరు వద్ద ఉన్న పరిస్థితిని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియజేస్తున్నట్లు ఏఈ తెలిపారు. ఇదిలా ఉండగా మండలంలో అన్ని గ్రామాల్లో వర్షాలు కురుస్తుండడంతో జాగ్రత్తలు పాటించాలని అవసరమైతే తప్ప బయటికి రావద్దని తహసిల్దార్ మసూద్ మహమ్మద్ అలీ కోరారు.



## ఇరగవరం మండలం లో నీట మునిగిన చేలను పరిశీలించిన ఎమ్మెల్యే .

అత్తిలి - జులై 21( ప్రభాత వార్త ): గత 3 రోజులు గా కురుస్తున్న భారీ వర్షాల కు ఇరగవరం మండలం ఇరగవరం, అర్జునుడుపాలెం, కంతేరు, కాకిలేరు , పేకేరు గ్రామాలలో నీట మునిగిన పంట పొలాలను తణుకు శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆరిమిల్లి మాట్లాడుతూ వరి సాగు కోసం రైతులు పదివేల రూపాయల నుండి సుమారు ఇరవై వేల రూపాయలు పెట్టుబడి పెట్టారని గత ప్రభుత్వం లోని డ్రైనేజీ లకు సంబంధించి రీ సిల్టింగ్ పనులు చేయకపోవడంతో డ్రైనేజి లు నిండిపోయి పొలాలలోకి నీరు వస్తున్న పరిస్థితి నెలకొందని అన్నారు. పంట నష్ట వివరాల గురించి రైతులను అడిగి తెలుసుకొని ప్రభుత్వం నుండి సహాయం అందేలా చూస్తామని రైతులకు భరోసా కల్పించారు. రాబోయే వేసవి లో రీ సిల్టింగ్ చేసే కార్యక్రమం చెప్పడతామని తెలిపారు. ప్రభుత్వ అధికారులు ,తెలుగుదేశం ,జనసేన, బిజెపి పార్టీల నాయకులు రైతులు పాల్గొన్నారు..



## ముంపు ప్రమాద బాధితులను ఆదుకోవడం మానవ ధర్మం
### - ఎమ్మెల్యే అంజిబాబు

భీమవరం జులై 21 ప్రభతవార్త : అనార్థులను ముంపు ప్రమాద బాధితులను ఆదుకోవడమే మానవ ధర్మమని, మనవసేవయే మాధవసేవ అని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మెంటేవారి తోటలోని 2వ వార్డు, 38,39వ వార్డులోని ముంపు ప్రమాద బాధితులకు శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఆహార పొట్లాలను ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా అందించారు. భీమవరంలో దాతలకు కొదవలేదని, ఎటువంటి కష్టం వచ్చిన ముందుకు వచ్చి సహకారం అందిస్తున్నారని అన్నారు. దాతలను సమకరుస్తున్న శ్రీవిజ్ఞానవేదికను ఎమ్మెల్యే అంజిబాబు అభినందించారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ స్వర్గీయ కనుమూరు వెంకట నరసమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు కనుమూరు రామకృష్ణంరాజు, గోపాలరాజు సౌజన్యంతో 200 మంది ముంపు బాధితులకు ఆహార పొట్లాలు, లక్కు సురేష్ సౌజన్యంతో దుర్గపురంలోని రెండు వార్డులోని 80 మందికి ఆహార పొట్లాలను అందించామని, రెండు రోజులపాటు వారికి ఆహార పొట్లాలను



అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏం శ్యామల, విఆర్వో శ్యామ్, దాతలు కనుమూరు వెంకట నరసమ్మ బంధువులు, కట్టా నరసింహస్వామి, నరహరిశెట్టి కృష్ణ, లక్కు సురేష్, పొత్తూరి బాపిరాజు, ఎఎంసి మాజీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు ఎద్దు ఏసు పాదం, మెంటే గోపి, విజ్జురోతి రాఘువులు తదితరులు పాల్గొన్నారు.

## మంచి కార్యక్రమాలతోనే దైవానుగ్రహం .. ఎమ్మెల్యే అంజిబాబు

భీమవరం జులై 21 ప్రభతవార్త : భీమవరం గునుపూడి నల్లం వారి తోటలోని శ్రీఉమా సోమేశ్వర నగర్ కుటుంబ సభ్యులు అందరూ కల్సి గునుపూడి గ్రామ దేవత శ్రీఆదిలక్ష్మి, రాజ్యలక్ష్మి, పోలేరమ్మ అమ్మ వార్లకు ఆషాఢ మాస సారెను సన్నాయి మేళంతో ఊరేగింపుగా బయలు దేరి సారె ను సమర్పించారు. ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) పాల్గొని మంచి కార్యక్రమాలతోనే దైవానుగ్రహమని, ఇటువంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న కాలనీ వాసులను అభినందించారు. అనంతరం ఆదిలక్ష్మి దేవస్థానంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కోటికలపూడి గోవిందరావు, శ్రీఉమా సోమేశ్వర నగర్ కుటుంబ సభ్యులు యర్రంశెట్టి వాసు, రామాయణం సత్యనారాయణ, కొప్పినేని పండు, బాదరాల పుల్లేశ్వరరావు, పులఖండం శశిధర్ బ్రహ్మాజీ, మేళం చిన్ని, గాదం సత్యనారాయణ పాల్గొన్నారు



## అఘోరీ ఆశీస్సులు పొందిన ఎమ్మెల్యే ఆరిమిల్లి



అత్తిలి – జులై 21 ( ప్రభాత వార్త):గురుపూర్ణిమ పర్వదినం సందర్బంగా అఖిల భారతీయ అఘోర్ అఖాడా (ఉజ్జయిని), డా. రాజేష్ నాథ్ జీ అఘోరీ , వారి శిష్యబృందం ఆధ్వర్యంలో తణుకు పట్టణంలోని ఏర్పాటు చేసిన గురు పూర్ణిమ మహెూత్సవ్ కార్యక్రమం లోతణుకు శాసన సభ్యుడు ఆరిమిల్లి రాధాకృష్ణ పాల్గొన్నారు. ఎమ్మెల్యే స్వామి జీ ఆశీస్సులు తీసుకున్నారు. పట్టణ టీడీపీ అధ్యక్షుడు కలగర వెంకట కృష్ణ , మాజీ కౌన్సిలర్ మల్లి న రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సీసలి సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు

కాళ్ల జూలై 21(ప్రభాతవార్త) : సీసలి శిరిడి సాయిబాబా దేవాలయంలో గురు పౌర్ణమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండి బాబా వారికి విశేష అభిషేకాలు నిర్వహించారు. 3000 కశాలు 6000 లీటర్ల పాలతో బాబా వారికి క్షీరాభిషేకం, రూపాయి బిళ్ళలతో బాబా వారికి అభిషేకం చేశారు. భక్తులు పూజ అనంతరం స్వయంగా బాబా వారికి క్షీరాభిషేకం చేసుకొనే విధంగా అవకాశం కల్పించడంతో భక్తులంతా ఆనందో త్సహాలతో బాబా వారికి క్షీరాభిషేకం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ తోరం అనంతలక్ష్మి సత్యవతి దేవి మాట్లాడుతూ తెల్లవారుజాము నుండి బాబా వారికి విశేష పూజలు అభిషేకాలు నిర్వహించారన్నారు . ఆలయ వ్యవస్థాపకులు తోరం త్రినాధ బాబు ఆశయమేరకు దేవాలయంలో అన్ని కార్యక్రమాలు భక్తులు, దాతల సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నామన్నారు. ఆలయ అభివృద్ధికి



సహాయ సహకారాలు అందిస్తున్న దాతలకు భక్తులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్ కి చెందిన మల్లికార్జునరావు పావని దంపతులచే అన్న సమారాధన కార్యక్రమంలో నిర్వహించాలన్నారు.

# నూకాలమ్మ వారికి
## చండీ హెూమం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణంలోని నూకాలమ్మ అమ్మవారి దివ్య సన్నిధిలో ఆషాడ పౌర్ణమి పురస్కరించుకొని 65వ చండీ హెూమం అత్యంత వైభవంగా శాస్త్రోక్తంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ చండీ హెూమంలో పి.భవానీప్రసాద్ శివజ్యోతి దంపతులు, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి నర్మద దంపతులు మరియు రావి రామకృష్ణ – యశోదారాణి దంపతులు ఉభయదరులుగా వ్యవహరించారు. ఆద్యాత్మికవేత్త తిప్పాభట్ల రామకృష్ణ మాస్టర్ మాట్లాడుతూ చండీ హెూమం విశిష్ఠత అమ్మ వారి అనుగ్రహం మరియు ఆలయ కమిటీ వారి ఆలయ నిర్మాణ నిర్వహణ గురించి తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ మాట్లాడుతూ ఆషాడ పౌర్ణమి, వ్యాస పూర్ణిమ మరియు గురు పౌర్ణమి గా నిర్వహించుకుంటూ ఉంటామని అన్నారు.ఆలయ నిర్మాణంలో అనుక్షణం వెన్నంటి ఉండి నడిపించిన శ్రీ బాలా త్రిపుర సుందరి పీఠం వ్యవస్థాపక నిర్వాహకులు బ్రహ్మశ్రీ గరిమెళ్ళ వెంకటరమణ శాస్త్రి గారికి, ఈమని శశి కుమార్ గారికి మరియు ఆలయ నిర్మాణం చేసిన తర్వాత అనేక కార్యక్రమాలకు విచ్చేసిన సద్గురువులందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఆలయ నిర్మాణం ద్వారా భక్తులందరికీ ఆధ్యాత్మిక పదం వైపు నడిచే సద్భాగ్యం కలిగిందన్నారు. ప్రతి సంవత్సరం అనేక విశేష కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తులందరూ అమ్మ వారి అనుగ్రహానికి పాత్రులయ్యేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అమ్మవారికి అత్యంత ప్రీతికరమైన శ్రావణమాస ఉత్సవాలకు భక్తులందరూ హాజరై అమ్మవారి సేవలో తరించాలని కోరారు. ఆలయ కమిటీ సభ్యులు శ్రీ నూకాంబిక సేవా బృందం సభ్యులు మరియు గ్రామ భక్త మహా జనులు పాల్గొని భక్తులకు యే విధమైన ఇబ్బందీ లేకుండా చూచి ప్రసాద వితరణ చేసి కార్యక్రమాలను విజయవంతం చేశారు అని తెలియజేశారు.

## పార్టీకి కష్టపడిన ప్రతీ వారికి అండగా ఉంటా - ఎంపీ మహేష్కుమార్



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : పార్టీలో కష్టపడిన ప్రతీ నాయకునికి కార్యకర్తలకు అండగా ఉంటానని ఏలూరు ఎం.పీ పుట్టా మహేష్కుమార్ తెలిపారు. ఏలూరు ఎం.పీగా భారీ మెజార్టీతో గెలిచిన తర్వాత మొదటిసారిగా విచ్చేసి అల్పాహార విందును స్వీకరించారు. ఈ సందర్భంగా పట్టణ వాసులు పలువురు వినతి పత్రాలు అందజేశారు. వీటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎం.పీ మహేష్కుమార్, చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్కుమార్ ఆదేశాలు జారీ చేశారు. పట్టణ టీడీపీ నాయకులు కొండ్రెడ్డి కిషోర్, కాకర్ల కిషోర్, చిట్టూరి సతీష్, చిట్టూరి దశరథ్, ఆలపాటి నాని, ఇనుగడప రామాంజనేయులు, కూచిపూడి రమేష్ తదితరులు రూ. 1.20లక్షలు పోలవరం నియోజకవర్గం వేలేరుపాడు మండలం తుపాను వరదల వల్ల ముంపునకు గురైన వారికి ఆర్థిక సాయాన్ని ఎమ్మెల్యే రోషన్కుమార్ చేతుల మీదుగా ఎం.పీ మహేష్కుమార్కు అందజేశారు. టీడీపీ నాయకులు పరిమి సత్తిపండు, పెనుమర్తి రామ్కుమార్, చెరుకూరి శ్రీధర్, మద్దిపాటి నాగేశ్వరరావు, గుమ్మడి ప్రసాద్, పాతూరి అంబేడ్కర్, చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, బొబ్బర రాజ్పాల్, అబ్బిన దత్తాత్రేయ, కరుటూరి రమాదేవి, శింగారపు జ్యోతి, పగడం సౌభాగ్యవతి, గెడా సుబ్రహ్మణ్యం, కొంచాడ ప్రసాద్, యాకూబ్, బీజేపీ, టీడీపీ, జేసన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తణుకు పట్టణ స్వర్ణకార సంఘ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ.



అత్తిలి – జులై 21 ( ప్రభాత అర్త ): తణుకు పట్టణ స్వర్ణ కార సంఘం ఎన్నికల నిమిత్తం 4 సెట్ల నామినేషన్లు దాఖలైనట్లు జిల్లా స్వర్ణ కార సంఘం ఎన్నికల అధికారి పట్నాల శేషగిరిరావు తెలిపారు. ఈ నెల 28 న ఇండియన్ మెడికల్ హాల్ లో సంఘం ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి నల్లగొండ రామకృష్ణ కీర్తి శివ ప్రసాద్ , గురజాపు శ్రీనివాసరావు , పొడుగు సురేష్ నాగుమల్లి గణేష్ తదితరు పాల్గొన్నారు. మొత్తం 2 వందలమంది సభ్యులు ఎన్నికల లో పాల్గొంటారు.

## సద్గురు సాయినాధుడను దర్శించుకున్న అంగర, మేక



పోడూరు, జులై 21,ప్రభాతవార్త: పాలకొల్లులో వేంచేసి ఉన్న శ్రీ సద్గురు సాయినాధుడను గురు పౌర్ణమి సందర్భంగా మాజీ శాసన మండల సభ్యులు అంగర రామ్మోహన్ రావు, మేకా శేషుబాబు వేరువేరుగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురు పౌర్ణమి రోజున బాబా వారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగ్గా ఉందన్నారు. సాయి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరి ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పరిషత్ అధ్యక్షులు అవతార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా నియోజకవర్గ ఇన్చార్జి గోపి పరామర్శ



పోడూరు, జులై-21,ప్రభాత వార్త : పెనుమదం గ్రామానికి చెందిన వైకాపా సీనియర్ నాయకుడు బొడ్డు బాబి ఇటీవల రహదారి ప్రమాదంలో గాయాలపాలయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం వైకాపా పాలకొల్లు నియోజకవర్గ ఇన్చార్జి గుడాల శ్రీహరిగోపాలరావు(గోపి) పెనుమదం ఆయన స్వగృహంలో పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డీసీసీబీ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, నాయకులు విల్సన్బాబు, కొల్లు వెంకట్రావు, అడబాల సత్తిబాబు, సురేష్ కోరుకొండ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాఠశాలలకు సెలవు

ఏలూరు సిటీ, ప్రభాతవార్త : జిల్లాలో కురుస్తున్న వర్షాలు, వరదలు కారణంగా ఈ నెల 22వ తేదీ సోమవారం ఏలూరు జిల్లా కలెక్టరేట్ లో జరగవలసిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ మీకోసం రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. ఆలాగే మండల, డివిజన్ స్థాయిలో జరగవలసిన ప్రజా సమస్యలు పరిష్కార వ్యవస్థ(మీకోసం) రద్దు చేస్తున్నట్లు తెలిపారు.

## జగన్మోహన్రెడ్డి ప్రభుత్వమే పూర్తి బాధ్యత



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : వేలేరుపాడు మండలంలోని పెదవాగు ప్రాజెక్టుకు గండి పడటానికి గతంలో మన రాష్ట్రానికి పరిపాలించిన జగన్మోహన్రెడ్డి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మంతెన సీతారాం ఆరోపించారు. వేలేరుపాడు మండలంలో ఆదివారం మంతెన సీతారాం, రాష్ట్ర నాయకులు ఎం.హరిబాబు, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డీఎన్వీడీ.ప్రసాద్, తెల్లం రామకృష్ణ తదితరులు బృందంగా ఏర్పడి పర్యటించారు. తుపాను వల్ల, ప్రాజెక్టుకు గండి వల్ల నష్టపోయిన బాధితులను వారు పరామర్శించారు. అనంతరం స్థానిక సీపీఎం కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో అక్కడ నెలకొన్న దుర్భర పరిస్థితులను వివరించారు. తక్షణమే ప్రభుత్వం నిర్వాసితులకు నిత్యావసర సరుకులు అందించాలని, వసతి గృహాలు ఏర్పాటు చేయాలని, తక్షణ సమాయం కింద రూ. 10వేలు పరిహారం ఇవ్వాలని, ప్రతీ కుటుంబానికి గ్యాస్ సౌకర్యం కల్పించాలని, నిత్యావసర వస్తువులతో పాటు బట్టలు తదితర సామాగ్రిని అందజేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో స్థానిక సీపీఎం మండల కార్యదర్శి జీవరత్నం, పసల సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

## దువ్వలో ముంపు ప్రాంతాలను పరిశీలించిన బీజేపీ నాయకులు.

అత్తిలి – జులై 21( ప్రభాత వార్త ):తణుకు రూరల్ మండలం దువ్వ గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు దాసరి వెంకటస్వామి పరివేక్షణ లో భారతీయ కిసాన్ మోర్చా స్టేట్ ఉపాధ్యక్షులు తోట గంగ రాజు , జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు దాసరి బాబి , జిల్లా ప్రధాన కార్యదర్శి మండల కిషన్ మోర్చా అధ్యక్షుడు మణికంఠ ,గ్రామ అధ్యక్షుడు రామకృష్ణ, జనసేన టిడిపి బిజెపి కూటమి నాయకులతో కలిసి గత నాలుగు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఎర్రకాలువ పొంగి మునిగిన ప్రాంతాలను సందర్శించారు. వరద రూపంలో గ్రామంలోకి కి నీరు రావడంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం కాగా సుమారుగా 6 వేల ఎకరాల



వ్యవసాయ ఆయికట్టు నీట మునిగినట్లు రైతులు తెలిపారు. రైతుల నుండి సమస్యలు తెలుసుకుని ఉన్నతాధికారులకు తెలియజేస్తామని వారు తెలిపారు.

# గోదావరి నీటి మట్టం పెరుగుతుంది
## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ..
## - జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి



భీమవరం జులై 21 ప్రభాతవార్త :భారీ వర్షాలు, వరదలు మూలంగా తలెత్తే పరిణామాలను పక్కా ప్రణాళికతో సమర్ధవంతంగా ఎదుర్కొంటూ ఎటువంటి ప్రాణ, ఆస్తి, పశు నష్టం జరుగకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నామని ప్రజలంతా మరింత అప్రమత్తంగాతో ఉండాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లాలో గోదావరి నది పరివాహక మండలాలు, లంక ప్రాంతాలు నరసాపురం, మొగల్తూరు, యలమంచిలి, ఆచంట, పెనుగొండ మండలాలపై ఎక్కువ దృష్టి పెట్టామన్నారు. ప్రస్తుతం వర్షాలు ప్రభావం తగ్గుతున్నను, ఎగువన కురుస్తున్న వర్షాలు వలన వరదల రూపంలో జిల్లాకు ప్రమాదం వచ్చే అవకాశం ఉందని, అధికార యంత్రాంగాన్ని సంసిద్ధులను చేసామని, ప్రజలంతా అప్రమత్తంగా ధైర్యంగా ఉండాలన్నారు. వరదలు, వర్షాలు మరింత పెరిగితే ముంపుకు గురయ్యే గ్రామాల్లోని ప్రజలను పునరావాస కేంద్రాలకు వచ్చుటకు సిద్ధంగా ఉండాలన్నారు. ఇప్పటికే తుఫాన్ రక్షిత భవనాలు, ప్రభుత్వ భవనాలు సిద్ధం చేశామని, ప్రజలంతా పునరావాస, సురక్షిత ప్రాంతాలకు రావాలని జిల్లా కలెక్టరు కోరారు. పునరావాస కేంద్రాలకు తరలించే ముందుస్తు కార్యాచరణ అమలు జేసేందుకు ఆయా కేంద్రాల్లో అవసరమైన బియ్యం, గ్యాస్, కూరగాయలు, నూనె, పప్పు, కొవ్వొత్తులు, తదితర వాటిని, అధికారులు, సిబ్బందితో సిద్ధం చేశామన్నారు. విద్యుత్తు సరఫరాకు అంతరాయం లేకుండా జనరేటర్లను సిద్ధం చేసుకోవాలన్నారు. భద్రాచలం, ధవలేశ్వరం గోదావరి నీటిమట్టాలు, రోజూ కురుస్తున్న వర్షాల పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎక్కడైనా ఏదైనా సమస్య ఉత్పన్నమైతే అధికారులు ఎటువంటి సంకోచం లేకుండా ముందు పరిష్కారం చూపి, తర్వాత తమ దృష్టికి తీసుకురావాలన్నారు. గోదావరి పరివాహక ఏటిగట్లను నిరంతరం నిఘా పెంచాలని, ఎక్కడైనా బలహీనంగా అనుమానాలు ఉన్నచో యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. ఇసుక బస్తాలు, సర్వే భాదులు, వేదురు తడికలు, తదితర సామాగ్రి, సిబ్బందిని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. పునరావస కార్యక్రమంలో బాగంగా ప్రతి హ్యాబిటేషన్, ప్రతి పునరావాస కేంద్రానికి నియమించిన నోడల్ అధికారుల వివరాలను అందించాలన్నారు. పునరావాస కేంద్రాలలో త్రాగునీరు, భోజన ఏర్పాట్లును, జనరేటర్లు, మెడికల్ క్యాంపులు, సిబ్బంది, సిద్ధం చేయాలన్నారు. గోదావరి వరదే కాకుండా జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలు దృష్ట్యా అన్ని మండలాల తహాశీల్దార్లు కూడా నిరంతరం ప్రత్యేక పర్యవేక్షణ, ప్రతి డివిజిన్ ఆర్డీవో కార్యాలయాలు, అన్ని మండల తహాశీల్దార్లు కార్యాలయాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాలు మూలంగా సంభవించే పరిస్థితులను అంచనావేస్తూ దానికి అనుగుణంగా చర్యలు వెనువెంటనే తీసుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో బాధ్యతగల సిబ్బందిని లైజన్ అధికారిగా నియమించాలని, మండల అధికారులు, సిబ్బంది ఆయా గ్రామాల్లో మాకాం వెయ్యాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అవసరమైన చోట మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసుకోవాలని, ముఖ్యంగా పాము కాటు, కుక్క కాటు మందులు తప్పనిసరిగా ఉండాలన్నారు. వర్షాకాల సీజన్ లో ఎక్కువ విద్యుత్తు షాక్ కు గురౌతున్న సంఘటనలు తలెత్తే అవకాశాలు ఉన్నాయని, ఇందుకు సంబంధించి విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. షట్టర్లు, గేట్లు, అవుట్ ఫాల్ స్లూయిజ్లు వంటి పనితీరును ఎప్పటి కప్పుడు పరిశీలిన చెయ్యాలని కన్జర్వెన్సీ అధికారులను ఆదేశించామన్నారు. లంక గ్రామాలు ఉన్న జిల్లాలో బోట్స్ మెన్స్ సొసైటీలను, మత్స్య కారులను అప్రమత్తం చేయడం జరిగిందని తెలిపారు.వారి పడవలు, వలలు, ఇతర పనిముట్లను భద్రపరుచు కునేలా, ఎవరూ చేపల వేటకు వెళ్లకుండా చూడాలని, అనధికార పడవలు గోదావరి, కాలవలపై వెళ్ళనీయ్యవద్దని, వేట బోట్లను సముద్రంలోకి వెళ్లకుండా చూడాలని మత్స్య శాఖ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. ఎన్డిఆర్ఎఫ్, యస్డిఆర్ఎఫ్ బృందాలను జిల్లాలకు చేరుకోవాలని ఆదేశించామన్నారు. వరద ముంపు ప్రాంతాలలో నెలలు నిండిన గర్భిణీ స్త్రీలను, దీర్ఘవ్యాధిగ్రస్తులను, బెడ్ రెస్ట్ తీసుకుంటున్న పేషెంట్లను గుర్తించి అవసరమైతే దగ్గరలో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్లో జాయిన్ చేయాలని ఆదేశించామన్నారు. అనుకోని ఇబ్బందులు తలెత్తితే సమర్థ వంతంగా ఎదుర్కొనేందుకు అన్ని విధాలుగా సన్నద్ధతగా ఉండేలా అధికార యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి తెలిపారు.

## ఏలూరు జిల్లాలో భర్త ఎస్పీ...భార్య జేసీ

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ఏలూరు జిల్లాకు అరుదైన గౌరవం దక్కింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన గత 50 ఏళ్ళలో భర్త జిల్లా ఎస్పీగా, భానర్య జేసీగా నియమింపబడటం ఇదే ప్రథమం. ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్గా పి.ధాత్రిరెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం ఏలూరు ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ సతీమణి పి.ధాత్రిరెడ్డి జేసీగా నియమింపబడ్డారు. భర్త కిషోర్ ఐపీఎస్, భార్య ధాత్రిరెడ్డి ఐఏఎస్ పాడేరు జాయింట్ కలెక్టర్గా పనిచేస్తున్న ధాత్రిరెడ్డి ఏలూరు జిల్లాకు బదిలీ అయ్యారు. తెలంగాణాలోకి యాదాద్రి భువన గిరి జిల్లా చౌటుప్పల్ మండలం గుండ్లబావి గ్రామానికి చెందిన 2019లో ఐపీఎస్ను ఎంపికయ్యారు. ఐపీఎస్ శిక్షన పొందుతున్న సమయంలో ఆమె మరోసారి సివిల్స్ రాసి జాతీయ స్థాయిలో 43వ ర్యాంకు సాధించారు. దీంతో ఐపీఎస్కు ఎంపికయ్యారు. అంతకు ముందు డచ్ బ్యాంకులో ఆమె పనిచేశారు. ఐఐటీ ఖరగ్పూర్లో విద్యను అభ్యసించారు. ఐపీఎస్ అధికారి అయిన కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ సైతం ఐఐటీ ఖరగ్పూర్లో చదువుకున్నారు. భార్యభర్తలిద్దరు ఏలూరు





జిల్లాలో అటు ప్రభుత్వానికి, ఇటు ప్రజలకు ఉత్తమ సేవలందించి సమర్థులైన అధికారులుగా పేరు తెచ్చుకుంటున్నారని ప్రపజలు ఆనందిస్తున్నారు.

## ఏలూరు మానవత సంస్థకు స్థలాన్ని సమకూరుస్తా...!

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : స్వచ్ఛ:ద సాంఘీక సేవా సంస్థగా పేరొందిన మానవత స్వచ్ఛంద సంస్థకు ఏలూరు నగరంలో తన పదవీ కాలంలో కార్యాలయ భవన నిర్మాణానికి ప్రభుత్వం స్థలం సమకూరుస్తానని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి తెలిపారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా మానవత జిల్లా నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం ఏలూరులో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు తాడేపల్లి మోహనరావు అధ్యక్షత వహించారు. సమావేశంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బడేటి చంటి, మానవత వ్యవస్థాపకులు ఎన్.రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ఏలూరులోని మానవత సంస్థకు తన సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ప్రజోపకరమైన సేవలనుఅందించాలని కోరారు. మానవత వ్యవస్థాపకులు ఎన్.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మానవత సంస్థకు సభ్యులు సంఖ్య పెంచాలన్నారు. ఏలూరు నగరంలో కడప కన్నా అధిక సభ్యత్వాన్ని పెంచాలని కోరారు. మానవత నూతన కార్యవర్గాన్ని అభినందించారు. ఆయన




ఆధ్యాత్మిక ఉపన్యాసం అందరినీ ఆకట్టుకుంది. పూర్వపు జిల్లా అధ్యక్షుడు ఆలపాటి నాగేశ్వరరావు సభను నిర్వహించారు. తడికలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల యోగా విన్యాసాల ప్రదర్శన జరిగింది. పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నుంచి అన్ని మానవత సంస్థల వారు పాల్గొన్నారు.

**నూతన కార్యవర్గం :**

అధ్యక్షుడిగా దేవినేని భాస్కరరావు (ఏలూరు), ఉపాధ్యక్షులుగా బుద్ధరాజు వెంకటపతిరాజు (భీమవరం), కార్యదర్శిగా పోలవరపు దేవరత్నాకరరావు (ఏలూరు), సంయుక్త కార్యదర్శిగా పుల్లూరి సోమశేఖరాచార్యులు (చింతలపూడి), కోశాధికారిగా పసుపులేటి సాంబశివరావు (భీమడోలు) ఎన్నికయ్యారు. కార్యనిర్వాహక సభ్యులుగా సాయన సుబ్బారావు అత్యవసరం (తాళ్ళపూడి), వంగూరు హనుమంతరావు, విద్య (తణుకు), కర్రి నరేంద్రరెడ్డి, ఆరోగ్యం (పెనుగొండ), నౌడు వెంకట అచ్యుతరామారావు, అవగాహన (నిడమర్రు) ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని వ్యవస్థాపకులు ఎన్.రామచంద్రారెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. మానవత సంస్థకు విద్యానిధికి, తదితర కార్యక్రమాలను విరాళాలు అందజేశారు. నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించి సత్కరించారు.

# సాగు పరికరాలు బతుకునిచ్చాయి !



**చదువుకుందామంటే కుదర్లేదు. తోడుంటాడనుకున్న భర్త తాగుబోతయ్యాడు. ఎలాగోలా ఇంటిని నెట్టుకొస్తుంటే ఆయన కాస్తా దూరమయ్యాడు. అలాంటప్పుడు ఇంకెవరైనా అయితే కుంగిపోతారు. కానీ రమ్య.. వ్యాపారవేత్తగా మారి, ఎందరికో స్ఫూర్తిగా మారింది.**

కేరళలోని పన్నియూర్ అనే గ్రామం రమ్యది. సంప్రదాయాలకు విలువిచ్చే కుటుంబం. పైగా ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రం. అయినా ఎలాగోలా ఇంటర్ దాకా నెట్టుకొచ్చింది రమ్య. డిగ్రీలోనూ చేరింది. కానీ ఇంట్లోవాళ్లు చదువు చాలని చెప్పి, పెళ్లి చేశారు. భర్త తాగుబోతని కొద్దిరోజుల్లోనే తెలిసింది. అయినా తట్టుకుంది. ఇద్దరు పిల్లలు, ఖర్చులకూ భర్త డబ్బులు ఇవ్వడం మానేశాడు. కడుపున పుట్టినవాళ్లు ఆకలి అని ఏడుస్తోంటే చూడలేక స్థానికంగా ప్లాస్టిక్‌ను వేరు చేసే సంస్థలో చేరింది. కడుపు నిండుతోంది అనుకుంటే భర్తకి క్యాన్సర్ అని తేలింది. చికిత్సకు వచ్చే రాబడి సరిపోకపోగా కొత్తగా అప్పులయ్యాయి. అంత చేసినా భర్త దక్కలేదు. కూలీ పనితో ఇల్లే గడపాలా.. అప్పులే తీర్చాలా అని అర్థం కాలేదామెకు. కానీ పిల్లల కోసం ధైర్యం కూడగట్టుకుంది. అప్పుడే 'కుటుంబశ్రీ' తరఫున ఊళ్లో బిజినెస్ కన్సల్టెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. అది ఆమెలోచనను మార్చింది. పని కోసం వెతకడం కాదు, తనే సొంతంగా ఏదైనా చేయాలన్న ఆలోచన కల్పించింది.స్వయం సహాయక సంఘం నుంచి రుణం తీసుకుని 'ఫార్మర్స్ ఎట్ లాగిన్' ప్రారంభించింది రమ్య. ఇదో వ్యవసాయ పనిముట్లను తయారు చేసే సంస్థ. ఈ ఊళ్లో కమ్మరి వృత్తి చేపట్టిన తొలి అమ్మాయి తను. అందుకే తొలిరోజుల్లో ఊళ్లో వాళ్ల నుంచి చాలా వ్యతిరేకత మొదలైంది. ఇది అమ్మాయిలు చేసే పని కాదన్నారు. అన్నీ తట్టుకొని నిలబడిందామె. నాన్న, తాతలు కమ్మరి వృత్తి చేసేవారు. సొంతంగా ఏం చేయాలన్నప్పుడు నాకు తట్టిన పని అదే. అందుకే దాన్ని ఎంచుకున్నా, సంప్రదాయ పరికరాలే! రైతుల ఇబ్బందులు తెలుసు కాబట్టి, వారికి అనుగుణంగా వాటిని తీర్చిదిద్దా. నాగళ్లు, సాగు పరికరాలు, కలుపు తీసేవి, విత్తన పరికరాలు వంటివెన్నో తయారు చేసి పక్క ఊళ్లకు అమ్మా. అందరికీ నచ్చడంతో ఊళ్లోని వాళ్లూ తీసుకోవడం మొదలు పెట్టారు. పిల్లలకు పెట్టడానికి రూ.10 లేని స్థితి నుంచి చిన్నదైనా సొంతంగా వ్యాపారం చేసుకునే స్థాయికి వచ్చా. ఇప్పుడు పిల్లల భవిష్యత్తుపై బెంగలేదు. తక్కువ ఖర్చులో ఆధునిక వ్యవసాయ పనిముట్లు చేయాలనే ఆలోచనలో ఉన్నా' అంటోన్న 27 ఏళ్ల రమ్యా ఎంతోమందికి స్ఫూర్తిదాయకమే కదూ!

# పేదలకు ఉచిత విద్య, వైద్యం అందిస్తూ..



**పుట్టిపెరిగిన ఊరికి ఏదైనా చేయాలన్నది భర్త కల. దానికి శ్రీకారం చుట్టేలోపే ఈ ప్రపంచాన్ని వీడారాయన. అప్పటిదాకా తనకు తోడూనీడగా ఉన్న భర్త అకాల మరణాన్ని తట్టుకోలేకపోయారామె. కానీ బాధపడుతూ కూర్చోవడం కంటే ఆయన సంకల్పానికి జీవం పోయడమే ముఖ్యమనుకున్నారు.** సేవాకార్యక్రమాలు చేపట్టడమే కాదు.. రూ.4.50 కోట్ల విరాళంతో పేదలకు వైద్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. వెలగపూడి విజయలక్ష్మి. విజయలక్ష్మి స్వస్థలం యనమలకుదురు. ఏళ్ల క్రితమే విజయవాడలో స్థిరపడ్డారు. భర్త ఉమామహేశ్వరరావు చేయి తిరిగిన ఎలక్ట్రీషియన్. విజయవాడతోపాటు చుట్టుపక్కల 100 గ్రామాల్లో ఆయనకు మంచి పేరుంది. వ్యవసాయ బోర్ల మోటార్ల మరమ్మతులకు ఆయన్నే పిలిపించుకునేవారు. సొంత గ్రామానికి సరిగా వైద్య సేవలు అందట్లేదు. ఆసుపత్రి కట్టించి అక్కడి ప్రజలకు సాయపడాలి అనుకునే వారు ఉమామహేశ్వరరావు. ఇద్దరు పిల్లలూ అమెరికాలో స్థిరపడ్డారు. ఆయన పని నుంచి విరామం తీసుకున్నాక. ఆలోచనని ఆచరణలో పెట్టడానికి ఇదే మంచి సమయం అనుకున్నారాయన. తీరా ప్రయత్నం మొదలు పెడదాం అనుకుంటుండగా గుండెపోటుతో చనిపోయారు. ఆయన మరణాన్ని భార్య విజయలక్ష్మి తట్టుకోలేకపోయారు. భర్త ఆలోచనల్లోనే రోజంతా గడిపేవారు. మానసికంగా కుంగిపోయారు కూడా. భౌతికంగా ఎలాగూ దూరమయ్యారు. ఆయన ఆశయాన్నైనా బతికించాలి అనుకున్నారామె. ఇదే విషయాన్ని కొడుకులతో పంచుకున్నారు విజయలక్ష్మి. వాళ్లూ తమ మద్దతు తెలపడంతో సమాజసేవ చేయాలన్న నిర్ణయానికి వచ్చారామె. భర్త చనిపోయిన రెండు నెలలో వెలగపూడి ట్రస్టును ప్రారంభించారు. ఆపై యనమలకుదురులో ఆసుపత్రి నిర్మాణానికి ఏమేం కావాలో, ఎవరిని సంప్రదించాలో తెలుసుకుంటూ వచ్చారు. తొలి అడుగు స్థలం దగ్గరే సమస్య ఎదురైంది. సెంటు భూమి కనీసం రూ.20 లక్షలు పలికింది. ఎంత ప్రయత్నించినా అదీ ఊరికి దగ్గరగా దొరకలేదు. దీంతో ఊళ్లో ఉండే భర్త స్నేహితుడు సంగ నరసింహారావును సంప్రదించారు. ఆయన విషయాన్ని అప్పటి ఎమ్మెల్యే కొలుసు పార్థసారధి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన గ్రామ సచివాలయం ఆవరణలోని ఖాళీ స్థలంలో 36 సెంట్ల భూమిని కేటాయించడంతోపాటు కట్టబోయే ఆసుపత్రిని వైద్య, ఆరోగ్య శాఖ నుంచి పట్టణ ఆరోగ్య కేంద్రంగానూ మంజూరు చేయించారు. అలా ఏడాది క్రితం ఆసుపత్రికి శంకుస్థాపన జరిగింది. ఇటీవలే నిర్మాణమూ పూర్తయ్యింది. తాజాగా వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్యే బోడే ప్రసాద్‌ల ఆధ్వర్యంలో ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. దీని నిర్మాణానికి విజయలక్ష్మి రూ.4.50 కోట్లు విరాళంగా ఇచ్చారు. విజయలక్ష్మి ప్రయత్నంతో పది పడకల ఆసుపత్రి వైద్యాధికారి, స్టాఫ్‌నర్సులు, అయిదుగురు ఏఎన్ఎమ్‌లు, 28 మంది ఆశావర్కర్లు ప్రజలకు అందుబాటులోకి వచ్చారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వైద్యపరికరాలను ఆసుపత్రి కోసం తెప్పించారు. ఆవరణ చుట్టూ పచ్చదనానికీ ప్రాధాన్యమిచ్చారు. యనమలకుదురులో దాదాపు 50 వేల మంది జనాభా ఉంటే వీరిలో 80 శాతం పేదలే. గతంలో వీరంతా వైద్యసేవలకోసం పది కి.మీ. దూరంలోని పెనమలూరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాల్సి వచ్చేది. ఆసుపత్రి రాకతో ఊరికి ఆ బాధలు తప్పాయి. మాదీ మధ్య తరగతి కుటుంబమే. మావారు కష్టజీవి. స్వగ్రామానికి ఏదైనా చేయాలన్న ఆయన తపనని మా పెళ్లైన తొలినాళ్లలోనే గమనించా. మా పిల్లలిద్దరూ మెరిట్‌పైనే చదువుకొని స్థిరపడ్డారు. వారి అండతో మావారి ఆశయం పూర్తిచేయడం ఆనందంగా ఉంది అంటున్నారు విజయలక్ష్మి. అంతేకాదు, భర్తపోయిన రెండేళ్లలో ఊళ్లోని దేవాలయానికీ రూ.1.70కోట్లు విరాళమిచ్చారు. హైదరాబాద్‌లోని ఓ అనాథాశ్రమంలోని పదిమంది ఇంటర్ విద్యార్థులను దత్తత తీసుకున్నారు. ఇప్పుడు వాళ్లు ఇంజినీరింగ్‌లో చేరారు. చదువే మనిషి స్థితిగతులను మారుస్తుందని నమ్ముతారామె అందుకే ప్రతిభగల పేద విద్యార్థులను మరింత మందిని ఉన్నతంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్నీ పెట్టుకున్నారు విజయలక్ష్మి.

# సువాసన రోజ్‌మేరీ !



**సన్నటి ఈనెల్లాంటి ఆకులతో .. గాఢమైన పరిమళాన్ని పంచే మొక్క రోజ్‌మేరీ. మధ్యధరా వంటకాల్లో ఎక్కువగా వాడే ఈ ఆకులకు, కొమ్మలకు ఆరోగ్య ప్రయోజనాలెక్కువట. అందుకే వీటితో చేసే హెర్బల్‌టీ తాగమంటున్నారు పోషకాహార నిపుణులు.**

★ తాజా రోజనమేరీ ఆకులతోపాటు ఎండిన వాటతో టీ తయారు చేసుకుని తాగొచ్చు. ఇందులోని యంటీ ఆక్సిడెంట్లు, ఫాలీఫెనాల్స్.. జీర్ణశక్తికి తోడ్పడి ఎంజైమ్‌ల ఉత్పత్తిని ప్రేరేపిస్తాయి. అజీర్తి, ఉబ్బరం, గ్యాస్ వంటివి అదుపు చేస్తాయి. జీవక్రియల్ని వేగాన్ని పెంచుతాయి. అంతేకాదు, అతిగా తినే అలవాటుతో పాటు బరువుని తగ్గించే గుణాలూ దీనికి ఉన్నాయి. ★ రోజ్‌మేరీలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా వీటిల్లోని రోస్మరినిక్ యాసిడ్, కార్నోసిక్ యాసిడ్ చాలా శక్తిమంతమైనవి. ఇవి శరీరానికి హానికలిగించే ఫ్రీరాడికల్స్‌తో పోరాడతాయి. దాంతో వ్యాధుల ముప్పు తగ్గుతుంది. ఈ మూలికా మొక్కలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అధికం. ఒంట్లోనివాపుల్నీ, కీళ్లూ, కండరాల నొప్పుల్ని తగ్గించే సుగుణాలు ఇందులో ఉన్నాయి. నొప్పుల్నీ నియంత్రిస్తాయి. ★. మనసు అలజడిగా ఉన్నప్పుడో, పని ఒత్తిడితో అలసటగా అనిపించినప్పుడో ఓ కప్పు రోజ్‌మేరీ చాయ్ తాగి చూడండి. ఎంత హాయిగా ఉంటుందో! ఇందులో పుష్కలంగా ఉండే థయామిన్ నరాల పనితీరుని మెరుగుపరు స్తుంది. హాయిగా నిద్రా పడుతుంది.

# ఆ అమ్మలకు వరం



అద్దెగర్భం ద్వారా బిడ్డను పొందినా..తమ బిడ్డ ఆలనాపాలనా చూసుకోవాలని కలలుకంటారు తల్లిదండ్రులు. వీరు ప్రభుత్వోద్యోగులైతే, వారికి ప్రసూతి సెలవులు మంజూరు చేసే నియమం గత 50 ఏళ్లుగా లేదు. తాజాగా చేసిన ఓ సవరణ ఇప్పుడు వాళ్ల పాలిట వరమైంది. సరోగసీ ద్వారా పిల్లలను కోరుకునే తల్లిదండ్రులను కమిషన్ పేరెంట్స్ అని పిలుస్తారు. అలా ఈ తల్లిదండ్రులకు కూడా ఇకపై ప్రసూతి సెలవులున్నాయి. ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ మంత్రిత్వ శాఖ జారీ చేసిన నోటీసు ప్రకారం చైల్డ్ కేర్ లీవ్‌తో కూడిన కమిషన్ మదర్‌కు 180 రోజులు ప్రసూతి సెలవులు, ఆ కమిషన్ తండ్రికి 15 రోజుల పితృత్వ సెలవు మంజూరైంది. అయితే ఈ సవరణకు ప్రభుత్వ ఉద్యోగులు మాత్రమే అర్హులు అవుతారు. ఇప్పటి వరకు అద్దె గర్భంద్వారా బిడ్డను కన్న ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు మంజూరు చేసే నిబంధన లేదు. తాజాగా చేసిన ఈ సవరణతో కమిషన్ కపుల్‌కు ఉపశమనం అందింది. అలాగే సరోగసీ ద్వారా పుట్టిన బిడ్డకు కమిషన్ తండ్రి తన పితృత్వ సెలవును ప్రసవించిన ఆరునెలల వ్యవధిలో వినియోగించుకోవాల్సి ఉంటుంది. సరోగసీని ఎందుచుకునే మహిళలు సహజంగా ప్రసవించే వారితో సానమైన ప్రసూతి ప్రయోజనాలను పొందే అవకాశాన్ని ఈ సవరణ అందించింది. అలాగే ప్రసుత్తం ఉన్న నిబంధనల ప్రకారం-మహిళ, ఒంటరి ప్రభుత్వోద్యోగులైన మగవారు తమ మొత్తం పదవీ కాలంలో 730 రోజుల వరకు పిల్లల సంరక్షణ సెలవు తీసుకోవచ్చు. తమ ఇద్దరి పిల్లల విద్య, అనారోగ్యం వంటి వివిధ అవసరాల కోసం ఈ సెలవులను వినియోగించుకోవచ్చు.

# మసాజ్ మంచిదే !

ముఖం మీద స్క్రబ్ రాసుకోవటం మంచిదే. దీనివల్ల మృత కణాలు తొలగి పోతాయి. ముఖ్యంగా దుమ్ము, ధూళి కారణంగా ముఖం మీద అట్టకట్టిన ట్లుంది. దీనివల్ల సిబం ఉత్పత్తి అయి చర్మం జిడ్డుగా మారి రకరకాల సమస్యలు వస్తాయి. అందుకే స్క్రబర్స్‌తో ముఖాం రుద్దుకోవాలి. స్క్రబ్ చేసే ముందు కచ్చితంగా ముఖాన్ని గోరు వెచ్చటి నీటితో కడిగేయాలి. ఆ తర్వాత మెత్తని టవల్‌తో తుడుచుకోవాలి. ఇలా స్మూత్‌గా ఉన్నప్పుడే స్క్రబ్ చేసుకోవాల్సి ఉంటుంది. బొబ్బాయి స్క్రబ్, గ్రీన్ టీ స్క్రబ్, కోకనట్-నిమ్మ స్క్రబ్, కుకుంబర్ మింట్ స్క్రబ్. లాంటి చల్లని స్క్రబ్స్ మాత్రమే ముఖం మీద అప్లై చేయాలి. ఇలా చేయటం వల్ల చర్మం చల్లగా ఉంటుంది. స్క్రబర్స్‌తో మరీ గట్టిగా చర్మాన్ని రుద్దుకూడదు.

# ప్రకృతిలోంచి వచ్చిన ప్రకృతి

కాయలూ, పండ్లూ.. సహజంగానే బోలెడంత అందంగా ఉంటాయి. వాటిని ఇంకాస్త అందంగా పేర్చి, చిన్నచిన్నగా కత్తిరించి.. చెట్టుచేమలుగా, బుజ్జి జీవాలుగా తీర్చిదిద్దితే.. వారెవా.. ఎంత సొగసు, సోయగం! ప్రకృతిలోంచి వచ్చిన ప్రకృతిని చూసి ఆనందించండి.

























# ధనార్జన పరమావధిని తెలిపే గీత



భాగవతం ఏకాదశ స్కందంలో ఉంది భిక్షుగీత. శ్రీకృష్ణుడు ఉద్ధవగీత బోధిస్తుండగా మధ్యలో ఉద్ధవుడ డిగిన ప్రశ్నలకు సమాధానంగా భిక్షుగీతను వినిపించాడు. జీవితమంతా కష్టపడతునాననడు. ఖర్చు చేసేందుకు అనుభవించడానికి ఆలోచిస్తున్నాడు. తన సంపదను ఎవరైనా దొంగిలిసానతరేమోనని భయపడుతున్నాడు. అలా నిరంతరం శ్రమ, భయం, చింతలతో పోరాటం చేయాల్సి స్తోందని భిక్షుకుడు ఆత్మవిమర్శ చేసుకున్నాడు. దొంగ తనం, హింస, అసత్యం, కామం, క్రోధం, గర్వం, అహంకారం, వైరం, అవిశ్వాసం, స్పర్థ, అంపటత్వం, జూదం, మద్యపానం-ఇవన్నీ ధనార్జనవల్లేనని భిక్షుకుడు గుర్తించాడు. ధనానికి ఎంత దూరంగా ఉంటే మనిషి అంత సుఖపడగలడని, అది బంధు మిత్రులను దూరం చేయడానికి శత్రువులుగా మారుతూన్నరని అనుకున్నాడు. లోభత్వం చూపడానికి తల్లిదండ్రుల కనికరింపు కరువైంది. భార్యాపుత్రులు మాట్లాడటం మానేశారు. సోదరులు దూరంగా వెళ్లిపోయారు. ధనార్జనలోనే గడిపి లోభిగా మిగిలిపోయాడు భిక్షుకుడ. తర్వాత ఆత్మావలోకనం ప్రారంభించి ఆత్మ స్వరూపాన్ని గ్రహించి శ్రీకృష్ణ భక్తుడిగా మారిపోయాడు. అప్పుడతనికి అసలైన శత్రువు ధనమేనని జ్ఞానోదయమైంది. తనకోసం తాను ఖర్చు పెట్టనివాడు లోభి అవుతాడు. ఆ విషయంలో తాను పరమలోభినన్న విషయం అర్థమైంది. దానధర్మాలు చెయ్యని కారణంగా మారనానంతరం నరకానికే పోతాననుకు న్నాడు. పీనాసితనం కుష్టురోగం లాంటిది, అది సుగుణాలను హరించి, కీర్తిని నశింపచేస్తుంది. మనిషి శ్రమించి సంపాదిస్తున్నాడు. దాన్ని వృద్ధిచేయడానికి, కాపాడటానికి

ఆధ్యాత్మికం

# పిల్లలకు పంచుకోవడం నేర్పించాలి

**ఎంతో ఇష్టంగా ఆడుకొనే తన బొమ్మను చింటూ మరెవ్వరికీ ఇవ్వడు. కానీ.. పక్కింటి రాహుల్ కారు కావాలని పేచీ పెడుతుంటాడు. పిల్లలు చిన్నప్పటి నుంచి తమవద్ద ఉన్నదాన్ని తోటివారితో పంచుకోవడానికి ఇష్టపడుతూన్నరా లేదా.. తల్లిదండ్రులు గుర్తిస్తుండాలి.** ఎందుటివారి నుంచి తీసుకోవడమే కాకుండా తనవద్ద ఉన్న దాన్నివ్వడం కూడా నేర్పించాలి. లేదంటే ఇది భవిష్యత్తులో వారి వ్యక్తిత్వ లోపమయ్యే ప్రమాదం ఉంది. పిల్లలు తమ బొమ్మలతో ఇతర పిల్లలనూ ఆడుకోనివ్వాలని చెబితే ఒప్పుకోకపోవచ్చు ఈ అలవాటు రావాలంటే తగిన వాతావరణాన్ని తల్లిదండ్రులు కల్పించాలి. నలుగురైదుగురిని బృందంగా ఒకచోట ఆడుకునేలా ప్రోత్సహించాలి. ఆ సందర్భాన్ని వేదికగా తీసుకున్న ఒకరి బొమ్మలను మరొకరు కలిసి పంచుకోవడమెలాగో నేర్పించాలి. అందరం ఒక్కటే అనే భావన వచ్చేలా చేయాలి. దీంతె తనకెంతో ఇష్టమైన బంతి లేదా కారు బొమ్మను మరొకర పిల్లాడు తీసుకెళ్లి పోతాడేమో అనే భయం నెమ్మదిగా వారిలో దూరమవుతుంది. ఆవతలివాడి వల్ల ఉన్న అందమైన బొమ్మ తన వద్ద లేదనే అసూయా తగ్గుతుంది. ఇతరుల వస్తువులను తీసుకవోడమే కాదు.. తన బొమ్మల్ని వారితో పంచుకునే అలవాటూ ఏర్పడుతుంది.



**సరదా ప్రాజెక్టులు..** ఇంట్లో లేదా మైదానంలో అందరూ కలిసి ఆడుకునేటప్పుడు బాబు చేతిలో బిస్కెట్లో, చాక్లెట్లో ఇచ్చి అందరికీ సమానంగా పంచమన్నాలి. అది వారిలో ఐకమత్య భావనను తెస్తుంది. ఎదుటివారికి ఏదైనాఇచ్చినప్పుడు కలిగే సంతోషం వారికర్థమవుతుంది. పిల్లలందరినీ ఒక చోటచేర్చి క్లే బొమ్మలు వేసిసరంగులేయడం చిత్రలేఖనాలు గీయడం వంటి ఆర్ట్ ప్రాజెక్టులను అందరికీ సరిపడా సరదాగా చేయించాలి. సమష్టిగా చేయించే తోటపని వారి మధ్య స్నేహ బంధానాన్ని పెంచుతుంది. సాయం చేస్తూ .. స్నేహితులతో ఆటవస్తువులు పంచుకోవడమే కాదు తెలియని వారికి సాయం చేయడమెలాగో కూడా బాల్యం నుంచే నేర్పాలి. నెలకోసారైనా అనాథాశ్రమాలకు తీసుకెళ్లి ఆ పిల్లలను పరిచయం చేయాలి. ప్రత్యేక దినాల్లో వారికి కానుకలిచ్చేలా ప్రోత్సహించాలి. ఈ అలవాటు కష్టంలో ఉన్నవారికి సాయం చేయాలనే ఆలోచనలకు చిన్నవయసులోనే బీజం పడేలా చేస్తుంది. ఇచ్చిపుచ్చుకోవడం ద్వారా దక్కే ఆనందం ఎలా ఉంటుందో కూడా తెలుసుకోగలుగుతారు.

# వీగన్ గుడ్డు !

**ప్రతి ఏడాదీ కొన్ని ఫుడ్ ట్రెండ్స్ మనల్ని పలకరిస్తుంటాయి కదా!** అలా ఈ సంవత్సరం వచ్చిన వాటిల్లో వీగన్ గుడ్డు ఒకటి. వంటకాల్లో గుడ్డుకు ప్రత్యామ్నాయంగా ఈ వీగన్ వాటిని వాడుతున్నారు. పోషకాలు కూడా అదే స్థాయిలో అందుతాయి. సాధారణ గుడ్లు తినడానికి ఇష్టపడని వారికి రెస్టరంట్లలో ఈ వీగన్ గుడ్లని ఇప్పటికే ప్రత్యా మ్నాయంగాం వాడుతున్నారు. కోళ్లతో గుడ్డు పెట్టించేందుకు హార్మోన్లని వాడటం, యాంటీబయాటిక్‌లు ఉపయోగించడం, ఈకొలి బ్యాక్టీరియా విస్తరాంచడం, పర్యావరణానికి చేటు వంటి కారణాలతో చాటామంది సాధారణ గుడ్లకి దూరమవుతున్న వేళ ఈ వీగన్ గుడ్లకి ప్రాధాన్యం పెరుగుతోంది. జస్ట్ ఎగ్, జీరోఎగ్, వీగన్ ఎగ్ వంటి సంస్థలు ఈ ఉత్పత్తులని అందిస్తున్నాయి. టోఫు, అవిసె గింజలు వంటి వాటితో వీటిని చేస్తున్నారు వినియెగించుకోవడమూ తేలిక.





# భారీ ఆధిక్యంలో ఇంగ్లండ్

## టెస్ట్‌లో వెస్టిండీస్‌పై 243 స్కోర్

**ఢిల్లీ:** వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండో టెస్టులో మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ తమ రెండో ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 248 పరుగులు చేసింది. హ్యారీ బ్రూక్ 78 బంతుల్లో 71 పరుగులు, 8 ఫోర్లుతో నాటౌట్‌గాను, బెక్ డకెట్ 92 బంతుల్లో 76 పరుగులు, 11 ఫోర్లు, ఒలి పోప్ 67 బంతుల్లో 51 పరుగులు, 6 ఫోర్లుతో అర్ధ సెంచరీలు సాధించగా, జో రూట్ 33 పరుగులతో రాణించాడు. అంతకు ముందు వెస్టిండీస్‌కు తొలి ఇన్నింగ్స్‌లో 41 పరుగుల ఆధిక్యం లభించింది. ఓవర్ నైట్ స్కోరు 5 వికెట్ల నష్టానికి 351 పరుగులతో ఆట కొనసాగించిన విండీస్ 457 పరుగులకు ఆలౌట్ అయింది. జోషువా డి సిల్వా 122 బంతుల్లో 82 పరుగులు, 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో విధ్వంసం సృష్టిస్తూ నాటౌట్‌గా నిలిచాడు. ఇక షామర్ జోసెఫ్ 27 బంతుల్లో 33 పరుగులు, 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో దూకుడుగా ఆడాడు. వీరిద్దరూ 10వ వికెట్‌కు 78 బంతుల్లో 71 పరుగులు జోడించడం విశేషం. ప్రస్తుతం ఇంగ్లండ్ 207 పరుగులతో ముందంజలో ఉంది.

## భారత్ ఫుట్‌బాల్ కొత్త కోచ్‌గా మార్వెజ్



ఢిల్లీ: భారత్ ఫుట్‌బాల్ నూతన కోచ్‌గా స్పెయిన్‌కు చెందిన మనాలో మార్వెజ్ ఎంపికయ్యాడు. ఇప్పటి వరకూ కోచ్‌గా ఉన్న ఇగోర్ స్టిమాక్ వివాదాస్పద వ్యవహారంతో ఆ పదవి నుండి ఇటీవల నిష్క్రమణ తర్వాత అతని స్థానాన్ని అఖిల భారత్ ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఐఎఫ్ఎఫ్) మార్వెజ్‌తో భర్తీ చేసింది. ప్రస్తుతం గోవా ఫుట్‌బాల్ క్లబ్‌కు కోచ్‌గా కొనసాగుతున్న మార్వెజ్‌కు ఫుట్‌బాల్ కోచింగ్‌లో అపార అనుభవం ఉంది. దీంతో ఈ మేరకు అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య సమావేశమై కొత్త కోచ్ నిర్ణయాన్ని తీసుకుంది. ఈ నేపథ్యంలో మార్వెజ్ కొత్త కోచ్‌గా నియమిస్తున్నట్లు ఫుట్‌బాల్ సమాఖ్య ప్రకటించింది.

## అమెరికన్ ఇంటర్నేషనల్స్‌లో సాజిదాకు స్వర్ణం, రజతం



ఢిల్లీ: పాన్ అమెరికన్ ఇంటర్నేషనల్ మాస్టర్స్ గేమ్స్‌లో తెలంగాణకు చెందిన షేక్ సాజిదా స్వర్ణంతో సమా రజతంతో మెరిసి భారత్‌కే గుర్తింపు తెచ్చింది. క్లీవ్‌ల్యాండ్ యూనివర్సిటీ వేదికగా జరుగుతున్న పాక్ అమెరికన్ ఇంటర్నేషనల్ మాస్టర్స్ గేమ్స్‌లో సాజిదా తెలంగాణ ప్రతిభను చాటిచెప్పింది. మహిళల 100 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్ విభాగంలో బరిలోకి దిగిన సాజిదా 3:31:54 సెకన్ల టైమింగ్‌తో పసిడి పసిడి పతకాన్ని సొంతం చేసుకుంది. ఇదే జోరును కొనసాగిస్తూ 100 మీటర్ల ఫ్రీస్టయిల్ రేసులో సైతం సాజిత 01:44:43 సెకన్లతో కాంస్య పతకాన్ని తన ఖాతాలో వేసుకుంది. పాన్ అమెరికా గేమ్స్‌లో పతకాలు సాధించిన సాజిదా దేశ ఖ్యాతిని, గౌరవాన్ని ఇనుమడింప చేసింది.

# కెప్టెన్సీలు, ప్లేయర్లు ఔట్

## కన్ఫ్యూజన్‌లో టీమిండియా

### లక్నోకు రోహిత్, చెన్నైకి పంత్

### టీమ్‌ల్లో అనూహ్య పరిణామాలు

### మెగా వేలానికి ఫ్రాంచైజీలోనూ భారీ ఛేంజ్




**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 ప్రపంచ కప్-2024 గెలిచి ఇంకా ఒక నెల కూడా గడవ లేదు. కెప్టెన్సీ, ప్లేయర్ల ఎంపికకు సంబంధించిన సమస్యలు మళ్లీ భారత్ క్రికెట్ జట్టుల్లో తలెత్తుతున్నాయి. ఇదే సమయంలో దాని ప్రభావం ఐపీఎల్-2025కు సంబంధించిన మెగా వేలానికి ముందు ఫ్రాంచైజీల్లోనూ చోటు చేసుకుంటోంది. టీమిండియాకు కొత్త కోచ్ గౌతం గంభీర్ రాకతో శ్రీలంక టూర్‌కు జట్టు ప్రకటనలో తీసుకున్న నిర్ణయాలతో అనేక ఫ్రాంచైజీల కెప్టెన్సీ లో ఏక కాలంలో భారీ మార్పులు సంభవించనున్నాయి. హార్థిక్ పాండ్యా స్థానంలో సూర్యకుమార్ యాదవ్‌ను టీ 20 జట్టుకు కెప్టెన్‌గా నియమిం చడంతో భారత్ క్రికెట్ రంగంలో అనూహ్య పరిణామాలకు దారితీస్తోంది. అన్నింటికంటే ముఖ్యమైన విషయం దీని ప్రభావం కేవలం టీమిండియాపైనే కాకుండా వచ్చే ఏడాది జరగనున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజనులో కూడా కెప్టెన్సీలో మార్పులు కనిపించబోతున్నాయి. ఇందులో సూర్యకుమార్ యాదవ్, రోహిత్ శర్మ, రిషబ్ పంత్ గురించి ఎక్కువగా చర్చించు కుంటున్నారు. కెప్టెన్సీకి సంబంధించిన అన్ని రచ్చలకు కారణం గత సీజనులో గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ హార్థిక్ పాండ్యా అకస్మాత్తుగా తన పాత జట్టు ముంబై ఇండియన్స్‌కు తిరిగి రావడమే అందరినీ ఆశ్చర్యపరచింది. దీని తర్వాత ఫ్రాంచైజీ యజమానులు జట్టు అంత్యత విజయవంతమైన కెప్టెన్ రోహిత్ శర్మను తొలగించి హార్థిక్‌కు నాయకత్వాన్ని అప్పగించారు. అప్పటి నుండి రోహిత్, హార్థిక్ మధ్య సంబంధాలు క్షీణించాయి. సూర్యకుమార్ యాదవ్ వంటి స్టార్ ఆటగాడు కూడా కోపంగా ఉన్నాయి. ఇవి కాకుండా లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ కెఎల్ రాహుల్, దాని యజమాని సంజీవ్ గోయంకా వివాదాస్పద మార్పులను ప్రస్తావించడంతో భారత్ క్రికెట్‌లో గందరగోళం నెలకొంది. ఇక టీమిండియా సారధ్యంలో రోహిత్ శర్మ వరల్డ్ కప్‌ను గెలుచుకున్నాడు. అయితే అతనిని పక్కనపెట్టి సూర్యకుమార్‌ను టీమిండియా కొత్త టీ 20 కెప్టెన్‌గా నియమించారు. దీంతో వచ్చే సీజన్‌కు ముందే భారీ మార్పులకు అవకాశం ఏర్పడుతోంది. తాజా పరిణామాల తర్వాత వారి దృష్టి రోహిత్, సూర్యకుమార్‌పైనే ఉంది. ముంబై కెప్టెన్సీ నుండి తొలగించిన తర్వాత రోహిత్ జట్టులో ఉంటాడా లేక టీమిండియా కెప్టెన్సీ వచ్చిన తర్వాత సూర్య ముంబై జట్టులో హార్థిక్ కెప్టెన్సీలో ఆడతాడా లేదా అనేదానిపై సందిగ్ధత నెలకొంది. రోహిత్, సూర్య ముంబైతో విడిపోవాలనుకుంటే లక్నో సూపర్ జెయింట్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ వంటి జట్లు వారిని కొనుగోలు చేసే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. అయితే నైట్ రైడర్స్ విన్నింగ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌ను తొలగించే నిర్ణయం ఎంత వరకూ సరైనది అనేది పెద్ద ప్రశ్న. ఈ రెండు ఫ్రాంచైజీలే కాకుండా, ఢిల్లీ క్యాపిటల్స్ కూడా ఈ రేసులో చేరే ఆలోచన చేస్తోంది. ఫ్రాంచైజీ ప్రస్తుత కెప్టెన్ రిషబ్ పంత్ పట్ల సంతృప్తి లేదని, అతనిని కొనసాగించడం లేదా విడుదల చేయడం గురించి చర్చించుకుంటున్నట్లు సమాచారం. ఒక వేళ అదే జరిగితే సూర్య లేదా రోహిత్‌కు అవకాశం దక్కే ఛాన్స్ ఉంది. మరోవైపు పంత్ ఢిల్లీ నుండి నిష్క్రమిస్తే, చెన్నై సూపర్ కింగ్స్ అతనికి తీసుకునేందుకు సిద్ధంగా ఉంది. ఇప్పటికే ఈ ఫ్రాంచైజీ ఎంఎస్ ధోనీ ప్లేస్‌లో గొప్ప వికెట్ కీపర్ కోసం చూస్తోంది. అదే సమయంలో రాహుల్, లక్నో ఫ్రాంచైజీ విడిపోవడం ఖాయంగా కనిపిస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో రాహుల్ తన ఇంటికి తిరిగి రావచ్చు. అంటే రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు, లక్నో ఫ్రాంచైజీలు కెప్టెన్ కోసం అన్వేషణలో ఉన్నాయి.

## ఒలింపిక్స్‌లో హైదరాబాదీ షూటర్ భారీ ఆశలు

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో హైదరాబాదీ అమ్మాయి, యువ షూటర్ ఇషా సింగ్, భారత్ సిఫ్ట్‌కౌర్ సమ్రాపై భారీ అంచనాలు, ఆశలు ఉన్నాయి. గత కొన్నేళ్లుగా ఇషా అంచనాలకు మించి అద్భుత ప్రదర్శనతో రాణిస్తోంది. ప్రపంచ ఛాంపియన్ షిప్, వరల్డ్ కప్, ఆసియా గేమ్స్ లాంటి ప్రతిష్టాత్మక టోర్నీల్లో ఇషా ఇరగదీస్తోంది. 18 ఏళ్ల ఇషా ఇప్పటికే 25 మీటర్ల ఫిస్టల్ టీమ్ విభాగంలో మనూ బాకర్, రిథం సంగ్వాన్‌తో కలిపి గోల్డ్ మెడల్ గెలిచింది. తొలిసారి విశ్వక్రీడల్లో పోటీ పడుతున్న ఇషా సింగ్ పతకంతో హైదరాబాద్‌కు తిరిగి రావాలనే పట్టుదలతో ఉంది. 25 మీటర్ల వ్యక్తిగత పిస్టల్ విభాగంలో ఈ హైదరాబాదీ అమ్మాయి తన అదృష్టాన్ని పరీక్షించుకోనుంది. ఇదే సమయంలో సిఫ్ట్‌కౌర్ సమ్రాపై కూడా కచ్చితంగా పతకం గెలుస్తుందన్న అంచనాలు ఉన్నాయి.

ఇప్పటికే 50 మీటర్ల రైఫిల్ విభాగం 3 పొజిషన్స్ వ్యక్తిగత విభాగంలో భారత్ షూటర్ సిఫ్ట్‌కౌర్ గోల్డ్ మెడల్ సాధించి వరల్డ్ రికార్డు సృష్టించింది. 22 ఏళ్ల సమ్రా 469.6 స్కోరుతో ప్రపంచ రికార్డు నమోదు చేసి దేశానికి బంగారు పతకం అందించింది. ఇప్పుడు కూడా వీరిద్దరిపై పాలిస్ ఒలింపిక్స్‌లో పతకాలను సాధిస్తారనే భారీ అంచనాలు ఉన్నాయి.






# సేవింగ్ అకౌంట్స్‌పైనా ఫోకస్!

**ముంబై, జులై 21:** ఇటీవల కాలంలో అందరికీ సేవింగ్స్ అకౌంట్ ఉంటోంది. ప్రతి ఒక్కరూ ఏదో ఒక బ్యాంకులో తమ సేవింగ్స్ ఖాతాలను కలిగి ఉంటున్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా జీరో బ్యాలెన్స్ ఖాతాలను పెద్దఎత్తున ప్రారంభింపచేయడంతో దాదాపు ప్రతి పౌరుడికి సేవింగ్ ఖాతాఉంది. అంతేకాకుండా ఆ సేవింగ్స్ ఖాతాలను యూపిఐకి కనెక్ట్ చేసుకొని లావాదేవీలను నిర్వహిస్తున్నారు. కొన్ని సార్లు నగదు విత్‌డ్రా చేస్తారు. మరికొన్ని సార్లు నగదును డిపాజిట్ చేస్తారు. అయితే ఈ లావాదేవీలకు




సంబంధించిన కొన్ని నిబంధనలు ఉన్నాయని మీకు తెలుసా? మీరు చేసే ప్రతి లావాదేవీపై ఆదాయ పన్ను శాఖ ఓ కన్నేసి ఉంచుతుంది. నిర్ణీత పరిమితి దాటి లావాదేవీ జరిపితే అది ఆదాయ పన్ను శాఖ గుర్తిస్తే, మీకు జరిమానా కూడా విధించే అవకాశం ఉంటుంది. అందుకే నగదు డిపాజిట్, విత్‌డ్రాలకు సంబంధించి నిబంధనలు పాటించడం ముఖ్యం. ఆదాయపు పన్ను నిబంధనల ప్రకారం, సేవింగ్స్ ఖాతాలో నగదు డిపాజిట్‌పై పరిమితి ఉంది. అంటే నిర్ణీత వ్యవధిలో బ్యాంకు ఖాతాలో నగదు జమ చేయాల్సి ఉంటుంది. వాస్తవానికి నగదు లావాదేవీలపై నిఘా ఉంచేందుకు ఈ పరిమితి విధించారు. తద్వారా, మనీలాం డరింగ్, పన్ను ఎగవేత, ఇతర అక్రమ ఆర్థిక కార్యకలాపాలను నిరోధించేందుకు వీలుగా దీనిని తీసుకొచ్చారు. ఫోర్బ్స్ ఇచ్చిన నివేదిక ప్రకారం, మీరు ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.10 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ డిపాజిట్ చేస్తే, అప్పుడు ఐటి శాఖకు సమాచారం ఇవ్వాలి. ఒకవేళ మీకు కరెంట్ ఖాతా ఉంటే, ఈ పరిమితి రూ.50 లక్షలు. అయితే ఈ నగదుపై తక్షణ పన్ను విధించరు. ఈ పరిమితుల కంటే ఎక్కువ లావాదేవీలు చేస్తే ఆదాయపు పన్ను శాఖకు నివేదించాలనేది రూల్. మీరు ఒక ఆర్థిక సంవత్సరంలో మీ సేవింగ్స్ ఖాతా నుంచి రూ.కోటి కంటే ఎక్కువ విత్‌డ్రా చేస్తే, దానిపై 2శాతం టిడిఎస్ తీసి వేస్తారు. గత మూడేళ్లుగా ఐటిఆర్‌దాఖలు చేయని వారిపై 2శాతంటిడిఎస్ మినహాయింపు ఉంటుంది. అది కూడా రూ.20లక్షల కంటే ఎక్కువ విత్‌డ్రా చేస్తే మాత్రమే ఇది జరుగుతుంది. అటువంటి వ్యక్తులు ఈ నిర్దిష్ట ఆర్థిక సంవత్సరంలో రూ.కోటి విత్‌డ్రా చేస్తే, అప్పుడు 5శాతం టిడిఎస్ కట్ అవుతుంది. సెక్షన్ 194ఎన్ కింద మినహాయింపు పొందిన టిడిఎస్ ఆదాయంగా వర్గీకరించ లేదు. అయితే ఆదాయపుపన్ను రిటర్న్ దాఖలు చేసేటప్పుడు క్రెడిట్‌గా ఉపయోగించవచ్చు. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 269 ఎస్టీ ప్రకారం, ఒక వ్యక్తి నిర్దిష్ట ఆర్థిక సంవత్సరంలో రూ.2 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ నగదు డిపాజిట్ చేస్తే, దానిపై జరిమానా విధిస్తారు. అయితే బ్యాంకు నుంచి డబ్బు విత్‌డ్రా చేయడం పై ఈ పెనాల్టీ వర్తించదు. అయితే నిర్దిష్ట పరిమితి కంటే ఎక్కువ విత్‌డ్రాలపై టిడిఎస్ తగ్గింపు వర్తిస్తుంది.

# నకిలీ వెబ్‌సైట్లతో నేరగాళ్ల వల..

**న్యూఢిల్లీ, జులై 21:** మ్యూచువల్ ఫండ్స్, స్టాక్ మార్కెట్లపై దేశంలోని ప్రజలకు ఆసక్తి పెరిగింది. వాటిలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నారు. రాబడిని పెంచుకునే మార్గాలలో వీటికి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇది మంచి విషయమే అయినప్పటికీ, షేర్లు, మ్యూచువల్ ఫండ్స్ పేరుతో మోసాలు కూడా పెరుగుతున్నాయి. వీటిపై అవగాహన తక్కువగా ఉండడంతో చాలామంది మోసపోతున్నారు. ప్రస్తుతం అప్ స్టాక్స్ పేరుతో మోసాలు జరుగుతునాననయి. సైబర్ నేరగాళ్ల పేరుతో అనేక ఆఫర్లు ప్రకటించి పెట్టు బడిదారులకు మోసం చేస్తున్నారు. ఈ విషయాన్ని అప్ స్టాక్స్ సంస్థ గుర్తిం చింది. పెట్టుబడిదారులు మోసాలకు గురికాకుండా మార్గదర్శకాలను జారీచేసింది. ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉండాలని, పెట్టుబడి పెట్టేందుకు జాగ్రత్తలు తీసు కోవాలని సూచించింది. మ్యూచువల్ ఫండ్స్ ఈక్విటీలు, కమోడీలు, ఫ్యూచర్లు తదితర అనేకవిభాగాలలో అప్‌స్టాక్స్ వ్యాపార సేవలను అందచేస్తున్న విష యం విదితమే. ప్రముఖ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్లాట్‌ఫారమ్ అయిన అప్‌స్టాక్స్ తన పెట్టుబడిదారులకు పలు సూచనలు జారీచేసింది. పెరుగుతున్న ఏఐ టెక్నాలజీతో కొందరు నేరగాళ్లు ప్రముఖ కంపెనీల బ్రాండ్‌ల మాదిరిగా వ్యవహరిస్తూ సాధారణ ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపింది. అప్‌స్టాక్స్ సైబర్ సెక్యూరిటీ బృందం ఈ స్కామ్‌లను గుర్తించింది. నకిలీ సోషల్ మీడియా ఖాతాలు, యాప్‌లు, వాట్సాప్ గ్రూప్‌లు, వెబ్‌సైట్‌లను సృష్టించి, విద్యా కోర్సులు, స్టాక్ చిట్కాలు, హామీనిచ్చే రాబడిని అందిస్తామని చెబుతున్నా రని పేర్కొంది. ముఖ్యంగా అప్ స్టాక్స్ పేరు తోనూ ఇలాంటి మోసాలకు పాల్పడుతున్నారని చెప్పింది. కొందరు అప్‌స్టాక్ ఉద్యోగులుగా నటిస్తూ అప్‌స్టాక్స్ ఫెసిలిటీస్ గ్రూప్, అప్‌స్టాక్ ఇన్వెస్ట్‌మెంట్ అకాడమీ వంటి నకిలీ ఛానెళ్లను నిర్వహిస్తున్నారు. వీటిలో అప్‌స్టాక్స్ పేరుతో స్టాక్ మార్కె ట్లో విద్యాకోర్సులు, సెషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ప్రధానంగా టైర్2, టైర్3కి చెందిన



# వాణిజ్యం

# పెరిగిన కాఫీ మార్కెట్ విలువ!

**న్యూఢిల్లీ, జులై 21:** మన దేశంలో కాఫీ మార్కెట్‌కు భారీగా డిమాండ్ పెరుగుతుంది. 2022లో ఇండియా కాఫీ మార్కెట్ విలువ 478 మిలియన్ డాలర్లు. 2023లో మన కాఫీ మార్కెట్ విలువ 552.9 మిలియన్ డాలర్లు. 2024-2033అంచనా చూస్తే 9.87శాతం కార్గ వద్ద, 2032నాటికి 1,227.47 మిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా. మనదేశంలో కాఫీ అనేది ఓ ముఖ్యమైన పంట. దేశంలోని పశ్చిమ కనుమలు ప్రధాన కేంద్రంగా సాగయ్యే దీనికి ఎగుమతి సామర్థ్యం కూడా అధికంగానే ఉంది. 2028 నాటికి కాఫీ మార్కెట్ 600 మిలియన్ డాలర్లకు చేరుకుంటుంది. మన దేశంలో ఎక్కువ మంది తాగే కాఫీ రకాలను చూస్తే ఇన్ స్టంట్ కాఫీతో పాటు రోస్ట్ కాఫీ ఈ లిస్టులో ఉంటాయి. ఇక 2023, 2024లో దేశంలో కాఫీ వినియోగాన్ని చూస్తే 60 కిలోల బరువున్న పదిలక్షలకుపైగా బ్యాగుల కాఫీని తాగేశారు. గత యేడాదితో పోలిస్తే ఇది చాలా ఎక్కువ. అదే ప్రపంచవ్యాపనతంగా చూస్తే 60 కేజీలున్న 170 మిలియన్లకుపైగా బ్యాగుల కాఫీని తాగేశారు. ఇందులో అమెరికాతో పాటు యూరప్ దేశాల వాటాయే ఎక్కువ. మన దేశంలో కాఫీని ఎక్కువగా ఉత్పత్తి చేసే రాష్ట్రాల్లో ఫస్ట్ ప్లేస్ మాత్రం కర్ణాటకదే. ఆ తర్వాత స్థానాల్లో కేరళ, తమిళనాడు ఉన్నాయి.



దేశంలో ఉత్పత్తి అయ్యే మొత్తం కాఫీలో 70శాతం కంటే ఎక్కువ కర్ణాటక నుంచే వస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో ఈ రాష్ట్రం 2.33 లక్షల మెట్రిక్ టన్నుల కాఫీని ఉత్పత్తి చేసింది. మన దేశంలో కాఫీని ఎక్కువగా ఉత్పత్తి చేసే రాష్ట్రాలు మూడు. అవి కర్ణాటక, కేరళ, తమిళనాడు. దేశ కాఫీఉత్పత్తిలో ఈమూడింటి వాటా 97శాతం. దేశంలో అరబికా, రోబోస్తా వెరైటీలు ఎక్కువగా తయారవుతాయి. రోబస్టాతో పోలిస్తే, అరబికాకు ఉన్న అరోమేటిక్ ఫ్లేవర్ వల్ల మార్కెట్ వాల్యూ చాలా ఎక్కువగా ఉంటుంది. ఇక రోబస్టా స్ట్రాంగ్ ఫ్లేవర్ వల్ల దానిని అనేక రకాల మిశ్రమాల్లో ఉపయోగిస్తారు. అంతర్జాతీయంగా కాఫీ ఎగుమతులను ప్రోత్సహించడానికి కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. దీనివల్ల అంతర్జాతీయంగా ఎక్కువ షేర్‌ను సొంతం చేసుకోవడానికి వీలవుతుంది. ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ స్కీమ్ ద్వారా దీనిని అమలు చేస్తోంది. అమెరికా, కెనడా, జపాన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణకొరియా, ఫిన్‌లాండ్ వంటి అత్యధిక విలువ ఉన్న మార్కెట్లలో బిజినెస్ చేయడానికి వీలుగా కేజీకి రూ.2వేల చొప్పున ఎక్స్‌పోర్ట్ ఇన్సెంటివ్‌ను ఇస్తోంది. దీని వల్ల హైవాల్యూ మార్కెట్లలో హైవాల్యూ గ్రీన్ కాఫీస్‌ని ఎగుమతి చేయడానికి వీలవుతుంది. కాఫీ సాగును, వినియోగాన్ని పెంచే ఇలాంటి పాలసీల వల్ల దేశంలోనూ కాఫీ మార్కెట్ పెరగడానికి వీలవుతుంది. ఇప్పటికే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కాఫీ అమ్మకాల కోసం ప్రముఖ సంస్థలు ఉన్నాయి. కేవలం కాఫీ తాగడం కోసమే ప్రత్యేకంగా కెఫేలను డిజైన్ చేశారు. ఈ మార్కెట్ కూడా క్రమంగా పెరుగుతోంది.

# బడ్జెట్ తర్వాత పెరగనున్న డిఫెన్స్ స్టాక్స్ ఇవే..

**ముంబై, జులై 21:** గడచిన కొన్నినెలలుగా దేశీయ స్టాక్ మార్కెట్లో డిఫెన్స్ రంగానికి చెందిన అనేక కంపెనీల షేర్లు భారీ ర్యాలీని నమోదు చేసిన విషయం విదితమే. వాస్తవానికి కేంద్రం దేశీయంగా కొనుగోళ్లతో పాటు ఎగుమతుల ప్రోత్సాహం వంటి చర్యలతో ఈ రంగంలోని కంపెనీలు లాభపడ్డాయి. అలాగే బడ్జెట్ల డిఫెన్స్ స్పెండింగ్ కూడా ఈ రంగాన్ని ప్రభావితం చేస్తాయి. ప్రస్తుతం మోడీ ప్రభుత్వం ముచ్చటగా మూడోసారి కూడా అధికారంలోకి రావడం డిఫెన్స్ స్టాక్ ఇన్వెస్టర్లకు లాభాలను తెచ్చిపెట్టవచ్చని అంచనాలున్నాయి. జులై 23న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తొలి పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. ఈ క్రమంలో ఆమె ప్రసంగం నుంచి అత్యధిక అంచనాలను కలిగి ఉన్న రంగాల జాబితాలో డిఫెన్స్ కూడా ఒకటి. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం రక్షణ రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెడుతోంది. దీనికి ముందు ఫిబ్రవరిలో కేంద్రం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ ప్రసంగం కేంద్ర ఆర్థిక మంత్రి రక్షణ శాఖకు రూ.6.21 లక్షల కోట్లను కేటాయించిన విషయం విదితమే. వాస్తవానికి ఇది గత యేడాది పూర్తిస్థాయిబడ్జెట్ కంటే 4.3శాతం అధికం. అయితే ప్రస్తుతం ప్రవేశపెట్టనున్న పూర్తి బడ్జెట్‌లో మధ్యంతర బడ్జెట్ విస్తరణ ఉంటుందని నిపుణులుచెబుతున్నారు. బడ్జెట్ ప్రసంగం తర్వాతి నుంచి ఇప్పటి వరకు ఈ యేడాది డిఫెన్స్ స్టాక్స్ తమ బుల్ ర్యాలీని నిరంతరాయంగా కొనసాగించాయి.




# 4.5 బిలియన్ డాలర్ల విలువతో ఓలా ఐపిఓ!

**ముంబై, జులై 21:** ఓలా ఎలక్ట్రిక్ దాని రాబోయే ప్రారంభ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపిఒ) కోసం కంపెనీని సుమారు 4.5 బిలియన్ డాలర్ల విలువ చేసే అవకాశం ఉందని పలు నివేదికలు అంచనా వేస్తున్నాయి. తెలిసిన వ్యక్తులను ఉటంకిస్తూ, మనీకంట్రోల్ తన చివరి ప్రైవేట్ ఈక్విటీ రౌండ్ కంటే వాల్యుయేషన్ 16-17 శాతం తక్కువగా ఉందని నివేదించింది. దీనిలో సాఫ్ట్‌బ్యాంకు మద్దతు ఉన్న భారతీయ ఇ-స్కూటర్ తయారీదారు విలువ సుమారు 5.4బిలియన్ డాలర్లుగా ఉంది. గో డిజిట్ వంటి స్టార్టప్‌లలో చేరి, వారు తమ చివరి ప్రైవేట్ ఈక్విటీ ఫండింగ్ తన ప్రారంభ పబ్లిక్ ఆఫర్ కోసం మార్కెట్ రెగ్యులేటరీ సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) నుంచి అధికారిక ఆమోదాన్ని పొందింది. దీని ద్వారా కంపెనీ రూ.7,250 కోట్లను సమీకరించాలని చూస్తోందని గతంలో నివేదికలు వచ్చాయి. సెబి ప్రకారం రూ.5,500 కోట్ల తాజా ఇష్యూ కోసం ఐపిఒ, రూ1,750 కోట్ల ఆఫర్ ఫర్ సేల్ (ఒఎఫ్ఎస్) ఆమోదం పొందింది. ఓలా ఎలక్ట్రిక్ ఐపిఒ కోసం కోటక్ మహీంద్రా కేపిటల్, గోల్డ్‌మన్ శాచ్‌లను సంప్రదించినట్లు గతంలో వార్తలు వచ్చాయి. ఐపిఒలో కంపెనీ వ్యవస్థాపకుడు భవిష్ అగర్వాల్ 47.3 మిలియన్ షేర్లను విక్రయించనున్నారు. ఇతర పెట్టుబడిదారులు అల్ఫావేవ్, అల్పిన్, డిఐజి ఇన్వెస్ట్‌మెంట్, మ్యాట్రిక్స్ కూడా ఆఫర్ ఫర్ సేల్ ద్వారా 47.89 మిలియన్ షేర్లను విక్రయించనున్నారు. ఐపిఒ వచ్చే నికర ఆదాయాన్ని కంపెనీ మూలధన వ్యయాలను పూరించడానికి, అప్పులను తిరిగి చెల్లించడానికి, పరిశోధన, అభివృద్ధి కోసం ఉపయోగించనున్నారు. ఓలాఎలక్ట్రిక్ సుమారు రూ.1,226 కోట్లను క్యాపెక్స్ కోసం 800 కోట్ల రూపాయల రుణాన్ని తిరిగి చెల్లించడానికి ఉపయోగిస్తుంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.